సమావేశము - III
వాల్యూము - I
నెం. 2

వెల : రూ. 45-00
19 జూలై, 2019
శుక్రవారం,
(శక సం. 1941,
ఆషాఢ బ. - 3)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రభుత్వ బిల్లు : ... 1

1. 2019, తెలంగాణ పురపాలక సంఘాల బిల్లు

(2019 సం.వు. ఎల్. ఎ. బిల్లు నెం. 5)

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ శ్రీ హనుమంత్ షిండే శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ బి. కమలాకర్ శ్రీ బి. సంజీవరావు శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(మూడవ సమావేశము – రెండవ రోజు)

శుక్రవారము, జూలై 19, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

GOVERNMENT BILL:

THE TELANGANA MUNICIPALITIES BILL, 2019 (L.A. BILL NO.5)

MR.SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the motion for taking into consideration the "Telangana Municipalities Bill, 2019"

SRI K. CHANDRASHEKAR RAO:- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.5) be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, I request the Hon'ble Chief Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, జాతిపిత మహాత్మా గాంధీగారు స్థానిక స్వపరిపాలన గురించి, గ్రామ స్వరాజ్యం గురించి ఎంతగా తపన పడ్డారో మనకందరికీ తెలుసు. వాస్తవానికి ఢిల్లీ నుంచే మొత్తం దేశ పరిపాలన గావించలేము. పరిపాలనా సౌలభ్యం కొరకు దేశం రాష్ట్రాలుగా ఉండవలసిన ఆవశ్యకత గురించి రాష్ట్రాలు, రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటు చేయబడినాయి. అట్లాగే రాష్ట్రాల రాజధానుల నుండి ఇంత పెద్ద దేశాన్ని, రాష్ట్రాలను నియంత్రించలేము. ఎక్కడికక్కడనే సంభావిత వికాసాన్ని, అభివృద్ధిని సాధించలేము అనేటువంటి ఒక విశాల దృక్పథంతో ఏర్పాటు చేయబడింది. వాస్తవానికి ఈ మూవ్‌మెంట్సన్నీ డిపార్టుమెంట్లు కావు. Unfortunately, they are totally misunderstood today. Panchayat Raj is also a movement. It is not a Department. దానికొక పెద్ద చరిత్ర కూడా ఉంది. పంచాయతీ రాజ్ ఉద్యమాన్ని మాజీ కేంద్ర మంత్రి గౌరవ ఎస్.కే. డే గారు ప్రారంభించారు. మన హైదరాబాద్‌లో National Institute of Rural Developementను స్థాపించి, వారు ఇక్కడినుండే పంచాయతీ రాజ్ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రమోట్ చేయడం జరిగింది.

అలాగే మనందరికి తెలుసు, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ శ్రీ పి. రామచంద్రారెడ్డి గారు చాలా కాలం పాటు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. వారిది మా పాత మెదక్ జిల్లా. వారితో కలిసి పనిచేసే అదృష్టం నాకు కలిగింది. వారు గొప్ప మేధావి, ప్రముఖ న్యాయవాది . వారు భారతదేశంలో మొట్టమొదటి నమితి ప్రెసిడెంటు. ఇక్కడ చాలామంది యువ శాసన సభ్యులు ఉన్నారు కాబట్టి, ప్రజలకు కూడా ఒక మంచి సమాచారం పోవాలి కాబట్టి ఇక్కడ మనం ఒక విషయం గురించి చెప్పుకోవాలి. పంచాయతీ రాజ్ సంస్థలలో వేలాది మంది యువకులు ఎన్నిక కాబడి ఉన్నారు. త్వరలో వారంతా వారివారి కర్తవ్యాలను కూడా చేపట్టబోతున్నారు. అలాగే రేపు మున్సిపాలిటీల్లో కూడా కొత్తగా ఎన్నికైనవారు తమ బాధ్యతలను చేపట్టబోతున్నారు. ప్రభుత్వం ఏమి అనుకుంటున్నది, ఏమి లక్ష్యాలు

పెట్టుకున్నది, తమనుండి ఏమి ఆశించబోతున్నది అనే మాట ఇటు ప్రజలకు, అటు ప్రజా ప్రతినిధులకు కూడా తెలవాల్సిన అవసరం ఉంది. చెప్పవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి, తమరి అనుమతితో రెండు మాటలు ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. మన మాజీ ప్రధానమంత్రి నెహ్రూగారు, అమెరికా మాజీ అధ్యక్షులు శ్రీ ఐసన్ హోవర్‌గారితో మంచి స్నేహంగా ఉండేవారు.

ఒకవిషయం ఏమిటంటే డిగ్నటరీస్ వచ్చినప్పుడు వారి గౌరవార్థం విందు ఏర్పాటు చేయడం ఒక ఆనవాయితీ. అమెరికా అధ్యక్షుడు గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో శ్రీ ఎస్.కె.డే.గారు కూడా పాల్గొనడం జరిగింది. డిన్నర్ ముగిసిన తరువాత అమెరికా అధ్యక్షుడు ఎస్.కె.డే.గారిని నెహ్రూగారికి పరిచయం చేస్తూ చెప్పారు – "Mr. Nehru! his name is Mr. S.K. Day. He is your Indian. He is in-charge of our America's Rural Development and he is producing excellent results." అని చెప్పారు. అప్పుడు నెహ్రూగారు చాలా సంతోషపడి, మా భారతీయుడిని అమెరికా అధ్యక్షుడు అంతటివాడు పొగుడుతుంటే మెచ్చుకుని, ఆయనకు కంగ్రాట్స్ చెప్పారు. నెహ్రూగారు తిరిగి తమ బసకు వచ్చేటప్పుడు శ్రీ ఎస్.కె.డే. గారిని అడిగారు– "Mr. Day what is your schedule tomorrow? If you are free, can you come for lunch tomorrow?" అని అడిగారు. దానికి వారు అంగీకరించి, లంచ్‌కు వచ్చారు. ఇద్దరూ కలిసి భోజనం చేసిన అనంతరం డ్రాయింగ్ రూంలో కూర్చుని మాట్లాడుతుంటే, డే గారిని నెహ్రూగారు అడిగారు 'డేగారు మిమ్మల్ని అమెరికా అధ్యక్షుడంతటివాడు పొగుడుతుంటే, ఒక భారతీయుడిగా గర్వంతో పాటు, సంతోషం కూడా నాకు కలిగింది. At the same time, నాకు దుఃఖం కూడా కలిగింది. మీలాంటి మేధావి అమెరికా లాంటి దేశానికి సేవ చేస్తుంటే, మరి మన దేశం ఏమి కావాలి? నిన్నగాక మొన్న మనకు స్వతంత్రం వచ్చింది కదా, మరి మన పరిస్థితి ఏమి కావాలని అడిగారు. మీరొచ్చి, మన దేశానికి సేవ చేయవచ్చు కదా'. అందుకు బదులిస్తూ, ఆయన I am sorry నేను రాను అని చెప్పారు.

ఎందుకు అని నెహ్రూగారు అడిగినప్పుడు వారు చాలా నిష్కర్షగా "నా అంచనా ప్రకారం దేశం ప్రస్తుతం మూర్ఖుల పరిపాలనలో ఉంది, నేను వచ్చి చేయగలిగింది ఏమీ లేదు. కాబట్టి నేను రాను" అని వారు చెప్పారు. అంటే ఆ రోజుల్లో చర్చలు అంత నిష్కర్షగా, నిర్మొహమాటంగా జరిగేవి. వారి ఆలోచనలు ప్రజలు, దేశమే కేంద్ర బిందువుగా ఉండేవి. అవి Good olden days. అప్పుడు నెహ్రూగారు అన్నారు– నేనే దేశ ప్రధాన మంత్రిని కదా, ఎందుకు ఇన్‌డెరెక్ట్‌గా చెబుతున్నారు, నాకే డెరెక్ట్‌గా చెప్పొచ్చు కదా అని అడిగారు. దేశంకాని, రాష్ట్రంకాని బాగుపడాలంటే ఒక నిర్ణీతమైన పద్ధతి అవలంబించాలని శ్రీ డే గారు చెబుతూ, మీరు వార్షిక ప్రణాళికలు, పంచవర్ష ప్రణాళికలు పెట్టారు. మంచిదే. కాని దేశంలో ఉన్న పరిస్థితులు ఏమిటి, మొదటి పంచవర్ష ప్రణాళికలో మీరు నిర్ణయించిన ప్రాధాన్యతలు ఏమిటి? What are your priorities? You have thoroughly gone wrong. అక్షరాస్యత సున్నా. ఆకలితో కోటానుకోట్ల మంది ప్రజలు చనిపోతున్నారు. వేల టిఎంసిల నదీ జలాలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. కోటానుకోట్ల ఎకరాల బంజరు భూములుగా పడావు పడి, జమిందార్ల మరియు భూస్వాముల కబ్జాలో చిక్కుకుని ఉన్నాయి. ఈ స్థితిలో పారిశ్రామికీకరణే దేశ ప్రగతికి మార్గం అని మీరు మొదలు పెట్టారు. మీ దేశానికి వెళ్లిన తరువాత ఒకసారి చూడండి. రూర్కేలా, భిలాయి, జంషెడ్‌పూర్ ఉక్కు కర్మాగారాలలో ఎవరు ఉన్నారో చూడండి. రష్యన్ ఇంజనీర్లు పనిచేస్తున్నారు. మీరు చేబదులు తెచ్చుకున్న ఇంజనీర్లతో ఏ విధంగా పారిశ్రామికీకరణ సాధించగలరు? అక్షరాస్యత తక్కువనుకుంటే, సాంకేతిక విద్య అసలే లేదు. ప్రజలకు స్పానర్ పట్టుకోవడమే రాదు. అటువంటి చోట విదేశీ నిపుణులను పెట్టి ఏమి సాధిస్తారు? You have gone wrong అని అన్నారు. మరి ఏమి చేయాలి? మన ప్రాధాన్యత ఏమి ఉండాలి? కచ్చితంగా మీరు దీనిని మార్చాలి. ఆకలితో నకనకలాడుతున్న ప్రజల యొక్క కడుపులు నింపాలి. సముద్రం పాలవుతున్న నదీజలాలకు ఆనకట్టలు కట్టి, వాటిని బంజరు భూములకు పారించాలి. వ్యవసాయం మరియు ఆహార రంగాలలో మార్పు రావాలి. అమెరికా పంపే మక్కగట్క

పెట్టి, ప్రజల కడుపు నింపుతున్నారు. దేశం అడుక్కుతినే పరిస్థితిలో ఉంది. అలా ఉండకూడదు. కాబట్టి మీరు ఆహార రంగంలో స్వావలంబన సాధించాలి.

10.10 ఉ. ఎంత గొప్పగా ఉందంటే, నెహ్రూ గారు ఎ.ఐ.సి.సి సమావేశం, పార్లమెంటరీ పార్టీ సమావేశం, క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, కొందరు మేధావులైన ఐ.ఎ.ఎస్. అధికారులతో కూడా సీరియస్‌గా చర్చలు చేసినప్పుడు, వారందరూ ఎస్.కె.డే గారు చెప్పింది నిజమే అని చెప్పి అంగీకరించి వారు ఇచ్చిన గొప్ప సలహాలను స్వీకరించారు. అందుకే మన సభ్యులు పంచవర్ష ప్రణాళికలను చదవాలని నేను కోరుకుంటున్నాను. మన వాళ్లు చదవరు. ప్రజా ప్రతినిధులందరూ కచ్చితంగా పంచవర్ష ప్రణాళికలను అధ్యయనం చేయాలి. దేశం ఎక్కడి నుండి ఏ విధంగా వచ్చింది, ఏ విధంగా రూపాంతరం చెందింది అనే విషయాలను తెలుసుకోవాలి. ఈ దఫా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యేల శిక్షణా తరగతులను తమరు ఎట్లాగు ఏర్పాటు చేస్తారు. పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి మొత్తం చదవకపోయినా దాని యొక్క సారాంశాన్ని ఒక చాప్టర్‌గా పెట్టించి గౌరవ సభ్యులందరికీ తెలియపరచినట్లైతే వారికి మంచి నాలెడ్జ్ వచ్చే అవకాశం ఉంటుంది. వారి ఆలోచనా పరిధి విస్తృత పరచే అవకాశం ఉంటుంది. కాబట్టి, తమరు ఈ అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నాను.

రెండవ పంచవర్ష ప్రణాళిక చదివితే అందులోని సారాంశము మనకు అర్థమౌతుంది. నేను చదివాను. చదివినప్పుడు నాకు అర్థం కాని అంశాలను చెప్పించుకున్నాను కూడా. రెండవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి ప్రాధాన్యతలు నెహ్రూ గారు మార్చేశారు. ఆధునిక దేవాలయాలు, మాడ్రన్ టెంపుల్స్ ఆఫ్ ఇండియా అని పేరు పెట్టి బాక్రానంగల్, హీరాకుడ్, నాగార్జున సాగర్ వంటి బహుళార్థక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఎస్.కె.డే గారు అమెరికాలో పని చేస్తూనే, ఈ వరివర్తనను గమనించారు. మీరు మూర్ఖత్వంలో ఉన్నారని నేను అనుకున్నాను. కాని మీరు మూర్ఖత్వంలో లేరు. ఎవరైనా గొప్ప సలహా ఇస్తే స్వీకరించే గొప్ప మనస్తత్వం మీకు ఉంది. "Now, you ask me to come to India. I am ready to come back and serve mother land" అని ఎస్.కె.డే. గారు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖ చూసిన నెహ్రూ గారు ఎస్.కె.డె గారిని వెంటనే భారత దేశానికి రమ్మని కోరగా, వారు అమెరికాలోని పదవికి రాజీనామా చేసి వచ్చి నెహ్రూ గారిని కలిశారు. వచ్చిన వెంటనే వారికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి (సి.డి.) కమ్యూనిటి డెవలప్‌మెంట్ అనే పోర్ట్‌ఫోలియోను సృష్టించారు. దానిని ప్రస్తుతం పంచాయతీ రాజ్ అని అంటున్నారు. కానీ, దాని పేరు కమ్యూనిటి డెవలప్‌మెంట్. బేస్ ఫైల్స్ మీద ఇప్పటికీ సి.డి. అని వ్రాసి ఉంటుంది. మీరు కూడా పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా పని చేశారు. కాబట్టి, ఆ విషయం తమరికి తెలుసు.

బాగా పరిఢవిల్లినటువంటి, బాగా విస్తరించిన ప్రజాస్వామ్యం కలది మన దేశం. కొన్ని లక్షల మంది ప్రజా ప్రతినిధులు మన దేశంలో ఉంటారు. ప్రతి రెండు వందల మంది ఓటర్లకు ఒక గ్రామ పంచాయతీ వార్డు మెంబరు ఉంటారు. మూడు వేల ఒక వంద మంది పై చిలుకు మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా బలమైన పునాదులు కలిగి విస్తృతంగా చేస్తుంది. అందుకే మన దేశం చాలా పటిష్టంగా ఉంటుంది. మనకు ఒడిదుడుకులు తక్కువ. ఏ నందుకానందు, ఏ బస్తీకాబస్తీకి ఒక ప్రతినిధి ఉండాలి. ఆయన జనాన్ని ఎడ్యుకేట్ చేయాలి. మొత్తం కమ్యూనిటీని ఏకం చేసి ఒక అద్భుతమైనటువంటి పచ్చదనంతో, పారిశుధ్యంతో, అక్షరాస్యతతో, పరస్పరం సహకరించుకునేటువంటి, ఒకరి అభివృద్ధికి దోహద పడేటువంటి గొప్ప సమ సమాజ నిర్మాణం కావాలని ప్రారంభించిన ఉద్యమమే ఈ ఉద్యమం.

మున్సిపల్ బాడీస్ కూడా అదే స్ఫూర్తితో ఉన్నాయి. అప్పుడు శ్రీ ఎస్.కె. డే. గారికి క్యాబినెట్ ర్యాంక్ మంత్రి పదవి ఇచ్చి పంపిస్తే, మన అదృష్టం కొద్దీ వారికి ఎందుకో ఆలోచన కలిగి నేరుగా హైదరాబాదు నగరానికి వచ్చి రాజేంద్రనగర్‌లో ప్రభుత్వ స్థలం కేటాయింపచేసి ఒక ఇనిస్టిట్యూషన్‌ను ఏర్పాటు చేశారు. ఎస్.కె.డే. గారు స్థాపించిన ఇనిస్టిట్యూష నే ఈరోజు ఇక్కడ ఉన్నటువంటి ఎన్.ఐ.ఆర్.డి. (నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) అక్కడ అద్భుతమైన పుస్తకాలు ఉంటాయి. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా

ఉన్నటువంటి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఏ విధంగా ఉండాలి, ఆయా సమూనాలు ఏమిటనే అద్భుతమైన విజ్ఞాన భాండాగారం అక్కడ ఉంటుంది. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు కావాలనే నేను ఏడు రోజుల కోర్స్‌కు అక్కడికి వెళ్లాను. స్వర్గీయ పి. రామచంద్రారెడ్డిగారు ఫస్ట్ బ్లాక్ ప్రెసిడెంట్ మరియు మధ్యప్రదేశ్‌లో ఒకాయన, మరో చోట మరొకాయన ముగ్గురో, నలుగురో ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌లో ఎస్.కె.డే గారి వద్ద పని చేశారు. అప్పటి నుండి పంచాయతీ రాజ్ ఉద్యమాన్ని విస్తరించారు. నేను దుబ్బాక హైస్కూల్‌లో చదువుకుంటున్న సమయంలో సోలిపేట రామచంద్రారెడ్డి గారు విద్యార్థులను గ్రామాలకు తీసుకెళ్లారు. మాతో దళిత, లంబాడా తండాలలో పాటలు పాడించి, సాంస్కృతిక కార్య కలాపాలు చేయించి పారిశుధ్యం మీద మాతో పాటలు పాడించారు. నేను ఆ స్ఫూర్తిని కళ్లారా చూశాను.

పంచాయతీ రాజ్ ఉద్యమంలో ఉన్న గొప్పతనము, అందులో పని చేసిన వారు అవలంబించిన విధానాలు, ఆనాటి సమితి అధ్యక్షులు, ఆనాటి బి.డి.ఓ.లు, వారిని సమాజం గౌరవించే తీరుతెన్నులు చాలా గొప్పగా ఉండేవి. అటువంటి స్పిరిటే అర్బన్ లోకల్ బాడీస్‌లో కూడా ఉండేవి. తర్వాత తర్వాత మన దేశంలో చాలా భయంకరమైన రాజకీయ జబ్బులు అలుముకున్నాయి. కాబట్టి, అవన్ని విస్తరించి, ఈ ఉద్యమాలను పొలిటకలైజ్, డిపార్టమెంటలైజ్, కంపార్టమెంటలైజ్ మరియు సఫకేట్ చేసి చంపేసినాము. They have totally lost their spirit. అవి చంపబడ్డాయి. అవి పునరుత్తేజం పొందాలి.

ఉదాహరణకు తెలంగాణకు హరితహారం. గత వేసవి కాలంలో 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతను మన రాష్ట్రంలో చూశాము. కొత్తగూడెం, రామగుండం వంటి ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేక పిట్టలు పండిపోయిన పండ్లలాగా రాలి చనిపోయాయి. Ultimately, where we are heading? స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి.లు, ఎమ్.పి.పి.లు, జెడ్.పి.టి.సి.లు, మున్సిపల్ ఛైర్మన్‌లు అందరూ పట్టు బడితే కాదా? ఇదేమైనా మహత్తరమైన విద్యా? మన వల్ల కాని పనా? మనం అనుకుంటే సాధించలేని పనా? కాని, ఎందుకో నిర్లక్ష్యం జరుగుతోంది. ఎవరూ పట్టించుకోవడం లేదు.

నేను గౌరవ శాసనసభ్యులకు కూడా మనవి చేస్తున్నాను. మనం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా, ఇంకేమి కట్టినా ఎన్ని చేసినా, ఈతరం ప్రజలకు రేపు బతకగలిగే పరిస్థితులను అందజేస్తేనే మనం గొప్పవాళ్లం. Livable conditions and lovable conditions ఉండాలి. బతకలేని పరిస్థితులను, భరించలేని ఉష్ణోగ్రతలను ప్రజలకు అందజేస్తే మనం గొప్పవాళ్లం కాదు. ఎంత ఆస్తి ఉన్నప్పటికీ దానిని అనుభవించే పరిస్థితి కూడా ఉండాలి. అది లేనప్పుడు నిర్వీర్యం అవుతుంది తప్ప సార్థకం కాదు. అందుచేత ఈ అర్బన్ లోకల్ బాడీస్ కూడా మంచి పద్ధతిలో రావాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకువస్తున్నాము. ఈ చట్టం యొక్క పరమార్థాన్ని నేను పేదలతో మొదలు పెడతాను. ఇందులో పారదర్శకత వస్తుంది. కచ్చితంగా పూర్తి మున్సిపల్ వ్యవస్థను అవినీతి రహితంగా చేయాలి. నేను నా నోటితో చెప్పను. ఈరోజు అర్బన్ లోకల్ బాడీస్‌లో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో, ప్రజలు పడుతున్న అవస్థలు, పాట్లు ఏమిటో మనందరికీ తెలుసు. కాబట్టి, అందులో నూటికి నూరు పాళ్లు హ్యూమన్ ఇంటర్‌ఫేస్ తగ్గించి పారదర్శకంగా, ట్రాన్స్‌పరెంట్‌గా మున్సిపల్ పర్మిషన్, లేఅవుట్ పర్మిషన్ అన్నీ వచ్చే విధంగా చేస్తున్నాము.

నిరుపేదలకు నేనొక శుభవార్త తెలియజేస్తున్నాను. ఈ చట్టం ఈరోజు తమరి ఆధ్వర్యంలో పాసై, రేపు గవర్నరు గారి పక్షంలో చట్ట రూపం దాలిస్తే, పట్టణాల్లో నివసించే పేద వర్గాలకు చెందిన ప్రజలెవరైతే ఉన్నారో వారికి 75 చదరపు గజాల భూమి ఉంటే, గ్రౌండ్ + వన్ వరకు వారు మున్సిపాలిటీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం లేదు. వారి హౌస్ ట్యాక్స్ కూడా సంవత్సరానికి కేవలం వంద రూపాయలు మాత్రమే. 76వ గజం ఉంటే ఇది వర్తించదు. వారు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ ఫీజు కూడా కేవలం ఒక్క రూపాయి మాత్రమే. మున్సిపాలిటీలో వారు ఎన్‌రోల్ కావాలి. ఈ విధంగా ఎన్‌రోల్ కావడం వలన అధికార యంత్రానికి

సులభతరం అవుతుంది. పేదలకు కూడా రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్, ఇంటి నెంబరు, మంచి నీటి నల్లా కనెక్షన్ తదితర పౌర సదుపాయాలు ధనికులతోబాటు పేదలకు కూడా రావాలి. గతంలో మున్సిపల్ కమీషనర్‌గా పని చేసిన అనుభవంతో మంత్రి అయిన ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు, అలాగే, తన నియోజక వర్గంలో చాలా మున్సిపాలిటీలు ఉన్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి గారు అందరూ కలిసి ఈ నిబంధన పెట్టాలని, తద్వారా పేదలకు మేలు చేయాలని నాకు విజ్ఞప్తి చేశారు. వారు చెప్పిన స్ఫూర్తితో దానిని మొదలు పెట్టాము.

10.20 ఉ. ఇది గ్రౌండ్ ప్లస్ వన్ I am once again making it very clear. గ్రౌండ్ ప్లస్ వన్ వరకు కేవలం ఒక్క రూపాయి చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వారి ప్రాపర్టీకి సంవత్సరానికి ట్యాక్స్ కేవలం వంద రూపాయలు మాత్రమే చెల్లించాలి, అంటే నెలకు 10 రూపాయలు కూడా కాదు. ఇది కేవలం వాళ్ల సేఫ్టీ కోసమే తప్ప ఈ డబ్బుతో ప్రభుత్వానికి పెద్దగా వచ్చేదేమి ఉండదు. కానీ, వాళ్ల రోల్స్ మీద ఒక లెక్క, పత్రం ఉండాలనే ఉద్దేశంతో పెట్టాము. వాళ్లకు ఇంటి నెంబర్ ఉండాలని, నేను చెప్పిన పౌర సదుపాయాలు కలగాలని ఆ రకమైన నిబంధన పెట్టడం జరిగింది. మరొక మాటను కూడా ప్రారంభంలో నేను చెప్పదల్చుకున్నాను, చట్టంలో కూడా పెట్టాము. We have made it mandatory as we did it in the case of Panchayat Raj Act. The same thing will be followed రెండు విషయాలను ఫాలో చేస్తున్నాము. మొదటిది గ్రామ పంచాయితీలకు, యుఎల్‌బిలకు మనం స్వీట్‌గా మాటలు చెప్పి నిధులు ఇవ్వకపోతే అభివృద్ధి జరిగే ప్రసక్తే ఉండదు. కాబట్టి నిధులు కూడా అవసరం. వారికి ఉండే ఆదాయాలు వారికి ఉన్నప్పటికి కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా మన బాధ్యతగా తప్పకుండా వారికి నిధులు కూడా సమకూర్చాల్సిన ఆవశ్యకత ఉంది. 14వ ఆర్థిక కమీషన్ యొక్క పదవీ కాలం ముగుస్తున్నది. 15వ ఆర్థిక కమీషన్ అపాయింట్ అయి ఆల్‌రడీ అధ్యయనాలు కూడా పూర్తి చేశారు. వారు ఇటీవల మన రాష్ట్రానికి కూడా వచ్చి మన దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని రెప్రజెంటేషన్లు ఇచ్చాము. ఇప్పటివరకు 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు గ్రామీణ ప్రాంతాలకు కేంద్రం రూ.1600కోట్లు నిధులు ఇస్తున్నది. పట్టణ ప్రాంతాలకు జి.హెచ్.ఎమ్.సితో కలిపి రూ.1030 కోట్లు ఇస్తున్నది. మనం కూడా అంతే సమానంగా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని ఆలోచన చేశాము. దాన్ని చట్టంలో కూడా కొనింగా పొందుపరిచాము. ఏ విధంగా పొందుపరిచామంటే, ఏదైనా కారణం చేత రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ రూ.1030కోట్లు ఈ సంవత్సరం ఇవ్వకపోతే అవి ల్యాప్స్ చేయకూడదు, ఎంత తక్కువ నిధులు ఇచ్చారో అంటే రూ.100కోట్లు, రూ.200 కోట్లు తక్కువ ఇచ్చారా అని చూసుకొని వచ్చే సంవత్సరం దాన్ని యాడ్ చేయాలని చట్టంలో పెట్టాము. విధిగా రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చి తీరాలి. అంటే, రూ.3,200కోట్లు గ్రామాలకు కేటాయించబడుతాయి. నేను ఇంతకుముందే సభలో తమరి అనుమతితో మనవి చేసి ఉన్నాను. 500 జనాభా ఉండే అతి చిన్న గ్రామ పంచాయితీకి కూడా రూ.5లక్షలకు తగ్గకుండా నిధులు వస్తాయి. పెద్ద గ్రామపంచాయితీలకు కూడా కోట్లల్లో నిధులు కేటాయించే అవకాశం ఉన్నది. కాబట్టి నిధులకు కొరత ఉండదు. అదే విధంగా రూ.1030కోట్లు comes as a Grant from the Government of India. దానికి సమానంగా రూ.1030కోట్లు సమకూర్చాలని మనం కూడా నిర్ణయం తీసుకొని చట్టంలో పొందుపరిచాము. చట్టప్రకారం కచ్చితంగా విధిగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వాల్సిందే. అంటే రూ.2060కోట్ల రూపాయలు పట్టణాభివృద్ధికి కూడా సమాంతరంగా కేటాయించబడతాయి. అప్పుడు సుమారు రూ.5వేల పైచిలుకు కోట్లు అటు గ్రామాలకు, ఇటు పట్టణాల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఉంటాయి. ఇది వారి వారి ఆదాయాలు పోను స్థానిక స్వపరిపాలన సంస్థలుగా పంచాయితీలకు కావచ్చు, మున్సిపాలిటీలకు కావచ్చు, వాళ్ల ఆదాయం వాళ్లకు ఉంటుంది. ఆ ఆదాయానికి సంబంధించి కూడా భవిష్యత్తులో విధివిధానాలు ఇస్తాము. హౌస్ ట్యాక్స్ ఏ విధంగా చేయాలనేది కూడా చట్టంలో పొందుపరిచారు. ముమ్మందు

డిపార్ట్‌మెంట్ వారు ఆదేశాలు జారీ చేస్తారు. ఆ విధంగా నిధుల విషయంలో లోకల్ బాడీస్‌లకు కొదవ ఉండదు. మున్సిపాలిటీలలోని కార్యక్రమాల నిర్వహణకు, కార్యకలాపాల నిర్వహణకు నిధుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకున్నది.

The quest for excellence and reform is a continuous process. ఒక రోజుతో ముగిసేవి కావు. సమస్యలు అనంతమైనవి. మానవజాతి భూగోళంపై ఉన్నంతకాలం మానవ సంబంధమైన సమస్యలు ఉంటూనే ఉంటాయి. Excellence కోసం quest కొనసాగుతుంది. Quest ప్రయాణం చేసి excellenceను టచ్ చేస్తాము. ఆ తర్వాత మళ్లీ ఒక quest ఉంటుంది. ఒక excellence ఉంటుంది. Excellence never ends but quest completes. ఆ పద్ధతిలో quest for excellence కంటిన్యూ అవుతూ ఉంటుంది. అమెరికా లాంటి దేశంలో కూడా సమస్యలు ఉన్నాయి. అభివృద్ధి చెందామని బాగా చెప్పుకునే యూరప్ దేశాల్లో కూడా సమస్యలు ఉన్నాయి. సమస్యలు అనంతమైనవి. 30 ఏళ్ల క్రింద చేసిన చట్టం ఇప్పుడు irrelevant కావచ్చు. అది ఇప్పుడు సరిపోకపోవచ్చు. కాబట్టి మార్పులు కూడా తప్పకుండా నిరంతరమైనవి. ఇది డైనమిక్ సిచ్యువేషన్. ఎప్పటికప్పుడు సమకాలీన పరిస్థితులకు అనుకూలంగా మార్పులు కూడా చేయాల్సిన ఆవశ్యకత సమకాలీన సమాజం మీద ఉంటుంది. ఆ సోయితోనే ఈ రోజు quest for excellence దిశగా యుఎల్‌బీలు పని చేయాలని ఆశిస్తూ ఈ చట్టాన్ని తేవడం జరిగింది. ఇందులో కొన్ని అధికారాలు కలెక్టర్లకు విశేషంగా, ఉద్ధేశపూర్వకంగా కల్పించాము. కొంతమంది మిత్రులకు కొన్ని భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కచ్చితంగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో చాలా కఠినంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ప్రజా ప్రతినిధులు జిల్లాలకు వెళ్లినప్పుడు జిల్లాకు కేంద్రబిందువైన జిల్లా కలెక్టరేట్‌ను సందర్శిస్తారు. అటువంటి జిల్లా కలెక్టరేట్ కచ్చితంగా ఆ ఇనిస్టిట్యూట్ పవర్‌ఫుల్‌గా ఉండాల్సిందే. అందులో అనుమానం లేదు. ఇది స్థానిక స్వపరిపాలన సంస్థల అధికారాలను హరించడం కాదా అని మాట్లాడుతుంటారు. ఇప్పటి వరకు చాలా ఇచ్చాము. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన కార్యకలాపాలు చూస్తే..... హైదరాబాద్ నగరానికి ప్రక్కనే ఉన్న నిజాంపేట్ నిన్నటిదాక గ్రామపంచాయితీగా ఉన్నది. గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనైనా శాసనసభలో చట్టం చేసి జి.ఓ ఇచ్చినప్పటికీ మధ్యాహ్నానికే "స్టే" వచ్చేది, అది గ్రామపంచాయితీగా కొనసాగేది. అక్కడ జరిగిన అరాచకం ఈరోజు విజృంభిస్తున్నది. ఆరు అంతస్థుల బంగ్లాలు ఉంటాయి, ఫైర్ ఇంజన్ తిరిగే పరిస్థితి ఉండదు. It is now part of Hyderabad. ఎందుకు నియంత్రణ కచ్చితంగా అవసరం, ఎందుకు కఠినంగా ఉండాలంటే అసమగ్ర అభివృద్ధి రాకూడదు. ఇంత పెద్ద భారీ పట్టణం చుట్టుపక్కల ఎటుపడితే అటు విచ్చలవిడిగా అభివృద్ధి జరగకూడదు. కొన్ని నియంత్రణలు జరగాలంటే కఠినంగా ఉండాలి. సభ్యులు అరికెపూడి గాంధీగారు అక్కడ ఎమ్ఎల్ఏగా ఉన్నారు. నిజాంపేటలో వరదలు వస్తే, భయంకరమైన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతామన్నా, అక్కడ ఒక అగ్నిప్రమాదం జరిగినా ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి, ప్రజల జీవితాలకు భద్రత లేదు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే నిబంధనలు కఠినతరం చేయాలి. ప్రభుత్వం కచ్చితంగా అజమాయిషీ చేయాలి. 141 మున్సిపాలిటీలుంటే అక్కడ స్థానిక ఎమ్ఎల్ఏగారి కోరిక మేరకు జిల్లెలగూడ మున్సిపాలిటిని మెర్జ్ చేయడం జరిగింది. దాన్ని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ చేశాము. దానితో కలిపి 142 యుఎల్‌బీస్ అవుతున్నాయి. అందులో గతంలో 6 కార్పొరేషన్లుగా ఉండేవి. 7 కొత్త కార్పొరేషన్లు చేస్తున్నాము. రాష్ట్రంలో మొత్తం కలిపి 128 మున్సిపాలిటీలు ఉంటాయి. 13 మున్సిపల్ కార్పొరేషన్లు ఉంటాయి. నగర పంచాయితీలు లేకుండా అన్ని మున్సిపాలిటీలే ఉంటాయి. నగర పంచాయితీ అని పేరు ఎందుకు పెట్టారో దాని స్ఫూర్తి ఏమిటో ఇప్పటికీ నాకు అర్థం కావడం లేదు. కానీ, అన్ని మున్సిపాలిటీల మాదిరిగానే పరిగణించబడుతాయి. అన్నింటికి హోదా, నిధులు సమానంగా ఇవ్వబడుతుంది. అన్నింటికి ఒకటే చట్టం

ఉంటుంది. రాష్ట్రంలో మున్సిపాలిటీలు లేదా మున్సిపల్ కార్పోరేషన్లు ఈ రెండు మాత్రమే ఉంటాయి. ఈ చట్టం ద్వారా కలెక్టర్లకు విశేషమైన అధికారాలు, బాధ్యతలు కల్పించాము. ప్రభుత్వం తప్పకుండా రెగ్యులేట్ చేయాలి తప్ప ప్రేక్షక పాత్ర వహించలేము. నిధులు ఇస్తాము, అధికారాలు సంపూర్ణంగా ఇస్తాము. రాబోయే రోజుల్లో మీరు చూడబోతారు. బడ్జెట్ సమావేశాల్లో నేను చాలా స్పష్టంగా చెబుతాను. జిల్లా పరిషత్ ఛైర్మన్లు గెలచి ఉన్నారు. గతంలో ఉన్న ఛైర్మన్లు పాపం వాళ్లు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. నిధుల్లేవు, రెండు సంవత్సరాలు అయితే పూర్తిగా నిర్వీర్యంగా కూర్చొని ఉన్నారు. ఫైనాన్స్ కమీషన్ ఎందుకు వాళ్లకు డబ్బులు కట్ చేసిందని నన్ను కలసి ప్యాథటిక్‌గా అడిగేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది. కాబట్టి "నరేగా" ద్వారా కొంత మేరకు అభివృద్ధి జరుగుతున్నది. దాన్ని నివారించి కచ్చితంగా పంచాయితీరాజ్ సంస్థలు మాత్రమే చేపట్టే అధికారాలు కల్పిస్తున్నాము. Either Gram Panchayat or Mandal Parishad or Zilla Parishad సుమారు రూ.3000కోట్లకు పైచిలుకు అందుబాటులో ఉండే నిధులు వాళ్లు మాత్రమే ఖర్చుపెట్టే అధికారం కలిగి ఉండే నిబంధనలు కూడా ఇస్తున్నాము. ఆ విధంగా చట్టం చేశాము.

కొంతమంది మిత్రులకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. చర్చలు జరుపుతున్నప్పుడు మాకు కూడా చెప్పారు. ఎన్నికల తేదీలను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఇది మేము కాన్షియస్‌గా చేస్తున్న పని. తెలియక కాదు. ఎన్నికల కమీషన్ అనేది రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన కమీషన్. దాన్ని గౌరవిస్తాము. ఎన్నికల నిర్వహణలో మేం జోక్యం చేసుకోము. కేవలం ఎన్నికలు జరిపే తేది వరకే మేము కలుగజేసుకుంటాము. కారణమేమంటే Government, in the sense, administrative machinery under the leadership of Chief Secretary, వాళ్లు చేయాల్సి ఉంటుంది. మున్సిపల్ ఎన్నిక అంటే మున్సిపల్ కార్యదర్శి చేయాలి. స్టాఫ్‌నంతా పురమాయించాలి. Government as a whole Chief Secretary and DGP చేయాలి. వరదలు, కరువులు ఉంటాయి, మంచి, చెడ్డలు ఉంటాయి. ప్రకృతి వైపరీత్యాలు ఉంటాయి, పండగలు ఉంటాయి. పరీక్షలు ఉంటాయి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఒక ఇంటిగ్రేటెడ్ వ్యూ తీసుకొని ఎన్నికల తేదీల వరకు మాత్రమే ప్రభుత్వం చెబుతుంది. మిగిలిందంతా ఎన్నికల కమిషన్‌కే అటానమీ ఉంటుంది.

10.30 ఉ. ఎక్కడా కూడా ప్రభుత్వం కలుగజేసుకోదు. ఎన్నికల వ్యయ పరిమితి గాని, ఎన్నికల పర్యవేక్షణ గాని, ఎన్నికలలో అవినీతి జరగకుండా చూసే విషయంలోను ఎన్నికల కమీషన్‌కు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంటుంది. శాంతిభద్రతల యొక్క సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు, స్టూడెంట్స్ ఎగ్జామినేషన్స్, పండుగలు వంటి నానా రకాల పరిస్థితులు సమాజంలో ఉంటాయి. కాబట్టి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఏ వర్గానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండటం కోసం ప్రభుత్వం ఆ తేదీలను ప్రకటిస్తుంది. ఆ అధికారం ప్రభుత్వం దగ్గర ఉంటుంది. ఎన్నికల కమీషన్‌కు సంపూర్ణమైన స్వేచ్ఛ, అధికారాలుంటాయి. దానిలో ఇబ్బంది ఏమీ లేదని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, Citizen-Friendly Urban Policy ఇది. పూర్తి పారదర్శకంగా ఉంటుంది. ఈరోజు మున్సిపల్ పర్మిషన్ కావాలంటే కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి ఉంది. రేపు ఆ పరిస్థితి ఉండదు. 500 చదరపు గజాల స్థలం + 10 మీటర్ల ఎత్తు వరకు పనుల నిర్మాణం జరిగే భవనాలకు ఎవ్వరు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే అవసరముండదు.

(సభ్యుల హర్షధ్వానాలు)

No harassment, no human interference, purely technical. పూర్తిగా ఆన్‌లైన్ పర్మిషన్ ఇస్తారు. మున్సిపాలిటీకి రావలసిన అవసరమే లేదు. దరఖాస్తు స్పెసిఫికేషన్స్ ప్రకారం ఉన్నట్లయితే ఆన్‌లైన్‌లో పర్మిషన్ నేరుగా ఆయన ఇంటికే వెళుతుంది. ఏ కార్యాలయాల చుట్టూ తిరిగే అక్కర లేదు, ఏ అధికారిని కలిసే అవసరం లేదు, ఎవ్వరిని

బ్రతిమిలాడే అవసరం లేకుండా నేరుగా వారి ఇంటికే ఆర్డర్ పోతుంది. దానికి నిర్ణీత కాల పరిమితి పెడుతున్నారు. ఆ పరిమితి లోపల అనుమతి వస్తే సంతోషం, రాకపోతే వచ్చినట్లుగానే భావించవచ్చు (Deemed). ఇంటి నిర్మాణం కూడా వాళ్లు ప్రారంభించుకోవచ్చు. మరి ఇలా ఇచ్చారు, ఒకవేళ అక్రమ కట్టడాలు కడితే ఏమి చేస్తారనే ప్రశ్న వస్తుంది. అలాంటి వాటిని నిరోధించడానికి చాలా భారీ జరిమాన పెట్టాము. తప్పు చేయకూడదనే భయం లేకపోతే - తప్పు చేయడం paying business కాదు, it's a losing business అనే అవగాహన ప్రజలలో రావాలి. ప్రభుత్వానికి వేరే ఉద్దేశ్యం లేదు. తప్పు చేస్తే లాభ పడతామనే ఉద్దేశ్యం నుండి, కష్టపడతామనే భయం ప్రజలలో ఉండాలి. నియంత్రణ అనేది ఉంటుంది. నియంత్రణ లేకుండా ఏమి జరగదు. కాబట్టి చాలా భారీ జరిమానాలు పెట్టాము.

ఎలా అంటే, ప్రాపర్టీ ట్యాక్స్ ఉంది. అది కూడా self-certification పెట్టాం. ఎవరో వెళ్లి కొలిచి పెట్టి, ఆయనకు ఒక పది రూపాయలు ఇస్తే తక్కువకు కొలిచి, ఇవ్వనంటే ఎక్కువకు కొలిచి ఆ డ్రామా ఉండదు. నా ఇల్లు ఇదిగో ఇన్ని చదరపు గజాలు ఉందని ఆ ఇంటి యజమానే డిక్లేర్ చేస్తాడు. ఏ ఆఫీస్‌కి వెళ్లే అవసరముండదు. ఎవరూ వచ్చి కొలవరు. కొలవాల్సిన అవసరం లేదు. ప్రజలకు ఆ బాధ ఉండదు. నా ఇల్లు 2,000 చదరపు గజాలు ఉంది, నా ఇల్లు 2,300 చదరపు గజాలు ఉంది, దీనికి నేను ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నానని డిక్లేర్ చేస్తాడు. అయితే ప్రతి ఇల్లు కొలవబడుతుంది. ఎవరు కొలుస్తారో, ఎవ్వరికి తెలియదు. There will be a flying squad under the leadership of District Collector.

అధ్యక్షా, ఇక్కడ గౌరవ సభ్యులకు ఒక మాట చెప్పవలసిన అవసరముంది. అది నా బాధ్యత కూడా. మనం పరిపాలనా సంస్కరణలలో భాగంగా ఈరోజు 33 జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. వ్యక్తిగతంగా నా లెక్క ప్రకారం ఇంకొక్క జిల్లా కూడా కావలసి ఉంది. జనాభా తగ్గాలని హైదరాబాద్, సికింద్రాబాద్ జిల్లాలు కావాలనే కోరిక నాకు ఉండేది. కానీ మన హైదరాబాద్‌కు glorious name ఉంది, magnanimity ఉందని చాలా మంది మన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులందరూ నన్ను రిక్వెస్ట్ చేశారు. దానిని విడదీయవద్దని, అలాగే ఉంచమని చెబితే, సరే అని ఉంచడం జరిగింది. జనాభా కూడా ఎక్కువగా ఉంది. But still to maintain the glory of Hyderabad only, we have kept it like that. జిల్లా కలెక్టర్ కాకుండా జిహెచ్ఎంసి వారు బాధ్యతలు నిర్వహిస్తారు కాబట్టి సరే పరవాలేదనుకుని ఉంచాం. భవిష్యత్తులో దాని గురించి ఆలోచన చేసుకోవచ్చు.

రెండు జిల్లాలు మినహాయిస్తే, 33 జిల్లాలుగా మన రాష్ట్రాన్ని విభజన చేసుకున్నాం. హైదరాబాద్ ఎలాగూ జిహెచ్ఎంసి క్రింద ఉంది. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలలో మున్సిపాలిటీల సంఖ్య కొద్దిగా ఎక్కువగా ఉంది. పది పైబడి మున్సిపాలిటీలున్నాయి. ఒకటి రెండు జిల్లాలలో 6, 7 మున్సిపాలిటీలున్నాయి. మిగిలిన అన్ని జిల్లాలలో 2,3,4 మాత్రమే మున్సిపాలిటీలున్నాయి. కాబట్టి జిల్లా కలెక్టర్ చాలా సులభంగా పర్యవేక్షణ చేయగలుగుతారు. చర్యలు తీసుకోగలుగుతారు. అందుకోసమని కలెక్టర్ పర్యవేక్షణలో ఉండాలని, ఉద్దేశపూర్వకంగా పెట్టడం జరిగింది. అనుమతులు ఆ విధంగా పారదర్శకంగా ఉంటాయి. Property Tax Assessment విషయంలో వేధింపులు ఉండొద్దని self-certification పెట్టడం జరిగింది.

ఎవరైన డీవియేట్ చేస్తే ఎట్లా? సపోజ్ యజమాని తన ఇంటి కొలతల విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చాడు. కొలతలలో బయట పడితే 25 రెట్లు జరిమాన వేస్తున్నాము. ఒకవేళ ఆయన ఇంటి పన్ను రూ.10,000 ఉంటే, ఆయన అబద్ధం ఆడినట్లు నిరూపింపబడితే, 25 రెట్లు, అంటే రూ.2,50,000 జరిమాన కట్టవలసి ఉంటుంది. మేము ప్రజలను నమ్ముతున్నాం. ప్రజల మీద అపారమైన నమ్మకం మాకు ఉంది. కాబట్టి వాళ్లను విశ్వసిస్తున్నాం. వారికి వేధింపులు తొలగి పోవాలని, కార్యాలయాల చుట్టూ తిరగకూడదని, లంచాలకు గురి కాకూడదనేది మా ఉద్దేశ్యం. ఆ ఉద్దేశ్యంతో ప్రజలను నమ్మి వారికే ఆ అధికారం ఇస్తున్నాం. అటువంటప్పుడు ప్రజలు కూడా ఆ అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదు. సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజలకు ఇచ్చిన self-certificationను భగవద్గీతలాగ, ఒక పవిత్రమైన గ్రంథం అనుకోవాలి. అంతే పవిత్రతతో ప్రజలు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని దురుపయోగం చేయరాదు. ఒకవేళ చేస్తే చాలా కఠినమైన జరిమానాలు, శిక్షలున్నాయి. అక్రమమైన భవన నిర్మాణం మొదలుపెడితే without notice అని ఈ చట్టం చెబుతోంది. No notice will be given; it will be demolished straight away. చట్టం అంత కఠినంగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదు. వారు ఎవరన్నా కావచ్చు. దాంతో నిమిత్తం లేదు. అక్రమ కట్టడం అంటే ఇమ్మిడియేట్ డిమాలిషనే. వాటిని స్పేర్ చేసే ప్రశ్నే లేదు. ఆ నిర్మాణానికి ఎంత ఖర్చు పెట్టారు అనే ఆలోచనే ఉండదు. ఎందుకంటే చాలా సందర్భాలలో హైకోర్టు కామెంట్ చేసింది. ప్రభుత్వం తల దించుకోవలసివచ్చింది, For no fault of the Government మనం బాధపడతాం. కోర్టు వారిది తప్పు కాదు అధ్యక్షా, వారి ముందుకు ఏది వస్తే దాని మీద కామెంట్ చేస్తారు. We cannot find fault with the courts. Building Regularisation Scheme అనేది ఒక ప్రహసనం అయిపోయింది. కట్టేస్తాడు, కూలగొడదామంటే నేషనల్ లాస్. ఏమి చేయాలి? ఫీజు కట్టించుకొని రెగ్యులరైజ్ చేయాలి. ఎందుకయ్యా, అందరిని ఇష్టం వచ్చినట్లు కట్టుకోమని బిఆర్ఎస్ పెట్టారు, ఈ తతంగం అంతా ఎందుకని హైకోర్టు అవమానకరంగా మాట్లాడింది. తలకాయ కొట్టేసుకున్నంత పనైంది. అందువల్ల ఈ అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించం, అది ఎవరైనా సరే. అందుకే నిన్న మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసి 6 నెలల నుండి ఎలక్షన్ కోడ్ ఉందని మాట్లాడిన సందర్భంలో, అంచెల వారీగా స్థానిక సంస్థల ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలున్నాయి. ప్రజాస్వామ్యంలో ఇది తప్పదు కదా అని నేను చెప్పాను.

అదృష్టవశాత్తు, ఈ ఎన్నికల ప్రక్రియ ఆగష్టు 15వ తేదీలోగా ముగుస్తుందని భావిస్తున్నాము. అప్పటి నుండి రియల్ టైమ్ అడ్మినిస్ట్రేషన్ చూపెడతాం. అద్భుతమైన పరిపాలనా సంస్కరణలు తీసుకొస్తాం. జిల్లాలో పరిపాలనా ఎలా ఉండాలి, సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చూడాలి, ఉన్న ఐఏఎస్ అధికారులను ఎలా వాడుకోవాలి. అంత అద్భుతమైన పరిపాలనా సంస్కరణలు తీసుకొనిరావడానికి ప్రయత్నిస్తున్నాము. ఇప్పటికే కమిటీ కూడా పని చేస్తోంది. భారతదేశమే మన దగ్గర నేర్చుకునే అద్భుతమైన పరిపాలనా సంస్కరణలు తెస్తాం. The real time administration will be seen from 15th August onwards అని నేను మనవి చేసుకుంటున్నాను.

స్థానిక సంస్థలకు కూడా కఠినమైన నిబంధనలు పెట్టాం. హరితహారం కార్యక్రమాన్ని తీసుకొచ్చి, ఈరోజు వారి గడ్డాలు పట్టుకున్నా కూడా చెట్లు పెంచే పరిస్థితి లేదు అధ్యక్షా. ఆ ప్రాధాన్యత నాకు తెలుసు కాబట్టి, నేను ముఖ్యమంత్రి అయిన తరువాత వారం రోజుల లోపల, మొట్టమొదట రెవ్యూ పెట్టుకున్నది హరితహారం నబ్బెక్టుపైనే. Improving green cover in the State. రాష్ట్రంలో పచ్చదనం పెరగాలని 4,000 నర్సరీలను ఏర్పాటు చేశాం. కోటాను కోట్ల మొక్కలను పెంచుతున్నాం. అందులో తమరు కూడా భాగస్వాములని తమకు తెలుసు. నర్సరీలలో మొక్కలను పెంచి, గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, వార్డులకు తీసుకువెళ్లి వారికిచ్చి, వారి గడ్డాలు పట్టుకున్నాం. అలా ఎందుకంటే నాటకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరి ఎవరు చేయాలి? ఏ రోజుకైనా మనం బాగుపడాలంటే మనమే చెట్లు పెంచాలి తప్ప, అమెరికా వాడు వచ్చి పెంచడు కదా? పొరుగు దేశం వాడు వచ్చి చెట్లు పెంచడు కదా? ఏ రోజుకైనా మనకు మనమే మేలుకోవాలి.

మనకు భయంకరమైన ఎండ వేడి రాకుండా ఉండాలన్నా, 2,3 డిగ్రీల వేడి తగ్గించాలకున్నా, మన భవిష్యత్తు తరాలు గొప్పగా బ్రతకాలన్నా, మనం పరిశుభ్రంగా ఉండాలన్నా అవసరమైన ఆక్సిజన్ కావాలి. ఆక్సిజన్ కొనుక్కుంటామా అధ్యక్షా? హైదరాబాద్‌లో ఆక్సిజన్ క్లబ్‌లు వస్తున్నాయి. ఇది మనకు సిగ్గు చేటు. నా చిన్నతనంలో బంజారాహిల్స్‌లో ఫ్యాన్‌లు ఉండేవి కాదు. అప్పుడు హైదరాబాద్‌లో అంత చల్లగా ఉండేది. ఎవరైన హైదరాబాద్‌కు

వచ్చి ఊరికి వెళితే తెల్లగా కనిపించేవారు. మన ఊర్లల్లో వీడికి గండిపేట నీళ్లు పడ్డాయని అనే వారు. అటువంటి హైదరాబాద్ ఈరోజు కాంక్రీట్ జంగల్ అయిపోయి, ఎయిర్ కండీషన్ లేకపోతే బ్రతక లేని పరిస్థితులు వచ్చాయి. హైదాబాద్‌లో ఆక్సిజన్ క్లబ్బులు రావడమనేది ఏ విధంగా సమంజసం అవుతుంది?

10.40 ఉ. ఈ విషయంలో గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మనం చేయవలసిన కర్తవ్యాన్ని వదిలి, నేల విడిచి సాము చేయడం మంచిది కాదు. అడవులను నష్టపోకుండ చూసుకోవాలి. అక్కడ నివసిస్తున్న గిరిజనులను రక్షించాలి. పోడు భూముల వ్యవహారాన్ని తేల్చాల్సిన అవసరం ఉంది. త్వరలో నేనే స్వయంగా అన్ని జిల్లా, డివిజన్లకు మొత్తం మంత్రి వర్గాన్ని, అధికార గణాన్ని, అటవి శాఖ అధికారులను, చీఫ్ సెక్రటరీ, రెవెన్యూ సెక్రటరీ అందరిని తీసుకెళ్లి ప్రజాదర్బార్‌లు పెట్టి ఇదే మీ పోడు భూమి అని చెప్పి వారికి పట్టా అందజేస్తాము. ఆ విధంగా దానికి ముగింపు పలుకుతాం. తదుపరి ఒక్క ఇంచు అటవీ భూమి కూడా ఆక్రమణ కానివ్వము.

పొరుగు రాష్ట్రాలనుంచి గొత్తికొయ్యవాళ్లు వచ్చి వారికి ఇష్టం వచ్చినట్లు చెట్లను నరికేస్తున్నారు. దానివల్ల గిరిజనులు నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి, దానిని కఠినంగా నియంత్రించాలంటే పోడు భూముల వ్యవహారాన్ని ముగింపు పలకాలి. దానిని ఆర్వోఎఫ్ఆర్, కేంద్ర చట్టాల ప్రకారం వారికి హక్కులు కల్పిస్తాం. ఎందుకంటే అక్కడి పేద గిరిజన రైతులకు రైతు బంధు, రైతు బీమా రావాలి. ప్రజలందరికి వస్తున్న విధంగా వారికి కూడా రావాలి. ఎందుకంటే వారు మన బిడ్డలే. కాబట్టి నేనే స్వయంగా సంబంధిత జిల్లా మంత్రులను, శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను, ఎంఎల్సీలను, స్థానిక స్వపరిపాలన ప్రజలందరిని విస్తృత స్థాయిలో సమావేశపరచి గోప్యంగా కాకుండా, ఏ తాలూకాకు సమస్య ఉంటే ఆ జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమక్షంలోనే సమస్యలను పరిష్కరిస్తాము.

అదేవిధంగా పట్టణాలలో, గ్రామాలలో పచ్చదనం పెరగాలి, పెరిగి తీరాలి. ఏవిధంగా పెరగదో మేము చూస్తాము. ఇంతకు ముందు రిక్వెస్ట్ చేశాము, బతిమిలాడాము. కానీ, ఇప్పుడు బతిమిలాడదలచుకోలేదు. రెగ్యులేట్ చేస్తాము. అందుకే ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించాలని పంచాయతీ రాజ్ చట్టంలో బలమైన చట్టాలు పెట్టాము. పంచాయతీ కార్యదర్శికి కూడా మొత్తం వేతనం కాకుండా మూడు సంవత్సరాలు కన్సాలిడేట్ పే ఇస్తున్నాము. నేలకు కేవలం 15,000/- రూపాయలు మాత్రమే ఇస్తున్నాము. మూడు సంవత్సరాలు క్రమం తప్పకుండా విధులు నిర్వర్తిస్తే సంబంధిత గ్రామంలో 85శాతం చెట్లు బ్రతికితే పర్మనెంట్ అవుతారు. లేకపోతే ఇంటికి వెళ్లిపోతారు. ఆ విధంగా చట్టాన్ని రూపొందించాము. Yes, if he wants permanent employment, మూడు సంవత్సరాలలో గ్రామంలో 85శాతం గ్రీన్ కవర్ రావాలి. ఒక్క అధికారిని మాత్రమే కాకుండా సంబంధిత గ్రామ సర్పంచ్‌ని కూడా దీనికి బాధ్యులను చేశాము. గ్రామాన్ని పరిశుద్ధంగా, పచ్చదనంగా ఉండేలా చూసుకునే బాధ్యత గ్రామ సర్పంచ్‌దే. అందుకోసం నేను నిర్మొహమాటంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. చెట్లను పెంచే విషయాన్ని విస్మరిస్తే సర్పంచ్ పదవి కూడా పోతుంది.

ప్రస్తుత పరిస్థితుల్లో అక్రమాలను అరికట్టాలంటే నిబంధనలు, ట్యాబ్లెట్‌తోనో, టానిక్‌తోనో నయం అయ్యే పరిస్థితిలేదు. దానికి కొంత సర్జరీ అవసరం ఉంది. అందువల్ల చట్టాలను కఠినంగా ప్రవేశపెడుతున్నాము. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పూర్తి అవగాహనతో, పూర్తి స్పష్టతతో, స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని స్పష్టమైన గమ్యాన్ని ఆశించి, ఆషామాషీగా కాకుండా ప్రతి వాక్యాన్ని నేనే రాయించి ఈ చట్టాన్ని ప్రవేశ పెడుతున్నాము. కాబట్టి ఆ బాధ్యతతోనే చెబుతున్నాను. ఎవరి బాధ్యతను వారు నిర్వర్తించకపోతే వారు విధుల నుండి తొలగించబడతారు.

Under the Chairmanship of the District Collector, ఒక గ్రీన్ కమిటీని ఏర్పాటు చేస్తాము. కలెక్టర్

గారి అధ్వర్యంలో జిల్లా డియఫ్‌వో మరియు మున్సిపల్ ఛైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనర్ పట్టణాల్లో, వార్డుల్లో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించి ఎన్ని మొక్కలు నాటాలనే విషయన్ని ఈ కమిటీ నిర్ణయిస్తుంది. ఉదాహరణకు తవురి నియోజకవర్గం బాన్సువాడ ఇరవై రెండవ వార్డులో ఎన్ని మొక్కలు పెట్టే అవకాశం ఉంది. ఎన్ని మొక్కలు పెరగాలి. పెట్టిన వాటిలో 85శాతం బతికించుకునే బాధ్యత సంబంధిత వార్డు కౌన్సిలర్‌దే.

రెండవది వార్డుల మీద జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో మున్సిపల్‌కమీషనర్‌గారు ఒకవార్డుకు లేదా రెండు వార్డులకు ఒక అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమిస్తారు. తదువరి వారు మొక్కలను నఫరా చేస్తారు. మున్సిపాలిటీలో ఎన్ని నర్సరీలు ఉండాలనే విషయాన్ని కూడా కమిటీ నిర్ణయిస్తుంది. నాటిన మొక్కలలో 85 శాతం మొక్కలు లేకపోతే మున్సిపల్ కౌన్సిలర్ పదవి, ఇన్‌చార్జ్ అధికారి యొక్క ఉద్యోగం పోతుంది. నస్పెన్షన్ కాదు, he will be removed from the service. That is what this Act says. అటువంటి కఠినమైన నిబంధనలు లేకపోతే పనులు జరిగే పరిస్థితి లేదు.

తెలంగాణ రాష్ట్రంలో 75 మంది ఐఎఫ్‌యస్ అధికారులు ఉన్నారు. అడవులు ఎందుకు తరిగిపోయాయి? గతంలో హైదరాబాద్ నుంచి మెదక్ వెళుతుంటే నర్సాపురం ప్రాంతంలో భయపడేంత అడవి ఉండేది. సినిమా షూటింగ్స్ జరిగేవి. అలాంటి అడవులు నేడు ఏమైపోయాయి. "వికారాబాద్ కా హవా ఎురీజోం కా దవా" అనేది భారతదేశమంతట ప్రసిద్ధి. మనం చూస్తుండగానే అడవులు అదృశ్యమయ్యాయి. కాబట్టి, తిరిగి అడవులు పునరుజ్జీవం పొందాలి. గ్రామాలు, పట్టణాలు పచ్చదనంతో కళకళలాడాలి. ఆ బాధ్యత మనందరి మీద ఉంది. మూడు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అద్భుతం జరుగుతుందని నేను అశిస్తున్నాను. అందుకోసమే ఈ కఠినతరమైన నిబంధనలు తెచ్చాము.

మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు కూడా ఈ చట్టానికి అతీతం కాదు. సంబంధిత ఛైర్‌పర్సన్ వార్డులో 85శాతం మొక్కలు లేకున్నా అతని పదవి కూడా తొలగించబడుతుంది. కాబట్టి, ఎవరికి వారు స్వయంగా ఎక్కడిక్కడ నా పట్టణం కోసం, నా నగరం కోసం, నా ప్రజల కోసం నేను పనిచేయాలనే స్ఫూర్తి రాకపోతే ఈ దేశం బాగుపడదు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నుంచి ఇప్పటి వరకు కొంత వరకు మా మున్సిపాలిటీలో కొంత ప్రయత్నం చేశాము. నా తర్వాత హరీష్‌రావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అతను కూడా కొంత ప్రయత్నం చేశారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే అక్కడ కొంతవరకైన మెరుగ్గా ఉంటుంది. ఆశించిన స్థాయిలో ఉండాలంటే ఈ మార్గం ఒక్కటే ఉంది. ఒక్క ముఖ్యమంత్రి పని చేస్తే, ఒక్క మున్సిపల్ మంత్రి పని చేస్తే, ఒక్క ఎమ్మెల్యే పని చేస్తే సాధ్యం కాదు. ఏ ఊరి సర్పంచ్ ఆ ఊళ్లో పనిచేయాలి, ఏ ఊరి సెక్రటరీ సంబంధిత ఊళ్లో పనిచేయాలి, ఏ వార్డు కౌన్సిలర్ ఆ వార్డులో పనిచేయాలి. ఈ విధంగా బహుముఖంగా పనిచేయాలి. ఏకముఖంగా ఒక వ్యక్తిపనిచేస్తే జరిగే పని కాదు. అందుకోసమే కఠినమైన నిబంధనలు ఉద్దేశపూర్వకంగానే పెట్టినాము. లక్ష్యం సాధించాలని పెట్టాము. దీనిలో చట్ట ప్రకారం ప్రతి వార్డులో 60 మందితో కూడిన వివిధ ప్రజా సంఘాల వారు ఉంటారు. అందులో Eminent Persons Committee, Youth Committee, Senior Citizens Committee, Women Committee పెట్టాము. చట్టం ప్రకారం ప్రతి నెల మూడవ వారంలో ఈ కమిటీల సమావేశం ప్రతి మున్సిపల్ వార్డులో ప్రజాదర్బార్‌లాగా జరుగుతాయి. దానికి కమిషనర్, ఛైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ విధిగా హాజరు కావాలి. బహిరంగంగా వార్డు ప్రజల యొక్క సమస్యల గురించి చర్చ జరగాలి.

ఇంకా కొన్ని అనుమతులు టీయస్ఐపాస్ తరహాలో ఉంటాయి. లేఅవుట్ పర్మిషన్లకు తిరిగే అవసరం లేదు. లేఅవుట్ అప్రూవల్స్ ఇచ్చే అధికారం మున్సిపాలిటీలకు లేదు. జిల్లా కలెక్టర్ ఇస్తారు. Town Planning Act, 1920 ను మనం ఇంకా అమలు చేస్తున్నాము. That is the reason why we are changing it. Definitely, we are improving the role of the District Collectors. We are empowering the District Collectors to have proper regulation.

10.50 ఉ. మాకు వేరే ఉద్దేశం లేదు. ఇప్పుడు జరుగుతున్న అక్రమాలు అరికట్టబడాలి. ల్యాండ్ మాఫియాలు ఇష్టమొచ్చినట్లు చేసే దందాలు మొత్తం పోవాలి. అక్రమ లేఅవుట్లు పోవాలి. లేఅవుట్‌లను తయారు చేసి ప్లాట్లను అమ్మేస్తారు. దీంట్లో గిఫ్ట్ డీడ్ అని పెడతారు, పబ్లిక్ ప్లేస్ అని పెడతారు, పార్క్ అంటారు, రోడ్డు అంటారు, కమ్యూనిటీ ప్లేస్ అంటారు, కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తి ఆ మొత్తాన్ని అమ్మేసినా అడిగే వాడు లేడు. ఈ చట్టం రాసేటపుడు మా బంధువు ఒకాయన వస్తే కూర్చోబెట్టిన సందర్భంలో సదరు చర్చ జరుగుతోంది. ఆయనకు కూకట్‌పల్లిలో ఒక నర్సింగ్ హోమ్ ఉంది. ఆయన ఏమన్నాడంటే, సార్ పర్మిషన్‌కి సంబంధించి ఇందులో ఏదో తప్పుంది, ఇదేమిటన్నాడు. 500 మీటర్లుంటే సెల్లార్‌కి పర్మిషన్ ఇవ్వరట. పాపం ఆయన పరేషాన్ అయిపోయి, ఏమి చేయాలని అడిగాడు. అదే సందర్భంలో అక్కడికి మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ కూడా వచ్చాడు. ఆయన ఏమన్నాడంటే .. ఏమీ ఫర్వాలేదు సార్, మీరు కట్టుకోండి, మళ్లీ బిఆర్‌యస్‌లో రెగ్యులరైజ్ చేసుకుందావని సలహా ఇచ్చాడు. ఏ అధికారైతే నియంత్రించాలో అతనే ఏం ఫర్వాలేదు కట్టుకోమని సలహా ఇచ్చారు. పరిస్థితి ఇలా ఉంటే ఇది ఎలా కంట్రోల్ కావాలి? What is the way out? ఇంకా కొంత మంది బుద్ధిమంతులు సెల్లార్లను మట్టితో నింపిన అనంతరం వారికి అధికారులు ఆక్యుపేషన్ సర్టిఫికేట్ ఇస్తారు. సర్టిఫికేట్ తీసుకున్న మరుసటిరోజే సెల్లార్లలోని మట్టిని తీసేసి అక్కడ షట్టర్స్ ఏర్పాటు చేసుకుంటారనే విషయం మన హైదరాబాదు ఎమ్మెల్యేలందరికీ తెలుసు. ఇది నిత్య కృత్యమై పోయింది. దీన్ని ఎలా ఆపాలి? ఎవరు ఆపాలి?

హెచ్‌ఎండిఏ అనుభవాలు చెబితే చాలా ఆశ్చర్యకరంగా ఉంటాయి. ఎన్నిసార్లు తిరిగినా పని కాకపోవడంతో కమిషనర్‌గారికి చెబితే పని తొందరగా అవుతుందనుకొని ఎంపీగారు కమిషనర్, హెచ్‌ఎండిఏ కార్యాలయాలనికి వెళ్లగా, కమిషనర్‌గారు సంబంధిత అధికారికి ఫోను చేసి, ఎంపీగారు వచ్చారు, కొంచెం తొందరగా పని చేసి పంపించండని చెప్పారు. కమిషనర్‌గారు చెప్పారు కదా అని సంబంధిత అధికారి దగ్గరికి ఎంపీగారు పోతే .. 'చాలా మంది కమిషనర్లు వస్తుంటారు, పోతుంటారు, మేమే ఇక్కడ పర్మనెంట్' అని ఆ అధికారి అన్నాడట. కాలమో, ఖర్మో అది జరిగింది, చివరికి ఆయన దయదలచాడు, ఈయన చేసేది ఈయన చేశాడు, ఆయన చేసేది ఆయన చేశాడు. పరిస్థితి ఇలా ఉంటే ఏమి చెప్పాలి, ఏమి చేయాలో చెప్పండి! ఆ అనుమతికి సంబంధించిన కాగితం అటెండర్‌గారికి ఇచ్చారు, అటెండర్ గారు ఆ కాగితాన్ని తెచ్చి పోస్టులో వేయాలని ఆయన కూడా డబ్బులు అడిగాడు. నీకెందుకు డబ్బులు ఇవ్వాలయ్యా, నీకు అధికారం లేదు, ఏమీ లేదనంటే .. సారూ, ఏ బాక్సులో వేయాలో ఆ బాక్సులో వేస్తేనే పోయే కాడికి పోతుంది, లేకపోతే ఎక్కడికి పోతుందో ఆ దేవుడికే ఎరుక అన్నాడట అటెండర్‌గారు. ఈ వాయిస్, అంత ధైర్యం వాళ్లకి ఎక్కడి నుంచి వస్తోంది? పరిపాలనలో ఒక మోనోటనీ వస్తోంది. ఇంతకు ముందు తమరికి మనవి చేసినట్లుగా .. Yes, there is an urgent need to reform the things. గతంలో బ్లండర్ మిస్టేక్ జరిగింది. ఎందుకు అనుమతులు ఇచ్చారో తెలియదు, వివిధ ప్రభుత్వ శాఖలలో చీల్చి చీల్చి మరీ యూనియన్లు పెట్టించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో వాళ్లకు ఒక సెపరేట్ యూనియన్ ఉంది. Even though, Stamps and Registration Department is part of Revenue Department, they were allowed to form a separate union. The Government employee means Government employee. ప్రభుత్వం administrative convenience కోసం విభాగాలను ఏర్పాటు చేస్తుంది. ఎవరిని ఎక్కడ పని చేయమంటే అక్కడ పని చేయాలి. కానీ మేము ఈ డిపార్టుమెంటు, ఆ డిపార్టుమెంటు అనే మోనోవలీ వచ్చేసింది. మేము మాత్రమే ఈ పని చేయగలం అన్న భావం ఉన్నప్పుడే ఈ సమస్య ఏర్పడుతుంది.

రోజూ పేపర్లలో చూస్తున్నాం, ఎవరికుంది పవర్? ముఖ్యమంత్రికి లేదు, చీఫ్ సెక్రటరీకి లేదు, సిసిఎల్‌ఏకి లేదు, రెవెన్యూ సెక్రటరీకి లేదు. కాని విఆర్ఓ తలచుకుంటే మీ భూమి నాకు రాసిస్తాడు, నా భూమి మీకు రాసిస్తాడు,

మహమూద్ అలీకి రాసిస్తాడు, మహమూద్ అలీ భూమి నాగేందర్‌కి రాసిస్తాడు. ఇది నిత్య కృత్యమైపోయింది. మూడెకరాలుంటే ఏడెకరాలు చేస్తారు, ఏడెకరాలుంటే ఎకరం చేస్తారు. ఇదేమి అన్యాయం? ప్రజలకు ఇవెక్కడి వేధింపులు? కొంతమంది అలాంటి అధికారులను ప్రోత్సహిస్తారు. రెవెన్యూ చట్టానికి సవరణలు చేసేటప్పుడు మేము చెప్పినట్లుగా రాయాలి, వారికి అనుకూలంగా ఉండాలని కోరుకుంటున్నారు. వారు చెప్పినట్లు రాస్తే ఇక శాసనసభ ఎందుకండీ? ఒకవేళ వారు చెప్పినట్టే చట్టం ఉంటే, ఇక మన శాసన సభ్యులెందుకు? శాసన సభ ఎందుకు? కుక్క తోకను ఊపుతుందా లేక తోక కుక్కను ఊపుతుందా? అర్థంకాని పరిస్థితి అయిపోయింది. కాబట్టి నిన్న తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసినట్లుగా, ఎట్టి పరిస్థితుల్లో వీటిని ఉపేక్షించదలచుకోలేదు. ఇకమీదట భయపడడం కుదరదు, ఈ మొహమాటాలు ఉండవు, ఎవరి కోసం, ఎందుకోసం మొహమాట పడడం? For the good of the people, this Government is prepared to go to any extent. పూర్తి స్థాయిలో ప్రజల మేలు కాంక్షించి, ప్రజల మీద జరుగుతున్న దోపిడీని నివారించడానికి, ప్రజల మీద జరుగుతున్న హరాస్‌మెంటును నివారించడానికి, ఈ మోనోపలి పోవడానికి ఈ ప్రభుత్వం నిజాయితీగా ప్రయత్నం చేస్తున్నది. ఈ బిల్లులో మున్సిపల్ సర్వీసెస్ కామన్ అనే నిబంధన పెట్టాం. ఇది వరకున్న సర్వీసు రూల్స్ ప్రకారం హెచ్‌ఎండిఏలో నియామకమైన ఉద్యోగి హెచ్‌ఎండిఏలోనే రిటైర్ అవుతాడు, అలాగే జిహెచ్‌ఎంసిలో నియామకమైన ఉద్యోగి జిహెచ్‌ఎంసిలోనే రిటైర్ అవుతాడు. సుల్తాన్ బజార్ నుంచి బేగం బజార్‌కి, బేగం బజార్ నుంచి సిద్ధంబర్ బజార్‌కి అలా కేవలం జిహెచ్‌ఎంసి పరిధిలోనే బదలీలవుతూ ఉంటారు. సదరు ఉద్యోగులను ఏమీ చేయలేని అసహాయ పరిస్థితి నెల కొన్నది. But, when this Act comes into force - ఏ ఉద్యోగినైనా, ఏ అధికారినైనా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. ఆదిలాబాదు నుంచి జిహెచ్‌ఎంసికి రావచ్చు, జిహెచ్‌ఎంసిలో పని చేసే ఉద్యోగి కాగజ్‌నగర్‌కి పోవడానికి వెసులుబాటు కల్పించే నియంత్రణ ప్రభుత్వానికి ఉంటుంది. The Director of Municipal Administration shall have that control. లేకపోతే నియంత్రణ జరగదు. ఈ మోనోపలి బ్రేక్ కావాలి. అవి మున్సిపాలిటీలు కావచ్చు, కార్పొరేషన్స్ కావచ్చు, కుడా, హెచ్‌ఎండిఏ లాంటి అర్బన్ లోకల్ బాడీస్ కావచ్చు, ఇలాంటి వాటన్నింటికీ సంబంధించిన సర్వీసు రూల్స్‌ను ఈ చట్టం ద్వారా ఏకీకృతం చేస్తున్నాం. Only to save the people from the harassment, ఎవరినైనా ఎక్కడికైనా బదిలీ చేయవచ్చు. ఈ పని మేము మాత్రమే చేయవలసివుంది అన్నప్పుడు కరప్షన్ చేయాలనే ఆలోచన, మోనోపలి, అహంకారం వస్తుంది. ప్రభుత్వ పరిపాలన నుంచి ఆ పద్ధతి పోవాలి. ఆల్టర్‌నేటివ్స్ ఉండాలి. We are exploring better methods of Governance. గత టెర్మ్‌లో సంక్షేమం, ఇరిగేషన్ ప్లానింగ్, కరెంటు బాధల నివారణ, మంచినీళ్ల బాధల నివారణపై ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. అవి సఫలీకృతం అయ్యాయి. భగవంతుని దయ వల్ల, సభ్యుల సహకారం, ప్రజల సహకారం వల్ల పనులన్నీ బాగా జరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కరెంటు బాధలు లేవు. ఈరోజు రాష్ట్రంలో బిందెల ప్రదర్శనలు బంద్ అయ్యాయి. 55 లక్షల ఇళ్లకు నల్లా ద్వారా నీటి సరఫరా జరుగుతోందని నేను గర్వంగా చెబుతున్నాను. ఏదో కొంత అరకొరగా అక్కడక్కడ పనులు మిగిలి ఉన్నవి కూడా చివరి దశలో ఉన్నాయి. మిషన్ భగీరథ పథకంలో భాగంగా నిర్మించే 3800 ట్యాంకులు చివరి దశలో ఉన్నాయి. అవి కూడా కంప్లీట్ అయితే అద్భుతం ఆవిష్కృతం అవుతుంది. 'Mission Bhagiratha' is a super hit programme. తాగునీటి బాధ పోయింది, కరెంటు బాధ పోయింది, సంక్షేమ కార్యక్రమాల అమలు వల్ల ప్రజలకు బాధలు లేవు. Vulnerability లేదు. భద్రత పూర్తిగా బతికి ఉంది. చాలా రంగాలలో చాలా మంచి మార్పులు జరిగాయి. ఇంకా జరగవలసిన అవసరం ఉంది. ఈ వేధింపులు, బాధలు ప్రజలకు ఉండకూడదు. సులభతరం కావాలి. క్లీన్ అడ్మినిస్ట్రేషన్ ఉండాలి. సులభంగా ఒక ఫ్లోలో పని జరిగే పరిస్థితి ఉండాలి. ఈ చట్టాలు కొంత మంది మిత్రులకు

నచ్చకపోవచ్చు. కానీ మేము దాన్ని పట్టించుకోదలచుకోలేదు. నిన్న మేము మీకు మనవి చేసినట్లుగా, ప్రజలే కేంద్ర బిందువుగా ఆలోచిస్తున్నాం. ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తున్నాం. ప్రజలు అవినీతి బారిన పడకూడదని ఆలోచిస్తున్నాం. ఆ విధంగా రాజీ లేకుండా పురోగమిస్తాం. యాక్ట్ – 1920 ఉంది, యాక్ట్ -1965 ఉంది, చాలా చాలా చట్టాలున్నాయి. కానీ ప్రజలకు వాటి వల్ల ప్రయోజనం చేకూరలేదు కాబట్టి ఈ కొత్త చట్టం తీసుకొస్తున్నాం. పాలనలో సాంకేతిక విజ్ఞానం ఎక్కువగా వాడడం, నిర్ణీత సమయంలో పని చేసే విధంగా విధానాలు పెట్టుకోవడం, సెల్ఫ్‌డిక్లరేషన్‌లో అవాస్తవాలు చెప్పిన వారికి భారీ జరిమానా విధించడం జరుగుతుంది.

అధ్యక్షా, ఇంకొక మంచి మార్పు మేము తెచ్చాం. ఏమి జరిగినా శాసన సభ ద్వారానే సవరణలు జరగాలి. ప్రభుత్వంలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ద్వారా జరగడానికి వీలు లేదు. ఒక మున్సిపల్ వార్డు పెంచినా, ఇంకొకటి చేసినా అది కచ్చితంగా శాసన సభలోనే జరగాలనే నిబంధన తెచ్చాం. ఎందుకంటే ఇక్కడ threadbare చర్చ జరుగుతుంది. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో ఫలానా దాని గురించి ఇక్కడ మాట్లాడుతాం, ఆ సందర్భం వచ్చినపుడు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే ఇక్కడ ఉంటారు, ఏదైనా ఉంటే something is going wrong అని ఇక్కడే ప్రొటెస్ట్ చేస్తారు, ప్రభుత్వానికి తెలియజేస్తారు శాసనసభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుంది కాబట్టి చట్టంలో మార్పులు జరిగినా, మున్సిపాలిటీ వరిధిలో మార్పులు జరిగినా, వార్డుల సంఖ్యలో మార్పులు జరిగినా, శాసన సభలోనే జరగాలనే ఒక మంచి నిబంధన తెచ్చాం. ఇది తప్పకుండా ప్రజలకు లాభం చేకూరుస్తుంది.

అధ్యక్షా, ముగించే ముందు మరొక రెండు మాటలు చెప్పి ముగిస్తాను. Sir, Telangana is rapidly growing State. ఆల్‌మోస్ట్ మనం 50శాతం అర్బనైజేషన్ దిశగా ఉన్నాం. ఇది మంచి ప్రోగ్రెసివ్ స్టెప్. అలాంటప్పుడు అర్బన్ పాలసీ మీద, అర్బన్ వ్యవహారాల మీద, అర్బన్ ఏరియాస్‌కి సంబంధించినటువంటి సమస్యల మీద సమగ్ర దృక్పథం మన రాష్ట్రం కలిగి ఉండాలి. మన యంత్రాంగం కానీ, ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కానీ ఒక సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. ఏదో అలవోకగా ఇలా కౌన్సిలర్ అయిపోయి, ఇలా కార్పోరేటర్ అయిపోయి, అలా ఛైర్మన్ అయిపోతే కుదరదు. ఆ ఫ్రేమ్‌లోకి రాదలచుకున్నపుడు కచ్చితంగా నూటికి నూరు శాతం పర్‌ఫెక్ట్‌గా, విధిగా ట్రెయినింగ్ కావాలి. అర్బన్ వ్యవహారాలకు సంబంధించి ఏదో నామమాత్రంగా జిహెచ్‌ఎంసి అధ్వర్యంలో ఒక ట్రెయినింగ్ సెంటర్ ఉంది, అది వానకాలం బడిలాగా ఉంది. ఒక మంచి అర్బన్ పాలసీ సెంటర్ మన రాష్ట్రంలో లేదు.

11.00 ఉ. కాబట్టి వంద శాతం సెంటర్ ఫర్ అర్బన్ ఎక్సలెన్స్‌ను అమలులోకి తేవాలని నిర్ణయించాము. గత ప్రభుత్వం ఈ విధానాన్ని అమలులోకి తేవాలని ప్రయత్నం చేసినప్పటికీ ఎందుకో అమలులోకి తేలేకపోయింది. నుమూరు ఇరవై, ఇరవై అయిదు ఎకరాల స్థలంలో సెంటర్ ఫర్ అర్బన్ ఎక్సలెన్స్ అనే దానిమీద ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తున్నాము. అందులో ఎన్నుకోబడే ప్రతినిధులు అంటే మేయర్ కావచ్చు, కౌన్సిలర్ కావచ్చు, ఛైర్ పర్సన్ కావచ్చు, కార్పోరేటర్ కావచ్చు కచ్చితంగా సెంటర్ ఫర్ అర్బన్ ఎక్సలెన్స్‌లో శిక్షణ పొందాలి. మునిసిపల్ అధికారులకు కూడా రెగ్యులర్ ఇంటరాక్టివ్ సెషన్స్, రెగ్యులర్ డిస్‌కోర్సెస్ ఉండాలి. ఎందుకంటే యాభై శాతం జనాభా పట్టణీకరణ చెందుతున్న తరుణంలో యాభై శాతం రాష్ట్రమే పట్టణాలుగా ఉండే పరిస్థితులలో ఈ అర్బన్ సంబంధిత సమస్యల మీద ఎప్పటికప్పుడు పునశ్చరణ జరిగితే తప్ప మనకు అవగాహన రాదు. వాస్తవానికి మునిసిపల్ ఎన్నికలు ముందు జరగాల్సి ఉన్నప్పటికీ కొత్త చట్టం పాస్ చేసుకున్న తరువాతనే ఎన్నికలు జరగాలని నేనే ఇన్‌సిస్ట్ చేశాను.

మునిసిపాలిటీలలో వివిధ స్థానాలకు పోటీ చేసే ప్రతి ఒక్కరూ ఈ చట్టాన్ని తప్పనిసరిగా చదువుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ కొత్త చట్టం గురించి వారికి పూర్తి అవగాహన ఉండాలి. ఈ కొత్త చట్టం నిబంధనలకు

ఇష్టం ఉంటేనే సభ్యులు ఎన్నికలలో పోటీ చేయాలి లేదంటే లేదు తప్ప ఇందులో ఎవరినీ బలవంతపెట్టేది లేదు. కానీ పోటీ చేస్తామనుకునే ప్రతి ఒక్కరూ ఈ చట్టాన్ని పూర్తిగా చదువుకొని రావాలి తప్ప తరువాత బాధ పడితే లాభం ఉండదు. ఆ స్ఫూర్తి పొందడం కోసం తప్పనిసరిగా కొత్త చట్టాన్ని చదువుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా ప్రతినిధులకు జవాబుదారీ తనం రావాలి. ఇందులో కమీషనర్ బాధ్యతలు కమీషనర్‌కు ఉంటాయి, బాడీకి ఉండే బాధ్యతలు బాడీకి ఉంటాయి. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు పెంచడంతో బాటు నియంత్రణ కూడా పెంచాం. పాత చట్టం ప్రకారం కలెక్టర్లకు అధికారాలు ఉన్నప్పటికీ అవి సరిగా లేవు. ఇప్పుడు కూడా సర్పంచ్‌ను విధుల నుంచి తొలగించే బాధ్యత కలెక్టర్‌కే ఉంది. ఉదాహరణకు ఒక కలెక్టర్ ఒక సర్పంచ్‌ను ఉదయం పది గంటలకు సస్పెండ్ చేస్తే ఆ సర్పంచ్ పదకొండు గంటలకు ఎమ్మెల్యే గారి ఇంటికి వెళతాడు, పన్నెండు గంటలకు ఆ ఎమ్మెల్యే గారు మంత్రి గారి ఇంటికి వెళ్లి ఒంటి గంటవరకు ఆ సర్పంచ్ "స్టే" ఆర్డర్ తెచ్చుకొని కలెక్టర్ ముందు కాలర్ ఎగరేసుకొని కూర్చుంటాడు. పంచాయతీరాజ్ మంత్రిగా తమరు కూడా స్టేలు ఇచ్చారు (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారిని ఉద్దేశించి). అందుకే ఈ కొత్త చట్టంలో మంత్రి గారికి అ "స్టే" ఆర్డర్ ఇచ్చే అధికారాలను తీసివేయడం జరిగింది. ఈ విధంగా చేయడం వలన ఎమ్మెల్యేలకు కూడా హరాస్‌మెంట్ తగ్గడమే కాకుండా సర్పంచులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పే ఆస్కారముంటుంది. ఉదాహరణకు ఏ తల్లి అయినా తన పిల్లలను చాలా గారాబం, అనురాగం, ప్రేమతో పెంచుతుంది. పిల్లలు తినకపోతే తల్లి గారాబంతో ఇంకా ఒక ముద్ద తినమని బ్రతిమిలాడి, చందమామను చూపించి కడుపునిండా తినిపిస్తుంది. కానీ అదే తల్లి పిల్లవాడు ఎక్కువ చికాకు చేస్తే చెంపమీద చటుక్కున కొడుతుంది. ఆ పిల్లాడికి దెబ్బ తగలాలని కొట్టదు కానీ ఆ పిల్లాడు నియంత్రణలో, పద్ధతిగా ఉండాలని మాత్రమే కొడుతుంది తప్ప శిక్షించాలని ఏ తల్లి కూడా కొట్టదు. ప్రభుత్వం కూడా అదే మాదిరిగా ఒక ఫ్రేమ్ వర్క్‌లో, ఒక నియంత్రణలో వారి వారి డ్యూటీ ప్రకారం దేని కోసమైతే గెలువబడ్డామో దాని కోసం పని చేయాలి. అధికారులు కూడా దేని కోసం నియమింపబడ్డారో ఆ విధులు సక్రమంగా నిర్వహించాలి లేదంటే అలాంటి వారు జీతం తీసుకునే అధికారం ఉండకపోవడంతోబాటు సర్వీసులో కొనసాగేహక్కు కూడా లేదనే సోయి ఉండాలి కాబట్టి ఈ పద్ధతిని పెడుతున్నాము. గతంలో మాదిరిగా సర్పంచ్‌లు సస్పెండ్ అయితే మంత్రిగారి దగ్గర "స్టే" ఆర్డర్ తెచ్చుకునే అధికారం ఈ కొత్త చట్టంలో లేదు.

గ్రామాలలో నిరుపేదలు మరణిస్తే వారికి ఎక్కడ దహన సంస్కారాలు నిర్వహించాలో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. భూమి లేని నిరుపేదలు చాలా మంది ఉంటారు. కాబట్టి గ్రామాలలో గానీ పట్టణాలలో గానీ అవసరమైన మేరకు వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసే బాధ్యతను కూడా గ్రామ పంచాయతీలకే పెడుతున్నాం. సర్పంచ్‌ను పిలిచి మీ గ్రామంలో వైకుంఠ ధామం ఏర్పాటు చేసుకోమని చెబితే, సార్ మాకు జాగా లేదని చెబుతాడు. అందువల్ల ఈ కొత్త చట్టంలో నిబంధనలను సడలించి ఏ గ్రామంలోనైనా స్మశానవాటిక ఏర్పాటు చేయడానికి పావు ఎకరమో, అర ఎకరమో స్థలం కావాల్సి ఉంటుంది. స్థలం లేదని చెప్పి తప్పించుకోవడానికి వీలు లేదు. గ్రామ పంచాయతీ నిధుల నుంచే నేరుగా కొనుగోలు చేసుకోవచ్చు. ఇదే మాదిరిగా మునిసిపాలిటీలలో కూడా కొనుగోలు చేసుకునే అధికారాలు ఇస్తాము.

మనం హైదరాబాదు నగరంలో నివశిస్తున్నాం, హైదరాబాదు నగర జనాభా కోటి దాటుతున్నది. హైదరాబాదు నగరానికి వచ్చిపోయే విమానాల సంఖ్యనే 500 దాటిపోయింది. స్కై చెఫ్ అంటే విమానాలలో వెళ్లే ప్రయాణికులకు సరఫరా చేసే స్నాక్స్ మరియు డిన్నర్‌కు సంబంధించి Hyderabad Sky Chef has become a very big chef now. ఇటువంటి హైదరాబాదు నగరంలో ప్రజల అవసరాల కోసం వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లు లక్ష జనాభాకు ఒకటి పెట్టుకున్నా కనీసం వంద మార్కెట్లు ఉండాలి. కానీ ఆ

విధంగా లేకుండా కేవలం అయిదో, ఆరో మార్కెట్లు మాత్రమే అధికారికంగా ఉన్నాయి.

హైదరాబాదు నగరంతోబాటు రాష్ట్రంలో వివిధ నగరాలు ఉన్నాయి. వివాహాది శుభకార్యాలకు సంబంధించి లక్షలాది మంది మహిళలు పర్చేజింగ్స్ కోసం బజారుకు వస్తారు. ఏ పట్టణంలో కూడా పబ్లిక్ టాయిలెట్స్ లేవు. హైదరాబాదు నగరంలో కూడా పబ్లిక్‌కు సరిపడినన్ని పబ్లిక్ టాయిలెట్స్ లేవు. గత టర్మ్‌లో నేను అధికారులను పిలిచి ముందు ప్రభుత్వ కార్యాలయాల దగ్గరనైనా జాగా తీసుకొని టాయిలెట్ల నిర్మాణం చేయించమని ఆదేశించాను. ఇది చాలా ప్రధానమైనది అంశం. హైదరాబాదు నగరానికి మహిళలు షాపింగ్ కోమో లేదంటే ఇతర పని మీదనో వచ్చినప్పుడు నేచర్‌కాల్‌కి వెళ్లాలంటే ఎక్కడికి వెళతారు. పబ్లిక్ టాయిలెట్ల వసతి లేకపోతే మహిళలు చాలా ఇబ్బంది పడతారు. పురుషులంటే ఏ సందులోకో, గొందులోకో వెళతారు కానీ మహిళలకు ఆ అవకాశం కూడా ఉండదు. ఈ విషయాన్ని ఊహించుకుంటేనే చాలా భయంకరంగా ఉంటుంది కానీ ఇంత కాలం నిర్లక్ష్యం చేయడం జరిగింది. కాబట్టి కనీసం ఇప్పటికైనా కచ్చితంగా ఒక పట్టణంలో ఎన్ని పబ్లిక్ టాయిలెట్లు ఉండాలి అనేది కమిటీ నిర్ణయించి ఆ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి టాప్ ప్రియారిటీ ఇవ్వాలనే నిబంధనను చట్టంలో కఠినంగా పెట్టాం. స్లాటర్ హౌస్‌లు నియంత్రణలో ఉండకుండా అన్ సైంటిఫిక్‌గా ఉండి దుర్వాసన వస్తాయి. ఎక్కడ పడితే అక్కడ ట్యానింగ్ ఇండస్ట్రీలు ఉంటాయి. హైదరాబాదు నగరంలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో కలుషిత నీరు తాగి ఒకే రోజు ఏడు మంది చనిపోతే మనందరం కూడా చాలా బాధ పడ్డాము. ఇలాంటి వాటన్నింటి మీద ఎలాంటి నియంత్రణ లేకపోగా కనీసం పట్టించుకునే వాడు లేడు. కాబట్టి కచ్చితమైన నియంత్రణ ఉండాలని చట్టంలో నిబంధనలు పెట్టాము. కేవలం పౌర సదుపాయాల కోసమే పెట్టడం జరిగింది. ఇలాంటివన్నీ కరెక్ట్ కావాలనే ఉద్దేశంతోనే కలెక్టర్‌కు అధికారాలు కల్పించాము. మునిసిపల్ శాఖ మంత్రిగారు ఇక్కడి నుంచి పర్యవేక్షణ చేయడానికి సాధ్యం కాదు. Practical experience says that it is impossible. కచ్చితంగా ఏ జిల్లాకు ఆ జిల్లా చొప్పున అంటే ఒక్కొక్క కలెక్టర్ గారికి రెండు లేదా మూడు మునిసిపాలిటీలే ఉంటున్నందున అవి అమలు చేయాలి.

11.10 ఉ. అధ్యక్షా, నా చివరి పాయింట్ ఏమిటంటే, డబ్బులు ఖర్చు పెడతాము, అవి కేంద్ర ప్రభుత్వ నిధులు కావచ్చు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కావచ్చు, స్థానిక సంస్థల నిధులు కావచ్చు, they are collected from the people. నిధులు గాలిలోంచి రావు. వివిధ రూపాల్లో ప్రజల నుండి కలెక్ట్ చేసిన సొమ్ము. ధర్మకర్తలుగా ఈ ఎలెక్టెడ్ బాడీస్ ఉన్నందున ప్రజల సంక్షేమానికి, ప్రజల అభివృద్ధికి, ప్రజల అవసరాలకు ఖర్చు పెట్టాలి. కానీ, ఇప్పుడు నియంత్రణ లేదు, పద్ధతి లేదు. మున్సిపల్ బడ్జెట్ మేకింగ్‌లో కూడా నియంత్రణ లేదు, పేర్లు పెట్టడానికి కూడా ఒక నిర్ణయం లేదు. గౌరవ పార్లమెంట్ సభ్యులకు కూడా రూ.5కోట్లు ఎంపీ లాడ్స్ ఉంటే, వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఆ నిధులను ఖర్చు చేస్తారు. గౌరవ శాసనసభ్యులకు సిడిఎఫ్ కింద రూ.3కోట్లు కేటాయిస్తున్నారు. ఈ సంవత్సరం ఇంకా కేటాయించలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారో లేదో చూడాలి.

(ఈ దశలో గౌరవ సభ్యుల నవ్వులు)

అది ఎమ్మెల్యేల దయా, దాక్షిణ్యం. ఎంపి గారిది ఒక దయ, ఎమ్మెల్యే గారిది ఇంకోటి. ఇక జెడ్‌పిటిసి మెంబర్స్ ఉంటారు. జిల్లా పరిషత్‌కు వంద రూపాయలు వచ్చినాయంటే ఎంత ఇవ్వాలి, కులం, మతం లేదు, పార్టీలు కూడా లేవు. జెడ్‌పిటిసి వారీగా పంపిణీలో వంద వస్తే వంద, బొంద వస్తే బొంద. జిల్లాలో అతి ప్రాధాన్యత కలిగిన అంశం ఏమిటి, అత్యవసరమైన అంశం ఏమిటి, ఏదైనా ఆదివాసి తండాలో సమస్య ఉందా, ఒక దళిత బస్తీలో సమస్య ఉందా, ఏదైనా కుగ్రామంలో సమస్య ఉందా. కొన్ని గ్రామాలకు సంబంధించి వార్తా పత్రికల్లో ఫోటోలు వస్తే, వాటిని చూసి మనం సిగ్గు పడుతూ ఉంటాం. ఆడపిల్లలు ఇరులు పైకెత్తుకొని వొరైలు, వాగులు దాటుతుంటారు. శవాలను కాలపెట్టడానికి

జాగలు లేకమోసుకపోయేవారిని చూపెడుతుంటారు. అవన్నీ చూసి మనందరం ప్రేక్షక పాత్ర వహిస్తున్నాం. I am sorry; it should not be the case. మున్సిపాలిటీల్లో చూసుకుంటే వారు నిధులు దేనికి ఖర్చు పెడుతుంటారో వాటికి లెక్క పత్రం లేదు. ప్రతి కౌన్సిలర్, వార్డు మెంబర్ సమానంగా పంచుకుంటారు. అధ్యక్షా, fortunately తమరు గౌరవ సభాపతిగా ఉన్నారు. తమరు ఏదైనా పని అడిగితే ప్రభుత్వంలో ఎవరున్నా సరే టాప్ ప్రయారిటీలో చేసి పెడుతారు. డిఫినెట్‌గా మీ పట్టణంలో, మీ ఇల్లున్న వార్డులో పని చేసిపెడుతారు తప్ప పని కాకపోయే సమస్యే ఉండదు. మళ్లీ అదే వార్డు మీద మళ్లా డబ్బులు పెట్టాలా అధ్యక్షా. ఒక మున్సిపల్ చైర్ పర్సన్ వార్డు ఉంటే కచ్చితంగా అది అభివృద్ధి చెందుతుంది. మళ్లీ అదే వార్డు మీద డబ్బులు ఖర్చు పెట్టాలా?

కాబట్టి, పట్టణానికి సంబంధించి మున్సిపల్ బడ్జెట్ మేకింగ్‌లో కూడా నిబంధనలు పెట్టినాము. కచ్చితంగా 10% of the budget should go for the green expenditure. పట్టణంలో గ్రీన్ కవర్ పెంచడానికి ప్రతి యుఎల్‌బిలో 10 శాతం బడ్జెట్ పక్కకు జరపాల్సిందే. మన శాసనసభలో ఏ విధమైన నిబంధనలుంటాయో, రాష్ట్ర ప్రభుత్వానికి ఏవిధమైన నిబంధనలుంటాయో అందులో ఒకటి ఛార్జ్‌డ్ అకౌంట్ అనేది ఉంటుంది. మనకు ఇష్టం ఉన్నా, లేకపోయినా దానికి ఆటోమేటిక్‌గా నిధులు పోతాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉంటుంది. ఉదాహరణకు Expenditure on Raj Bhavan, Expenditure on Assembly, Expenditure to Cabinet ఇటువంటి వన్నీ ఛార్జ్‌డ్ అకౌంట్‌లోకి పోతాయి. అలాగే మనం చెల్లించాల్సిన అప్పులు ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా, లేకపోయినా చెల్లించాల్సిందే, it is a continuous process. కాబట్టి, కచ్చితంగా అటువంటి వాటికి నిధులు కేటాయించాల్సిందే. అవన్నీ పోయిన తరువాతనే మిగిలిన డబ్బులు మనం అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించుకుంటాం. అలా ఛార్జ్‌డ్ మనీ ఉంటుంది. ఛార్జ్‌డ్ అకౌంట్, అంటే ఆటోమేటిక్‌గా పోయే డబ్బులు ఉంటాయి. ఆ ఛార్జ్‌డ్ అకౌంట్ అట్లా ఉండగా దానిని వదిలిపెట్టి నిర్లక్ష్యం వహించి వేరే చేస్తుంటారు.

అధ్యక్షా, no Municipality is paying its power bills. మరి ఎలా? మన విద్యుత్ శాఖ ఎలా నడవాలి? అందులో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు ఎలా చెల్లించాలి? విద్యుత్ ఎలా కొనుగోలు చేయాలి? No Grama Panchayat is paying its power bills. జెన్‌కో, ట్రాన్స్‌కో అధికారులను పిలిచి వారితో ఎప్పుడు మీటింగ్ పెట్టినా, సార్ మాకు మూడు వేల కోట్ల రూపాయలు బకాయిలు వివిధ ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు చెల్లించవలసి ఉన్నాయని చెబుతున్నారు. Even the Government Departments are not paying. I am sorry to say that certain District Collectorates, Certain HOD Offices are also not paying - అందుకోసం ఈ నియంత్రణను ఇంత కఠినంగా తెస్తున్నాము. వాటర్ బిల్లు కచ్చితంగా ఏ నెలకానెల కట్టి తీరాలి. కట్టకపోతే 100 శాతం కమీషనర్ ఉద్యోగం గోవిందా. Debt services, ఎక్కడైనా మున్సిపాలిటీలు అప్పులు కలిగి ఉంటే ఆ అప్పు కట్టి తీరాలి. అప్పులు లేని కాడ లేవు. కట్టాల్సి ఉన్న దగ్గర కట్టకుండా అవి accumulate అయి, interests పెరిగి తడిసి మోపెడై, మున్సిపాలిటీలు భరించలేని పరిస్థితులు రాకూడదు. కాబట్టి, Charged money will be decided. అందుకే మున్సిపాలిటీ బడ్జెట్ మేకింగ్‌లో కలెక్టర్ పాత్ర పెట్టినాము. కలెక్టర్ అక్కడ ఉండాలి. ఆ బడ్జెట్ రూపకల్పనలో కలెక్టర్ పాత్ర వహించాలి. He should report to the Government and the Director of Municipal Administration. గవర్నమెంట్, డిఎంఏ డైరెక్ట్‌గా ఇన్ని మున్సిపాలిటీలు చూడలేరు కాబట్టి, ఏ జిల్లాకు ఆ జిల్లాలో ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్నటువంటి ప్రభుత్వం ఆధారపడేటువంటి కలెక్టర్‌ను దీనిలో పెట్టాం. మాకు వేరే ఉద్దేశం లేదు. మున్సిపాలిటీల అధికారాలను హరించే ఉద్దేశం లేదు, వారి అధికారాలను పెంచే ఉద్దేశం చేస్తున్నాము. కలెక్టర్స్ వెళ్లి వారి కెపాసిటీని బిల్డప్ చేస్తారు తప్ప, వారిమీద పెత్తనం చేయరు. They will be guided properly by the District Collectors. అందుకోసమే కలెక్టర్ రోల్ పెట్టాను. జిల్లాలో అత్యవసరంగా

అందుబాటులో ఉండే వ్యక్తి సంబంధిత జిల్లా కలెక్టర్, అందుకోసమే జిల్లా ప్రత్యక్ష పర్యవేక్షణ కొరకు జిల్లా కలెక్టర్‌ను పెట్టడం జరిగింది.

బడ్జెట్ నియంత్రణ, ఛార్జ్‌డ్ అకౌంట్ ఉంటుంది. అధ్యక్షా ఈ పాలసీలో ప్రతి సెంటెన్స్‌లో నేనున్నాను. I have participated in the discussion, haphazardగా కాకుండా నెలల తరబడి, Director Municipal Administrationనే కాకుండా మన ప్రభుత్వ కార్యదర్శులు, ఫైనాన్స్ సెక్రటరీ గారు, చీఫ్ సెక్రటరీ గారు, ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ గారు మీగతా అధికారులందరం కూర్చొని ఆలోచన చేసి రాజ్యాంగస్ఫూర్తి దెబ్బతినకుండా, ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా పెట్టినాము. కొత్త డోర్ నెంబర్స్ కూడా ఇవ్వబోతున్నాము. ఆ నెంబర్ ప్లేట్స్ కూడా మనవాళ్లు తెప్పించారు. ఇప్పుడంతా అత్తా, పత్తా లేకుండా ఉంది. New door numbers will be given to each and every house in the state of Telangana. ఒకనిర్ణీతపద్ధతిలో ఇస్తాం. అందులో క్యూఆర్ కోడ్ కూడా ఉంటుంది. దానిని ఎలక్ట్రానికల్‌గా మానిటరింగ్ చేయడం జరుగుతుంది. చాలా విషయాలు అందులో పొందుపరచబడతాయి. అది వారికే లాభం జరుగుతుంది. కాబట్టి, ఈ అపరిచితులు, ఎటువడితే, అటు వచ్చే వారిని పట్టుకోవడంలో, పరిశోధనల్లో, నేరాలను బాగా అరికట్టడానికి ఉపయోగపడుతుంది.

మున్సిపాలిటీల నుండి రావాల్సిన birth certificate, death certificate, change of land use certificates వీటన్నింటిని కూడా నిర్ణీత సమయంలో, ఇంత కాలవ్యవధిలో ఇచ్చి తీరాలి అనే నిబంధన కూడా పెడుతున్నాం. అట్లా ఇవ్వకపోతే వారి ఉద్యోగం కూడా పోతుంది. అధ్యక్షా, నసెస్సిటన్ బిజినెస్ లేదు, straight away removal. నేను ఇంత గట్టిగా ఎందుకు చెబుతున్నానంటే, ఈ చట్టం మున్సిపల్ ఉద్యోగులందరు కూడా చదవాలి, మున్సిపాలిటీలో పోటీ చేసే వారంతా కూడా చదవాలి. ఈ చట్టం మేరకే మనం ప్రవర్తించాలనే సోయి కలిగి ఉండాలి. ఇది ప్రజలకు మేలు జరగాలనే సదుద్దేశంతో చేశాము తప్ప, ఎవరినో ఇబ్బంది పెట్టడానికి కాదు. ఇది ఇబ్బంది కాదు, ఇంకోటి కాదు. ఎవరి డ్యూటీ వారు నిర్వహించాలి. ఎవరి బాధ్యత వారు స్వీకరించాలి. దానికోసమే మనం ఎలెక్ట్ అవుతున్నాము. అధ్యక్షా, బేసిక్‌గా మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే అవసరం లేకుండా భవన నిర్మాణ అనుమతులు పొందడానికి గానీ, ఇతర సర్టిఫికెట్స్ పొందడానికి గానీ అన్నీ కూడా కంప్లీట్‌గా జరగడం కోసమే ఈ చట్టాన్ని తెస్తున్నాము. "Deemed" provision కూడా పెట్టాము. వదిహేను రోజుల్లో ఇవ్వాలంటే ఇవ్వాలి, ఇవ్వకపోతే ఇచ్చినట్లుగా భావించవచ్చు, నిర్మాణాలు చేపట్టుకోవచ్చు. ఇంతకుముందు గిఫ్ట్స్ చేయడానికి కూడా పెట్టినారు. లేఅవుట్స్‌లో, ఒకసారి లేఅవుట్స్ అప్రూవ్ అయితే అందులో కామన్ స్పేసెస్ ఏవైతే చూపెట్టినారో, రోడ్లు ఏవైతే చూపెట్టినారో, పార్క్స్ ఏవైతే చూపెట్టినారో వాటన్నింటిని కూడా వెంటనే మున్సిపాలిటీస్‌కి రిజిస్ట్రేషన్ చేయాలి, not Gift Deed. లేఅవుట్ ఎవరైతే చేశారో ఆ లేఅవుట్ చేసిన కంపెనీ కావచ్చు, వ్యక్తి కావచ్చు, they have to do registration. అమ్మకం చేయకుండా అక్రమాలకు పాల్పడకుండా వాటన్నింటినీ కూడా ఇమీడియెట్‌గా మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసిన తరువాతనే, అతను అమ్మకం గానీ ఇంకోటి గానీ చేయాలి. అప్పటివరకు అతనికి అమ్మే అనుమతి కూడా ఇవ్వరు. ఫైనల్ లేఅవుట్ అప్రూవల్ అనేది అప్పుడే ఇస్తారు. వాటన్నింటిని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసిన తరువాత వాటిన్నింటికీ కూడా మున్సిపాలిటీయే ఓనర్ అవుతుంది. ఆ తరువాతనే ఆయనకు ఫైనల్ అప్రూవల్ ఇస్తారు. ఆవిధంగానే ముందుకు పోవాలి.

ఈవిధంగా మిగతా విషయాలు కూడా ఉన్నాయి. గౌరవ సభ్యులకు నిన్ననే బిల్లు ఇచ్చాము. వారు బిల్లును చదివారని నేను అనుకుంటున్నాను. హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాల్లో, ఇతర పట్టణాల మీద ఒత్తిడి పెరుగుతోంది. ఇటువంటి పట్టణాల్లో ఎదురవుతున్న ఇరకాట పరిస్థితి నుండి ease out కావాలంటే, satellite townships రావాలి. Counter Magnets రావాలి. అట్లాంటి Counter Magnets, satellite townships రావాలంటే, అటువంటి

వాటిని కొద్దిగా ఎంకరేజ్ చేయాలని అనుకున్నాం, వాటికి కొద్దిగా ఇన్‌సెంటీవ్స్ కూడా ఇవ్వాలని అనుకున్నాం. Municipal Secretary and Director of Municipal Administration are coming forward, త్వరలోనే ఆ ఇన్‌సెంటీవ్స్‌ని ప్రకటిస్తాం. గేటెడ్ టౌన్‌షిప్స్ లాగా శాటిలైట్ టౌన్‌షిప్స్ గనుక కడితే వట్టణాల మీద ఒత్తిడి తగ్గుతుందని ఆలోచిస్తున్నాం. కాబట్టి, అటువంటిది ప్రోత్సహించాలని ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది.

అదేవిధంగా కొన్ని కొత్త మున్సిపల్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేస్తున్నాము. బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, బోడుప్పల్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట్, మీర్‌పేట్ జిల్లెలగూడను, మీర్‌పేట్ మున్సిపాలిటీలను మున్సిపల్ కార్పొరేషన్లుగా ఈ చట్టం ద్వారానే ఏర్పాటు చేస్తున్నాము.

11.20 ఉ. దీని వలన GHMC, HMDA వంటి కార్పొరేషన్ల మధ్య సమన్వయం, సామరస్యం పెరిగి, మంచి ఫలితాలు రాబట్టుకోవచ్చు. అవి కూడా సమాంతరంగా పని చేస్తాయని చెప్పి, అక్కడి స్థానిక శాసన సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు చేసిన రెకమండేషన్స్ మేరకు ఈ చట్టం చేయడం జరిగింది. వెరసి రాష్ట్రంలో 128 మున్సిపాలిటీలు ఉంటాయి. రెండే కేటగిరీలు ఉంటాయి. ఒకటి మున్సిపాలిటీలు, రెండు మున్సిపల్ కార్పొరేషన్లు. మూడవది నగరాభివృద్ధి సంస్థలు. HMDA లాంటివి మాత్రమే ఉంటాయి. మూడు కేటగిరిలకు చెందిన అర్బన్ బాడీస్ మాత్రమే ఉంటాయి. నో నగర పంచాయతీ బిజినెస్. మున్సిపాలటి, మున్సిపల్ కార్పొరేషన్ మరియు పట్టణాభివృద్ధి సంస్థ - Like HMDA. ఇవి మాత్రమే ఉంటాయి. వీటి ఆధ్వర్యంలో ప్రజలకు బాగా మేలు జరగాలని, అవినీతి బారినుండి వారికి విముక్తి కలగాలని, వారు కార్యాలయాల చుట్టూ అనుమతుల కొరకు తిరిగే బాధలు తొలగిపోవాలని భావించి, ఈ చట్టాన్ని తేవడమైనది. నా శక్తి వంచన లేకుండా గౌరవ సభ్యులకు, ప్రజలందరికీ తెలియజేశాను. సభ్యులు సహృదయంతో అర్థం చేసుకుని, దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో సభ్యుల హర్షధ్వానాలు)

SPEAKER: Now, discussion on consideration of the Bill. Janab Jaffar Hussain Saab.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): جناب اسپیکر صاحب! آج مجھے تلنگانہ بلدیات بل 2019 پر بات کرنے کا جو موقع دیا گیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں اور ی ایم صاحب کو مبارکباد دینا چاہتا ہوں جنہوں نے قانون ساز اسمبلی میں اس بل کو پیش کیا ہے۔ آج کے حساب سے نہ صرف نئے بلدیات کا بنانا ضروری تھا بلکہ بل میں کچھ نہ کچھ ترمیمات کرنا بھی ضروری تھا۔ جیسا کہ آپ جانتے ہیں کہ کل ہماری پارٹی کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے بات کی تھی۔ انہوں نے سی ایم صاحب کو نہ صرف مبارکباد دی بلکہ یہ کہا کہ ہر میونسپالٹی کو حکومت کی جانب سے کچھ نہ کچھ فنڈ دیا جانا چاہئے۔ اس پر ی ایم صاحب نے یہی کہا تھا کہ میں ہر میونسپالٹی کو فنڈ دوں گا۔ فنڈ دینا اسی لئے ضروری ہے تاکہ ان کو مستحکم کیا جاسکے۔ تو میں اس کے لئے مبارکباد دینا چاہتا ہوں۔ اس کے ساتھ ہی ساتھ شہر کا ایک ایم ایل اے ہونے کی حیثیت سے میں سی ایم صاحب سے کہنا چاہتا ہوں کہ GHMC میں آج فنڈس کی قلت ہے جس کی وجہ سے وہ صرف مینٹننس کے کام ہی انجام دے رہے ہیں۔ تو میں سی ایم صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ حکومت کی جانب سے GHMC کو بھی فنڈس دیے جائیں۔ ان فنڈس سے ہم نہ صرف نئے ترقیاتی کام کرسکتے ہیں بلکہ نہروں کی توسیع کے کام وغیرہ بھی کرسکتے ہیں۔

اس سے پہلے حکومت نے شاملہ میر پیٹ اور چنٹ لہ پل میں وہ ذخائر آب کی تعمیر کا ذکر کیا تھا۔ اگر وہ ذخائر آب بن جاتے ہیں تو شہر میں پانی کی کافی سہولت ہوگی۔ میں سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ آج ہمارے پاس پانی کی بڑی قلت ہے۔ کئی علاقوں میں وہ دن میں ایک مرتبہ بہت ہی کم مقدار میں پانی آرہا ہے۔ کرشنا گوداوری، سنگو، رحیمت ساگر اور عثمان ساگر سے ہمیں پینے کا پانی سربراہ کیا جاتا تھا۔ فی الحال پرانا شہر اور میرے حلقہ اسمبلی ملکپیٹ میں کرشنا ندی سے پانی سربراہ کیا جارہا ہے۔ اگر کرشنا سے پانی کی سربراہی میں کوئی خلل واقع ہوجاتا ہے تو ہمیں پانی بروقت نہیں ملتا ہے۔ میں سی ایم صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ ہمیں گوداوری سے بھی پانی سربراہ کیا جائے۔ آج بارش کی کمی کی وجہ سے آنے والے وقت میں پانی کی کافی قلت کا اندیشہ ہے۔ اس سلسلہ میں کیا اقدامات کئے جائیں گے، یہ بھی سی ایم صاحب کو واضح کرنا ضروری ہے۔

اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ ہمارے پاس برقی سب اسٹیشنس کے قیام کا اعلان کیا گیا تھا۔ GHMC اور دیگر بلدیات میں ہمیں برقی سب اسٹیشنس کی ضرورت ہے تاکہ پاور کے سلسلہ میں ہمیں کوئی پریشانی نہ ہو۔

ایک اور اچھی بات یہ ہے کہ نہ صرف GHMC بلکہ تلنگانہ کے تمام بلدیات میں ڈبل بیڈروم اسکیم کا اعلان کیا گیا تھا اور سی ایم صاحب نے اس کے لئے ستک نیا بھی رکھا تھا۔ یہ کہا گیا تھا کہ تلنگانہ میں تین لاکھ ڈبل بیڈروم مکانات بنائے جائیں گے۔ ان میں سے دو لاکھ ڈبل بیڈروم مکانات GHMC کے حدود میں بنانے کا وعدہ کیا گیا تھا۔ مگر آج اس سلسلہ میں کافی تاخیر ہورہی ہے۔ عوام ہم سے سوال کررہی ہے کہ کب ایم صاحب نے وعدہ کیا تھا، لیکن آج اس پر عمل آوری کیوں نہیں ہورہی ہے؟ ڈبل بیڈروم مکانات کی تعمیر کا کام کس مرحلہ میں ہے اور کب وہ لوگوں کے حوالہ کئے جائیں گے، یہ بھی بتانا ضروری ہے۔

11.30 ఉ.

desilting کروانا چاہئے بلکہ نالوں کی توسیع بھی کروانا چاہئے۔ اگر نالے کشادہ ہوں گے تو لوگوں کو تکلیف نہ ہوگی۔

ایک اور اہم بات یہ ہے کہ پرانے شہر میں چار مینار پیدل روڈ ریزاجیکٹ کا کام کیا جارہا ہے۔ ہم حکومت کو اس کے لئے مبارکباد دیتے ہیں۔ اس سلسلہ میں ہماری پارٹی کے فلور لیڈر صاحب نے تجویز رکھی تھی کہ وہاں پر جو چھوٹے موٹے کاروبار کرنے والے اور ٹھیلہ بنڈی والے ہیں، ان کے لئے سالار جنگ میوزیم کے سامنے ایک پل تعمیر کرکے ان کو وہاں پر کاروبار کرنے کے لئے جگہ فراہم کی جانی چاہئے مگر اس کام کا ابھی تک نہ تو آغاز ہوا اور نہ ہی اس کا ٹنڈر بلایا گیا۔ ان حالات میں اس پراجیکٹ کو ہم کیسے کامیاب بنا سکتے ہیں؟ آپ کو اس پراجیکٹ کے اطراف پہلے دو اندرونی رنگ روڈس بنانے چاہئے تھے جس کی وجہ سے وہاں ٹرافک کا بہاؤ آسانی سے ہو سکتا تھا۔ اگر ٹرافک کا بہاؤ آسان ہوتا تو یہ پراجیکٹ بھی کامیاب ہو سکتا تھا۔ آج وہاں پر اندرونی رنگ روڈس وغیرہ کو ترجیح دینا انتہائی ضروری ہے۔

ایک اور چیز یہ ہے کہ آج نوجوانوں میں صحت کے سلسلہ میں کافی شعور آچکا ہے۔ ان کی خواہش ہے کہ اچھے اسپورٹس کامپلیکس اور جمنس ہونے چاہئیں، پارکس کو ترقی دی جانی چاہئے اور پارکس میں پیدل چلنے کے لئے خصوصی ٹریاکس ہونے چاہئیں۔ میں خواہش کرتا ہوں کہ حکومت اس طرح کی تمام چیزوں پر توجہ دے۔

ایک اور اہم مسئلہ یہ ہے کہ ہمارے پاس GHMC میں 30 سرکل آفیسس اور 6 زونل کمشنر آفیسس بن گئے ہیں، لیکن ان میں جتنا اسٹاف ہونا چاہئے اتنا نہیں ہے۔ جیسا میرے حلقہ میں اے ایز کی گئی ہے، اس لئے اے ایز کے تقرر کی بھی کافی ضرورت ہے۔

آج ایک اور اہم مسئلہ پراپرٹی ٹیکس کا ہے۔ کئی لوگوں کو پینالٹی اور سود ادا کرنے کے لئے کہا گیا ہے۔ میں سی ایم صاحب سے کہنا چاہتا ہوں کہ آپ ایک مرتبہ پینالٹی اور سود کو معاف کردیجئے، لوگ سو فیصد پراپرٹی ٹیکس ادا کردیں گے۔ پھر آپ آج سے نئے سرے سے حساب شروع کردیجئے تاکہ ایک طرف حکومت کو پورا پراپرٹی ٹیکس بھی وصول ہو جائے اور دوسری طرف غریبوں کو اس سے سہولت بھی ملے۔ یہ بہت ضروری ہے کیونکہ آج لوگ کافی پریشان ہیں۔ جو این آر آیز وطن واپس آرہے ہیں، وہ بھی کافی پریشان ہیں۔

ایک اور اہم چیز یہ ہے کہ جس شہر میں کوئی ندی بہتی ہے، وہ شہر بہت خوبصورت کہلاتا ہے۔ ہمارے پاس موسیٰ ندی کی ترقی کا پراجیکٹ تیار ہے، مگر آج تک ہم نے اس کام کو شروع نہیں کیا ہے۔ ہمیں جلد سے جلد اس کام کو کرکے موسیٰ ندی کو خوبصورت بنانے کی ضرورت ہے۔ تو میں خواہش کرتا ہوں کہ آپ اس کام کو بھی شروع کیجئے اور اس کو ترقی دیجئے۔

ایک اور اہم بات یہ ہے کہ GHMC میں آج سڑکوں کی توسیع ضروری ہے۔ اس سلسلہ میں اگر کوئی مندر، مسجد یا چرچ وغیرہ درمیان سڑک میں آجائے تو سڑکوں کی توسیع کرنے والے عہدیداروں کا کام یہ ہوتا ہے کہ اس مذہبی مقام کے بازو سے کام کریں یا سڑک کی دوسری جانب توسیع کریں۔ مگر آج اس چیز کو پیش نظر نہیں رکھا جارہا ہے۔ اس بات پر بھی توجہ دینا بے انتہا ضروری ہے۔

اسی طرح GHMC میں بستی دواخانوں کا اعلان کیا گیا تھا۔ آج بستی دواخانے ہمارے لئے ضروری ہیں۔ اگر ہر بستی میں چھوٹے چھوٹے دواخانے ہوں گے تو غریبوں کا، جو بہت زیادہ پریشان ہیں، مناسب طور پر علاج کیا جاسکتا ہے۔

اسی طرح GHMC میں SRDP نکالا گیا تھا۔ اس میں کافی کاریڈارس زیر التوا ہیں۔ جیسا میرے علاقہ میں ٹولی چوکی سے لنگر حوض اور ریتی باؤلی کے لئے ایک کاریڈار کی منظوری ہوگئی اور اس کا سنگ بنیاد بھی رکھا گیا، لیکن اس کام کو روک دیا گیا ہے، اور کہا جارہا ہے کہ مستقبل میں وہاں میٹرو ریل آئے گی تو ہم ان سے بھی رابطہ پیدا کریں گے۔ جب میٹرو ریل والے ہر چیز میں تاخیر کررہے ہیں، تو کیوں نہ اس کاریڈار کے کاموں کو فوراً شروع کردیا جائے جو بے انتہا ضروری ہے۔ ایک اہم مسئلہ یہ بھی ہے کہ ایرپورٹ فلائی اوور سے کسی کو ٹولی چوکی یا گچی باؤلی جانا ہو تو اس کو سروجنی دیوی آئی ہاسپٹل کے پاس اترنا پڑتا ہے، پھر مانصاحب ٹینک سے یوٹرن لے کر آنا پڑتا ہے جس کی وجہ سے مہدی پٹنم کے پاس ٹرافک جام ہو جاتی ہے۔ میں نے اس سے پہلے بھی کئی مرتبہ گزارش کی کہ ایرپورٹ فلائی اوور سے ریتی باؤلی کی طرف راستہ نکالنا انتہائی ضروری ہے۔ آج GHMC حدود میں فلائی اوورس کی گئی ہے۔ جہاں اکثر ٹرافک جام ہو جاتی ہے وہاں پر فلائی اوورس کی تعمیر بہت ضروری ہے۔ آپ جانتے ہیں کہ فلائی اوورس کے لئے سڑکوں کی توسیع کی بھی ضرورت ہوتی ہے۔ اس سلسلہ میں میں کہوں گا کہ حیدرآباد تلنگانہ کی راجدھانی ہے اور کافی سیاح حیدرآباد آرہے ہیں، لیکن کافی جگہوں پر ٹرافک جام ہو جاتی ہے۔ تو آپ خاص طور پر توجہ دیتے ہوئے نئے فلائی اوورس، آر۔او۔ بیز۔ اور الیف او بیز بنوائیے۔

اسی طرح جیسا کہ سی ایم صاحب نے کہا کہ آج بیت الخلاؤں کی بھی بہت ضرورت ہے، جس کے نہ ہونے کی وجہ سے شہر میں کافی پریشانی ہورہی ہے۔ اس سلسلہ میں "لو کیجئے" کے نام سے ایک اسکیم لائی گئی تھی، مگر ایک ہائیکٹ بننے کے بعد وہ اسکیم رک گئی ہے۔ ہم کہنا چاہتے ہیں کہ بیت الخلاؤں کا بنانا خاص طور پر ضروری ہے۔

میں سی ایم صاحب کی تقریر سن رہا تھا کہ آج یہ صرف حیدرآباد بلکہ گاؤں میں مارکٹس بالکل ختم ہو چکے ہیں۔ 2016 کے الیکشن کے وقت حکومت نے یہ اعلان کیا تھا کہ GHMC میں دو سو نئے ماڈل مارکٹس بنائے جائیں گے، لیکن آج مارکٹس نہ ہونے کی وجہ سے گلی کوچوں اور راستوں میں ریتھ بازار کی طرح ہفتہ میں ایک دن بازار لگایا جارہا ہے جہاں جاکر لوگ سبزی اور اپنی ضرورت کی چیزیں خرید رہے ہیں، جس کی وجہ سے وہاں یہ صرف ٹرافک جام ہورہی ہے بلکہ کچرا بھی زیادہ جمع ہورہا ہے۔ میں اس تناظر میں آپ سے یہ خواہش کرنا چاہتا ہوں کہ آپ یہ صرف ماڈل مارکٹس بلکہ ماضی کی طرح مارکٹس بنوائیے۔ جیسے ماضی میں معظم جاہی مارکٹ اور چوک مارکٹ تھی، آج اس طرح کے کافی مارکٹس کی ضرورت ہے۔

اسی طرح حکومت نے اعلان کیا تھا کہ GHMC میں ہر مقصدی ہال کی تعمیر کی جائے گی جہاں شادی وغیرہ تقریبات منعقد ہو سکیں۔ تو میں یہ خواہش کرنا چاہتا ہوں کہ اس کام کو بھی جلد سے جلد شروع کیا جائے۔

اسی طرح تالابوں کو خوبصورت بنانے کے بارے میں بھی کہا گیا تھا۔ ہمیں یہ صرف تالابوں کو بچانا ہے بلکہ ان کو خوبصورت بنانے کی بھی ضرورت ہے۔

ایک اور اہم مسئلہ یہ ہے کہ آنے والا وقت موسم برسات کا ہے۔ نالوں میں desilting برابر نہیں کی جاتی، جس کی وجہ سے کئی نشیبی علاقوں میں پانی داخل ہو جاتا ہے۔ آج بلدیہ کا قلمدان سی ایم صاحب ہی کے پاس ہے۔ سی ایم صاحب کو خاص طور پر یہ صرف نالوں میں

అని నాకు చెప్పిన సందర్భంలో నేను అధికారులతో మాట్లాడినప్పుడు, ఇది చట్టానికి వ్యతిరేకంగా ఉన్నది, మేము చేయలేము, ఈ పని కాదని చెప్పడం జరిగింది. ఆ సామాన్య ప్రజలు, నిరుపేదలు మాకు చట్టాలు సహకరించవా అని చాలా బాధ పడ్డారు. పేద ప్రజలకు ఉపయోగ పడని చట్టాలు మనకెందుకని నేను చాలా సార్లు అధికారులను అడగడం జరిగింది. నాకు ఎప్పుడైనా అవకాశం వస్తే, ఈ చట్టాన్ని మార్చాలని చెప్పాలని అనుకున్నాను. పేద ప్రజలు ఏమి కోరుకున్నారో అవన్నీ ఈ చట్టంలో ముఖ్యమంత్రి గారు పొందు పరచినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ చట్టం తెలుగు వారు తయారు చేసింది కాదు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన చట్టాన్ని మద్రాసు చట్టంగా చేసుకుని 1965 సంవత్సరంలో ఎ.పి.ఎమ్. చట్టంగా తయారు చేసుకున్నాము. ఈ చట్టాన్ని 55సంవత్సరాలు తయారు చేసుకుని కేవలం చిన్న చిన్న వూర్పులతో ఉపయోగించుకున్నాము తప్ప ప్రజలకు సంపూర్ణంగా ఉపయోగపడలేదు. కాలం మారుతున్నది, మానవ జీవన శైలి మారుతున్నది. కాని, ప్రజలకు, కాలానికి అనుగుణంగా ఈ మున్సిపల్ చట్టం లేదు. అందువల్లనే పట్టణాలు అభివృద్ధి చెందలేదు. గతంలో మున్సిపాలిటి అంటేనే ఖాయా, పీయా, చల్దియా ఇదే చెప్పుకుంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తయారు చేసిన ఈ మున్సిపల్ చట్టం రాజకీయ సంబంధం లేని వ్యక్తికి, అధికారంలో లేని వ్యక్తికి ఇది ఒక ఆయుధంలా తయారైంది.

11.40 ఉ. ఈ చట్టం చేయడం ద్వారా ప్రజలకు ప్రజాస్వామ్యం మీద, ప్రభుత్వాల మీద, ప్రజా ప్రతినిధుల మీద నమ్మకం ఏర్పడుతుంది. ప్రజలు దేన్ని కోరుకుంటున్నారో ఆ విషయాలను చట్టంలో పొందుపర్చడం జరిగింది. ఇది ముఖ్యమంత్రిగారి మనసులోనుంచి వచ్చినటువంటి ఆలోచనైనందున వారికి మనస్ఫూర్తిగా ప్రజల పక్షాన, నగర పౌరుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు యూనిఫైడ్ సర్వీసెస్ గురించి చెప్పారు. నేను మున్సిపల్ కౌన్సిలర్ కాక ముందు నుంచి ఒకే అధికారి

ఇదే విధంగా GHMC లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ని పూర్తిగా అమలు చేయడం కూడా చాలా ముఖ్యం. ఈ విషయంలో మీరు మంత్రి గారికి ఒక లేఖ రాయాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా చూడాలని కోరుతున్నాను.

ఇదే విధంగా Birth and Death Certificates కు సంబంధించిన సమస్య కూడా చాలా ముఖ్యమైనది. ఈ సర్టిఫికెట్లలో పేర్లు తప్పుగా నమోదు అవుతున్నాయి. ఈ తప్పులను సరిదిద్దడానికి GHMC వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ సర్టిఫికెట్లలో పేర్లు తప్పుగా నమోదు అయితే వాటిని

ఉంటుండేవాడు, ఇప్పటికీ ఆ అధికారి అక్కడనే ఉన్నాడు. కమీషనర్లు, కలెక్టర్లు మారుతారు కానీ ఆ అధికారులు మాత్రం మారే పరిస్థితి లేదు. తద్వారా ప్రజలకు ఆ అధికారి వలన నష్టాలు జరుగుతాయి తప్ప లాభాలు జరిగే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వాళ్లు ప్రజలను ఇష్టారీతిగా శాసిస్తూ శాశ్వతంగా అదే మున్సిపాలిటీలో ఉంటామనే ధీమా ఉండేది. యూనిఫైడ్ సర్వీసులు ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే అవకాశం ఉంటుంది. అంటే ఇక్కడున్న అధికారి కూడా భవిష్యత్‌లో ఏదైనా తప్పు చేస్తే వేరే చోటుకు బదిలీ అవుతారని జవాబుదారీతనంగా పని చేసేందుకు యూనిఫైడ్ సర్వీసులు ఉపయోగపడుతాయి. యూనిఫైడ్ సర్వీసెస్ చట్టం చేయడానికి వాస్తవంగా ధైర్యం కావాలి, ఇది సాహసోపేతమైన చర్య. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పని చేశారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. ఎందుకు కొత్తచట్టం తీసుకొని రాలేదంటే అప్పుడు ఆ సంఘాల వలన, రాజకీయనాయకుల వల్ల కలిగే భయాందోళన వలన గత ప్రభుత్వాలకు ఎప్పుడూ చట్టాన్ని తెచ్చే పరిస్థితి లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజల పక్షాన చట్టాన్ని తయారు చేశారు కాబట్టి ఇది ఒక ధైర్య, సాహసానికి నిదర్శనంగా మేమందరం భావిస్తున్నాము. ఈ చట్టం విషయంలో నాకున్న అనుభవాల ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారిని కొన్ని విషయాలపై నవరణ చేయాలని నేను కోరుకుంటున్నాను.

కరీంనగర్ కానీ మిగిలిన అన్ని మున్సిపల్ కార్పోరేషన్లల్లో డంపింగ్ యార్డ్ సమస్య ఉన్నది. 20,30 సంవత్సరాల క్రితం ఊరికి అవతల డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేసేవారు. నగరాలు పెరగడం వలన ప్రజలు పట్టణీకరణ వైపు మొగ్గు చూపడం వలన ఆ డంపింగ్ యార్డ్స్ అన్నీ నగరం మధ్యలోకి రావడం వలన డంపింగ్ యార్డ్స్ చుట్టూ నివసిస్తున్న ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఆ డంపింగ్ యార్డులను క్లియర్ చేయాలంటే కనీసం సంవత్సర కాలం పడుతుంది. ఏయే మున్సిపాలిటీలలోని డంపింగ్ యార్డుల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోయి ఉన్నదో దాన్ని క్లియర్ చేయడం కోసం ప్రభుత్వమే సంబంధిత మున్సిపాలిటీలకు నేరుగా నిధులు ఇచ్చి క్లియర్ చేయించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డంపింగ్ యార్డ్‌ను దూర ప్రాంతాలకు తరలించినా కూడా ఆయా గ్రామాలు ఈ కార్పొరేషన్ యొక్క డంపింగ్ యార్డ్ మాకెందుకని విభేదించి ధర్నా చేసే పరిస్థితి ఉన్నందున ఈ విషయంలో శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అమెరికన్ క్లాంటో లాంటి విదేశీ కంపెనీల్లో డంపింగ్ యార్డ్స్ వద్దకు నేరుగా గార్బేజ్ రాగానే పెల్లెట్స్ తయారు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి కొత్త కంపెనీలు వస్తున్నాయి. దాని మీద మక్కువ చూపితే రాబోయే కాలంలో డంపింగ్ యార్డుల సమస్య తీరుతుంది. డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్‌లో నిత్యం పొగవుంటలతో ప్రజలకు ఇబ్బందవుతున్నందున డంపింగ్ యార్డు మీద శాశ్వత పరిష్కారాన్ని ప్రభుత్వం చూపాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

కరీంనగర్ మరియు ఇతర మున్సిపాల్టీల్లో వెండింగ్ జోన్లు లేకపోవడం వలన చాలా ఇబ్బందికర వరిస్థితి ఉన్నది. గ్రీన్ జోన్, హాకర్ జోన్లు లేకపోవడం వలన ట్రాఫిక్ నియంత్రణ జరగడం లేదు. చిన్న చిన్న వ్యాపారులు రోడ్ల మీద వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. ట్రాఫిక్ ఈజీగా ఫ్లో కావాలంటే వెండింగ్ జోన్లు సక్రమంగా పనిచేసే విధంగా చట్టంలో పొందుపరచాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

వి.ఎల్.టి సమస్య చాలా ప్రధానమైనది. ఒక వ్యక్తికి తాతలు, తండ్రుల కాలం నుంచి అయిదెకరాలు, పదెకరాల భూమి ఉంటే ఆ భూమి విలువ పెరుగుతుంటుంది. కానీ, ఆ భూమి అలాగే ఉండడం వలన పిచ్చి మొక్కలు చేరి అందులో కుళ్లిన వ్యర్థాలు వేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరగడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది అవుతున్నది. అందుకే వేకెంట్ ల్యాండ్ టాక్స్‌ను పకడ్బందీగా రూపొందించుకొని, మున్సిపాలిటీ వాళ్లే అందులో ఎటువంటి water stagnation లేకుండా, కుళ్లిన వ్యర్థాలు వేయకుండా

చర్యలు తీసుకోవాలి. రెండు, మూడు సార్లు నోటీసులు ఇచ్చి మున్సిపాలిటీ వాళ్లే బోర్డు పెట్టుకొని దాన్ని డెవలప్ చేసుకొనే విధంగా చేయాలి. వేకెంట్ ల్యాండ్ మీద కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రజలు కోరుకుంటున్న అన్ని విషయాలను చట్టంలో పొందుపరిచారు. నాకున్న అనుభవాల ప్రకారం ప్రజలు నా వద్దకు వచ్చి చెప్పిన ఇబ్బందుల దృష్ట్యా కొన్ని విషయాలను సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కాబట్టి సాధ్యమైనంతవరకు వీటిని పరిష్కరించాలని కోరుకుంటున్నాను.

చాలా చోట్ల రోడ్డు పక్కనే ఫంక్షన్‌హాళ్ళు ఉంటాయి. ఆ ఫంక్షన్ హాళ్లకు సరైన పార్కింగ్ సౌకర్యం ఉండదు. రోడ్లమీదనే బండ్లను పార్కింగ్ చేస్తుంటారు. రోడ్లమీద పార్కింగ్ చేయడం వలన యాక్సిడెంట్లు జరిగినప్పుడు అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు పోవాలన్నా చాలా ఇబ్బందికరంగా ఉంటున్నది. పంక్షన్‌హాళ్లకు తప్పకుండా పార్కింగ్ సౌకర్యం ఉండాలనే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని సభ ద్వారా కోరుతున్నాను.

టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి మాస్టర్ ప్లాన్‌ను కూడా పది, ఇరవై సంవత్సరాలకు అనుకూలంగా మారుస్తూ ఉంటారు. కరీంనగర్ మున్సిపాలిటీని చూస్తే ఒక రోడ్డు సమానంగా ఉన్నప్పటికి కొద్ది దూరం వెళ్లిన తర్వాత ఒక చోట వంద ఫీట్లు, మరొక చోట ఆటోమేటిక్‌గా ఎనభై ఫీట్లకు కుదించబడి ఉంటుంది. మళ్లీ కొంత దూరం వెళ్లిన తర్వాత మళ్లీ వంద ఫీట్లు అవుతుంది. మళ్లీ 60ఫీట్లు అవుతుంది అంటే ప్లాన్ లేకుండా మాస్టర్ ప్లాన్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. జనాభాకు అనుగుణంగా ప్రజల అవసరాల దృష్ట్యా మాస్టర్ ప్లాన్‌ను తప్పకుండా ఇంప్లిమెంట్ చేసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సామాన్య మానవుడు ఈ చట్టాన్ని చూసిన తర్వాత వారు దీన్ని ఒక భగవద్గీతలాగా ఆరాధిస్తారు. ఒక సామాన్య మానవుడు 75 చదరపు గజాలలో ఇళ్లు కట్టుకోవాలంటే మున్సిపాలిటీ చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగి డబ్బులు పోవాలి తప్ప పర్మిషన్ వచ్చే పరిస్థితి లేదు. అందుకే ముఖ్యమంత్రిగారు 75చదరపు గజాలలో జి ప్లస్ వన్‌కు పర్మిషన్ ఇవ్వడం వలన కరీంనగర్‌లో ఉన్న సుమారు 40 నుంచి 45 శాతం మంది నిరుపేద ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తున్నది. ఆ పేద ప్రజలందరూ ముఖ్యమంత్రిగారిని దేవుడులాగ కొనియాడుతారు. గతంలో ఇళ్లు కట్టుకోవాలంటే మునిసిపాలిటీలలో అధికారులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ఎలాంటి డబ్బులు లేకుండా ఎలాంటి ట్యాక్స్‌లు లేకుండా నిరుపేదల జీవన విధానం మెరుగుపరిచే విధంగా ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవకు పేదల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. సామాన్య ప్రజలు మా వద్దకు వస్తే ఇవన్నీ మేము చేయలేని పరిస్థితి ఉండేది. ఎందుకంటే చట్టానికి అనుగుణంగా లేదు కాబట్టి వీళ్లు తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని అధికారులు చెప్పే విధంగా ఉండేది. ఇలాంటి చట్టాలను తేవడం వలన ప్రజలు చాలా ఆనందంగా ఉంటారు.

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆవేదన ఏమంటే ప్రజలకు ఆశ్రయం ఇవ్వడంతోబాటు అనుకూలమైన వాతావరణాన్ని ఇవ్వాలని చెప్పారు. లక్షల కోట్లు ఇచ్చినా పర్యావరణం లేకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. కాబట్టి డివిజన్ కమిటీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. కచ్చితంగా డివిజన్‌కు 60 లేదా 100 మంది నగర ప్రజలను ఇందులో ఇన్వాల్వ్ చెయ్యాలి. ఈ అభివృద్ధిలో మేము కూడా భాగస్వాములమని వారు గర్వంగా ఫీల్ అవుతారు. ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తే వాళ్లు తగిన సూచనలు సలహాలు ఇస్తారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులే కాదు నగరపౌరులు కూడా ఇందులో బాధ్యత వహించే విధంగా చూస్తే బాగుంటుంది. డివిజన్ కమిటీలు పెట్టకపోతే పెనాల్టీలు వేసే విధంగా చట్టం చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

చట్టంలో పొందుపరిచిన విధంగా కార్పోరేషన్‌లో నెలకు ఒకసారి తప్పకుండా కౌన్సిల్ మీటింగ్స్ పెట్టాలని, స్టాండింగ్ కమిటీని కూడా వారానికి ఒకసారి సమావేశపరచాలనే ముఖ్యమంత్రిగారి ఉద్దేశాన్ని నేను స్వాగతిస్తున్నాను. గతంలో

మూడు నెలలకు ఒకసారి మీటింగ్ పెట్టాలనే రూల్ ఉన్నది. కానీ, మూడు నెలలకు ఒకసారి మీటింగ్ పెట్టకపోతే ఎటువంటి యాక్షన్ తీసుకుంటారనేది చట్టంలో లేదు. స్టాండింగ్ కమిటీని కూడా వారానికి ఒకసారి తప్పకుండా పెట్టి కమిటీలో జరిగిన మినిట్స్ అదే రోజు సాయంత్రానికే కమీషనర్‌గారు బహిర్గతం చేయాలి.

11.50 ఉ. లేకపోతే ఆ మినిట్స్ బయటకు వచ్చేసరికి పెనుమార్పులు జరుగుతున్నాయి. కౌన్సిల్ మీటింగ్‌లో పాసైన తీర్మానాల కాపీని సభ్యులకు మరునటి రోజు ఇవ్వవలసి వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు 24 గంటలు గడువు ఇవ్వడం చాలా శుభసూచకం. స్టాండింగ్ కమిటీ నిర్ణయాలు కూడా అదే రోజు ఇవ్వకపోతే రోజుకొక విధంగా మార్పులు వచ్చి, చివరికి నదరు నిర్ణయాలు మారే అవకాశముంటుంది. కాబట్టి వీటి మీద కఠినంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒకవేళ 75 చదరపు గజాల లోపల ఉన్న ఇళ్లు మూడు నెలలు ఖాళీగా ఉన్నట్లయితే, పన్ను మినహాయింపు చేయాలని చట్టంలో ఉన్నది. ఇది చాలా మంచి నిబంధన అయినప్పటికీ దురుపయోగమయ్యే అవకాశం ఉంది. కాబట్టి అటువంటివి జరగకుండా ఉండడానికి కఠినంగా చట్టాన్ని తీసుకురావాలి.

ఇంకొక విషయం ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్త ఇంటి నెంబర్ ఇస్తామని చెప్పారు. చాలా సంతోషం. ఇంతకు ముందు ఇంటి నెంబర్ ఒకటి ఉంటే, నల్లాకు ఇంకొక నెంబర్ ఉండేది. కనెక్షన్‌కు కొంత ఇబ్బంది వస్తుంది కాబట్టి ఆ ఇంటి నెంబర్ మీదనే అన్ని ట్యాక్స్‌లు పొందువరచాలి. నల్లా చార్జెస్ గాని, ఏ చార్జెస్ ఉన్నా ఆ ఇంటి నెంబర్ బేస్ చేసుకొని అందులోనే అన్ని అనుసంధానం అయి ఉంటే, రేపు కలెక్షన్‌లో ఎలాంటి ఇబ్బందులు ఉండదు. లేకపోతే ఒక ఇంటి నెంబర్ మీద ఐదు నల్లాలు తీసుకొని ఒకటే నల్లా కనెక్షన్ క్రింద చూపించడం జరుగుతుంది. కాబట్టి, ప్రతి నల్లా కనెక్షన్ ఖచ్చితంగా ఇంటి నెంబర్‌కే అనుసంధానం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా లేఅవుట్‌కి సంబంధించి చాలా బ్రహ్మాండమైన చట్టం ఉంది. చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరముంది. కరీంనగర్‌లో గాని, ఎక్కడైనా గాని గతంలో ఎన్నో లేఅవుట్‌లు అయినాయి. ఒక్క లేఅవుట్‌లో కూడా ఓపెన్ ప్లేస్ వదలలేదు. కనీసం గ్రంథాలయం కట్టుకోవడానికైనా ఓపెన్ ప్లేస్ లేదు. కాబట్టి దీనిమీద కఠినంగా చట్టం ఉండాలని కోరుకుంటూ గౌరవ ముఖ్యమంత్రి గారికి మా ప్రజల పక్షాన చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. నిన్న యాక్ట్ చూడగానే నిజంగా ఒక మున్సిపల్ కౌన్సిలర్, లేదా ఒక అధికారి తయారు చేసిన విధంగా ఉంది. ప్రజలందరూ నేరుగా అక్కడికి వస్తే, మేము పడ్డ బాధల గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ చట్టంలో వివరించారు.

ఈరోజు ప్రపంచ దేశాలన్నీ గ్రీన్ కారిడార్‌ల మీద దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. Solid waste management మీద గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టిపెట్టాలి. ఎందుకంటే గార్బేజ్ డంపింగ్ యార్డ్స్ అన్నింటిని గో గ్రీన్ చేసే విధంగా అమెరికాలో కొత్త కంపెనీలు వస్తున్నాయి. అలాంటి కంపెనీలను ప్రోత్సహించి, వాళ్లే పరిశ్రమను స్థాపించి, పెట్టుబడి పెట్టుకొని చెత్తను క్లీన్ చేసే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. కరీంనగర్ గాని, ఇతర నగరాలలో వర్టికల్ డెవలప్‌మెంట్ జరుగుతుంది. ఒకవైపు వర్టికల్ డెవలప్‌మెంట్ అనేది ప్రమాదకరంగా మారింది. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు శాటిలైట్ టౌన్‌షిప్స్ గురించి చెప్పారు. చాలా సంతోషం. శాటిలైట్ టౌన్‌షిప్స్ పెట్టడం, ప్రోత్సాహకాలు ఇవ్వడం వలన ఈ నగరాల మీద ఒత్తిడి తగ్గుతుంది. కానీ ఇప్పుడు ఉన్న gated community లలో కఠినమైన నిబంధనలు ఉన్నాయి. కాబట్టి చాలా మంది టౌన్‌షిప్‌కి పోవడం లేదు. టౌన్‌షిప్ కోసం ప్రోత్సహకాలు ఇవ్వడానికి రూల్స్‌ను సులభతరం చేస్తే gated community వైపు చాలా మంది మొగ్గు చూపుతారు. అందువల్ల దాంట్లో చాలా ఇన్సెంటీవ్స్ ఇచ్చి, టౌన్‌షిప్స్‌ని ఎంకరేజ్ చేయాలని

గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మొత్తంగా ఒక్కో సబ్జెక్టు గురించి చెబుతూ చాలా బ్రహ్మాండంగా మాట్లాడవచ్చు. City Sanitation Plants, Drinking Water Plants, Free Toilets - ఇవన్నీ ప్రజలకు ఉపయోగపడతాయి.

ముఖ్యమంత్రి గారి మనసులో నుండి వచ్చిన కొత్తమున్సిపల్ చట్టం, మనకు చట్టం కావచ్చుగాని సామాన్య మానవుడికి ఇదొక భగవద్గీత, ఒక ఆయుధం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంత మంచి చట్టం తీసుకొచ్చినందుకు మా నగర ప్రజల పక్షాన మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. జై తెలంగాణ. జై కెసిఆర్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, కొత్త మున్సిపాలిటీ చట్టం రూపకల్పనపై ముఖ్యమంత్రి గారు సుదీర్ఘంగా గంటా పదిహేను నిమిషాలు సభకి, రాష్ట్రప్రజలకు చాలా విషయాలపై సవివరంగా తెలియజేశారు. రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఈ చట్టంలోని కొన్ని విషయాలలో మేము ఏకీభవిస్తున్నాం. దాని గురించి తమరి ద్వారా వారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాం. ఈ చట్టాలు గాని, పరిపాలన ద్వారా వచ్చే సౌలభ్యాలు గాని, తీసుకోవలసిన నిర్ణయాలన్నీ కూడా నిరంతర ప్రక్రియ. ఎవల్యూషన్‌లో ఒక్కో సందర్భంలో ఒక్కొక్కటి తీసుకొని వస్తాం. వచ్చినటువంటి సందర్భాలలో ప్రజల అవసరాలను బట్టి ఒకోసారి ఈరోజు తీసుకున్న నిర్ణయం రేపు మార్చుకోవలసిన అవసరం కూడా రావచ్చు.

పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ గారి "గ్రామ స్వరాజ్యం" కలలు నిజం చేయడం కోసం ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు గాని, దేశాన్ని పరిపాలించిన పెద్దలు గాని తీసుకున్న నిర్ణయాలు సందర్భోచితంగా ఈ దేశానికి పునాదులు వేయడానికి పెద్ద ఎత్తున ఉపయోగపడే వాటిని నేను గుర్తు చేస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళికలు గాని, అప్పటి అమెరికా అధ్యక్షుడు Dwight D. Eisenhower గారు చెప్పినటువంటి ఆలోచనలు విని జవహర్‌లాల్ నెహ్రూ గారు ఎస్. కె.డే గారిని ఇక్కడికి తీసుకొని రావడం, తదనంతరం ఎస్.కె.డే గారు హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్‌లో NIRDని స్థాపించి దేశవ్యాప్తంగా కమ్యూనిటీ డెవలప్‌మెంట్ చేసిన సంఘటనలన్నీ కూడా మన పూర్వీకులు, పెద్దవాళ్లు వేసిన పునాదుల వలనే ఈరోజు దేశం, ప్రజాస్వామ్యం ఈ స్థాయిలో అభివృద్ధి చెందడానికి ఉపయోగపడిందని చెప్పడానికి నాకు కూడా ఎటువంటి సందేహం లేదు.

అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలలో ప్రజల అవసరాలు ఇమిడి ఉంటాయి. దీంట్లో ప్రధానంగా మనకు కనపడేది స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ స్వరాజ్యం అంటే స్వపరిపాలన. ఈ దేశానికి స్వాతంత్ర్యం ఎంత అవసరమో, ఈ దేశంలో అంతర్భాగంగా ఉన్న గ్రామాల స్వరాజ్యం కూడా అంతే అవసరమని ఆనాడు గాంధీ గారు చెప్పారు. దానిని పకడ్బందీగా అమలు చేయడానికి నెహ్రూ గారు చర్యలు తీసుకున్నారు. తదనంతరం రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా అందజేయడానికి 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చారు. దాంట్లో భాగంగానే స్వయంప్రతిపత్తితో కలిగిన స్థానిక సంస్థలకు కూడా ఎన్నికల కమీషన్ ఉండటం, వారు 5 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా ఎన్నికలు జరిపించడం, ఇవన్నీ కూడా పునాదులలో భాగమని నేను భావిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, చట్టంలో కొన్ని మార్పులు చేర్పులు చేయబోతున్నామని, అవి సమాజానికి ఉపయోగపడుతుందని, కొన్ని సందర్భాలలో అధికారులకి తప్పనిసరి పరిస్థితులలో అధికారాలు ప్రభుత్వం అప్పజెప్పవలసి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్‌లకు అధికారాలను అప్పగించినప్పటికీ కూడా గ్రామ స్వరాజ్యం అనే స్ఫూర్తికి కొంత నష్టం చేస్తుందనే భావంతో మేము ఉన్నాం. ఎందుకంటే అక్కడ గెలిచి వచ్చిన వారు కూడా ప్రజాప్రతినిధులే. ఆ మున్సిపాలిటీలలో సంపూర్ణమైన చర్చ జరిగి వాళ్లు తీసుకున్న నిర్ణయాలు, ఈరోజు శాసనసభ తీసుకువచ్చిన చట్టాలు, ఆ చట్టాలలో పొందుపరచిన నిబంధనల మేరకు కౌన్సిల్‌లో

సమావేశాలు జరిపి, వాటిని అమలు చేసే అధికారం వారికే ఇచ్చినట్లయితే, గ్రామ స్వరాజ్యం పూర్తి స్థాయిలో సాధించినట్లవుతుంది. వారు తీసుకున్న నిర్ణయాలను వారిపైన ఉన్న కలెక్టర్ల చేతికి అప్పగించడం వలన తిరిగి గ్రామ స్వరాజ్యాన్ని మనం హరించి వేస్తున్నామనే భావం నాకు కలుగుతుంది. ప్రభుత్వం ఆయా స్థానిక సంస్థల ద్వారా తీసుకున్న నిర్ణయాలను అదుపు చేయడం, లేదా రెగ్యులరైజ్ చేయడం కోసం కలెక్టర్‌లకు అధికారాలను ఇవ్వడం వల్ల ఇది సాధ్యమవుతుందని ప్రభుత్వం ఒకవేళ భావిస్తే, అది కరెక్ట్ కాదని నేను అనుకుంటున్నాను.

12.00 మ. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులను కూడా కలెక్టర్లు ప్రభుత్వం ఇచ్చిన అదేశాలను ఇష్టానుసారంగా అమలు చేసి ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేసిన సందర్భాలను గత ప్రభుత్వంలోను, ప్రస్తుత ప్రభుత్వంలోను మనం చూశాము. అందుకోసమే స్థానిక సంస్థల్లో గెలిచిన వారు కూడా ప్రజల చేత ఎన్నుకోబడి వచ్చిన వారే కావున, వారు కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కోసం మనం అవకాశం కల్పించి, దానిని అమలు చేయడం కోసం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమీషనర్స్ మీద నియంత్రణ చేస్తూ పై నుంచి మనం అలోచన చేస్తే తప్పులేదని నేను భావిస్తున్నాను.

కమీషనర్స్ కూడా ప్రభుత్వ యంత్రాంగంలో భాగమే కాబట్టి, వారికే అధికారాలు ఇచ్చి దానిని అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం తల్లి లాంటిది. మేము రెగ్యులేట్ చేస్తూ ముందుకు పోతున్నామని చెబుతున్నారు. తల్లిలాగా నియంత్రించినంత కాలం ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఆ తల్లి సవతి తల్లిగా మారి తనకి సంబంధించిన ప్రజా ప్రతినిధులను కాకుండా, ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని రెగ్యులేట్ చేయడం కోసం కలెక్టర్లకు ఇచ్చిన అధికారాల ద్వారా వారిని కంట్రోల్ చేసే పరిస్థితి ఏర్పడితే అది ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వరాజ్యానికి ప్రమాదకరంగా మారుతుంది. కాబట్టి, దానిపైన గౌరవ ముఖ్యమంత్రిగారు మరొక్కసారి ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే బలహీన వర్గాల ప్రాతినిధ్యానికి సంబంధించిన చాలా విషయాలపైన గౌరవ ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా సభలో ఉపన్యసించారు. స్థానిక సంస్థల పాలనలో భాగస్వామ్యం చేయడానికి జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అంశం గతంలో చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, తమిళనాడులో దాదాపు 69శాతం వరకు బలహీనవర్గాలకు అవకాశం ఇస్తున్నారు. అటువంటి విధానం మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయలేకపోతున్నామని చెబుతూ, దీని పైన ఒక కమీషన్ నియమించి, తప్పనిసరిగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సభలో వారు చెప్పడం జరిగింది.

కాని, దానికి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, మళ్లీ దానికి సంబంధించిన విషయాలను వివరించకపోగా తిరిగి అదే 50శాతం రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు పోతున్నామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలు, ఓబిసిలకు రిజర్వేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకొని ఎన్నికలు జరిపితే బాగుంటుందని నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనికి సంబంధించి కొంతమందికి అపోహలు ఉన్నాయి. సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్ మించి నిర్ణయం చేయకూడదని తీర్పు ఇచ్చినందున మనం దానిని అధిగమించలేమని చెప్పారు. నేను కూడా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను చదవడం జరిగింది. అందులో - రిజర్వేషన్ 50శాతం మించడానికి తీసుకున్న నిర్ణయానికి సంబంధించి సపోర్టింగ్ స్టాటిస్టిక్స్ ప్రభుత్వం కోర్టుకి సమర్పించలేదని, దానిని ఇవ్వగలిగితే తప్పనిసరిగా పరిశీలన చేస్తామని చెప్పడం జరిగింది. అది ఇవ్వలేదు కాబట్టే, 50శాతానికి మించకూడదని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. 50శాతానికి మించి బలహీన వర్గాలకి రిజర్వేషన్ ఇవ్వడానికి కావాల్సిన ఎన్యూమరేషన్ ద్వారా స్టాటిస్టిక్స్‌ను న్యాయ స్థానాలకు సమర్పించినట్లైతే తప్పనిసరిగా...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా! గౌరవ ప్రతిపక్ష నాయకులు రిజర్వేషన్ల మీద సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. Categorical గా మనం అనుకున్న విధంగా రిజర్వేషన్లు తయారు చేసి పంపిస్తే 50శాతం కంటే ఎక్కువ ఇవ్వరాదని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన విషయం సరైనది కాదని నేను తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా! సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో చాలా స్పష్టంగా ఉంది. రిజర్వేషన్ జనాభా దామాషా ప్రకారం పెరగాలంటే మీరు సపోర్టింగ్ స్టాటిస్టిక్స్‌ను సమర్పిస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. స్టాటిస్టిక్స్ ఎన్యూమరేషన్ చేయడంతోబాటు బిసి కుల గణన కూడా చేశారు. దానికి సంబంధించి కమిషన్ వేశారు. కమిషన్ రిపోర్ట్‌ను కచ్చితంగా అమలు చేస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. నేను చెప్పిన సలహాని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని భావిస్తున్నాను.

ఎందుకంటే నేను చెప్పేది సమాజానికి ఉపయోగపడేది. బలహీన వర్గాల వారికి న్యాయం చేయాలని మీరు భావిస్తున్న అలోచనలకు పనికి వచ్చే సమాచారాన్ని మీకు ఇస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ లాంటి వాళ్లే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి అనేక సంవత్సరాలు జైలుకు వెళ్లి స్వాతంత్రా నంతరం ప్రధానమంత్రి పదవిలో ఉండి ఎస్.కె.డే లాంటి వాళ్లు సలహాలిస్తే వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నం చేశారు. దాని స్ఫూర్తిగా నేను కూడా మీకు సలహాలు ఇస్తున్నాను. మీరు నా సలహాను పరిశీలన చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

గౌరవ మంత్రిగారు చెప్పిన విధంగా సుప్రీం కోర్టు తీర్పు ఆ విధంగానే ఉంది అని మీరు భావిస్తే, దానిని సభలో పెట్టి చర్చిస్తే మాకు ఎలాంటి అభ్యతరం లేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. సుప్రీం కోర్టు నిర్ణయానికి భిన్నంగా చేయమని ప్రభుత్వానికి చెప్పడం లేదు.

డిసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ కోసం గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చాము. మనం తీసుకొచ్చిన చట్టం ద్వారా తిరిగి సెంట్రలైజేషన్ చేస్తున్న విధంగానే కనపడుతుంది. పవర్స్‌ను కలెక్టర్ల చేతుల్లో పెట్టి డిసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ నుంచి సెంట్రలైజేషన్ కు తీసుకువస్తున్నాము. 73,74 రాజ్యాంగ సవరణలకు కూడా ప్రస్తుత చట్టం భిన్నంగా ఉంది. దీనివల్ల గ్రామ స్వరాజ్యం కావాలని మహాత్మగాంధీ గారు కన్న కలలు 73,74 సవరణల ద్వారా పూర్తిగా గ్రామాలకు కావాల్సిన శక్తిని ఇవ్వాలనుకున్న దానికి భిన్నంగా పోతున్నట్లు భావిస్తున్నాను. కావున, దీనిపైన తప్పనిసరిగా ఆలోచన చేయాలని ప్రభుత్వా న్ని కోరుతున్నాను. చాలా సందర్భాల్లో కలెక్టర్లు తీసుకున్న నిర్ణయాలను కోర్టులు కొట్టేసిన సందర్భాలు మనం చూశాము. అనేక సందర్భాల్లో మున్సిపల్ ఆఫీసుల్లో పనిచేసిన వారు సస్పెండైనప్పుడు అది తప్పు అని కోర్టులు చెబితే వాటిని సరిచేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. స్థానిక సంస్థల్లో గెలిచిన ప్రజాప్రతినిధులను కంట్రోల్‌లో పెట్టుకోవడం కోసం మనం కలెక్టర్లకు ఇచ్చే అధికారాల ద్వారా వారిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో ఇది మంచి చేయకపోవచ్చు. భవిష్యత్తులో వచ్చే పాలకులు చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి, అటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా సెంట్రలైజేషన్ చేసే పవర్స్‌ను తగ్గించి ప్రజాప్రతినిధుల అధికారాలకు ఎటువంటి కోత విధించకుండా ఉంటే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

అలాగే, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చాలా సందర్భాల్లో గెలిచిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు సక్రమంగా పని చేయలేకపోతున్నారు. వారిని సరి చేయడానికి, వారు తప్పులు చేసి శాసన సభ్యులు, మంత్రుల దగ్గరికి వస్తున్నారు. తద్వారా మంత్రిగారు 'స్టే' ఇస్తున్నారు. దీనిని బట్టి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారే తప్పులు చేస్తున్నట్లుగా భావన కలుగుతోంది.

12.10 మ. కలెక్టర్స్ మాత్రమే కరెక్ట్ అన్నట్లుగా, ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వాళ్లంతా తప్పు

చేస్తున్నట్లు, ఆ తప్పులు వీళ్లే ఎక్కువగా చేస్తున్నారనే భావం కల్పించడం సరైనది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయం ప్రకారం అనేక మందితో ఎన్నుకోబడిన వాళ్లు ఆ ప్రజలకు సంబంధించిన విషయాలపై నిర్ణయాలు తీసుకుంటారు. వార్డు మెంబరైనా కావచ్చు, శాసన సభ్యుడైనా కావచ్చు.

మిస్టర్ స్పీకర్:- విక్రమార్కగారూ, త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, ముఖ్యమంత్రిగారు 1.15 గంటలు మాట్లాడారు. ఇది రాష్ట్రానికే ఉపయోగపడేదే కదా. నేను సజెషన్స్ మాత్రమే ఇస్తున్నాను. నేను చెప్పేది బాగా లేదని మంత్రిగారు చెబితే నేను కూర్చుంటాను, నాకేమీ అభ్యంతరం లేదు. లేఅవుట్ పర్మిషన్స్ విషయంలో డైరెక్టరేట్ ఆఫ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్‌కి సంబంధం లేకుండా పర్మిషన్స్/అప్రూవల్స్ ఇచ్చే అధికారాన్ని కలెక్టర్స్ చేతిలో పెడితే మేలు జరుగుతుందని ఈ చట్టం ద్వారా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది కూడా కరెక్టు కాదని నేను భావిస్తున్నాను. మున్సిపాలిటీలలో కౌన్సిల్స్ పర్మిషన్స్ ఇస్తేనే బాగుంటుంది, ఎందుకంటే ఆయా వార్డులలో ఉండే పరిస్థితులు తెలిసిన వాళ్లు తీసుకునే నిర్ణయం ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. సెల్ఫ్ డిక్లరేషన్ గతంలో కూడా ఉంది, ఇప్పుడు కూడా ఉంది, దాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఎటువంటి ఇబ్బంది లేదు. ఆదాయ వనరులకు సంబంధించి, సాలిడ్ వేస్ట్‌కు సంబంధించి కొత్త చట్టం ద్వారా ..

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, ఈ చట్టం మొత్తం ప్రజలకు వ్యతిరేకంగా, వారి హక్కులను ప్రభుత్వం కలెక్టర్స్ చేతుల్లో పెడుతోందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. అది తప్పు. టౌన్ ప్లానింగ్ గురించి వారు మాట్లాడారు. మున్సిపాలిటీలు లేఅవుట్స్‌కి పర్మిషన్ ఇచ్చే పద్ధతి గతంలో కూడా లేదు. డైరెక్టరేట్ ఆఫ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ వాళ్లు పర్మిషన్స్ ఇచ్చేవారు. వారి నియోజకవర్గంలో కూడా అడిగి తెలుసుకోమనండి. గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచు స్టాంప్ వేసి ఓపెన్ స్పేస్ లేకుండా, పది వదిహేను ఫీట్లతో రోడ్లు వేసి ప్లాట్లు అమ్ముకున్నందు వల్ల అంతా అస్తవ్యస్తంగా తయారైంది. మున్సిపాలిటీల ప్రక్కన ఉన్న గ్రామ పంచాయతీల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. ప్రభుత్వానికి అనేక రకాలుగా నష్టం వాటిల్లుతోంది. వాళ్లు ఇళ్లు కట్టుకున్న తర్వాత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల కోసం ఇబ్బంది పడడం, దానికి మళ్లీ ప్రజాప్రతినిధులు రికమెండ్ చేయడం చూస్తున్నాం. కాబట్టి వ్యవస్థ సక్రమంగా ఉండడానికి, పనుల కోసం హైదరాబాదు వరకు రాకుండా, చాలా వరకు మున్సిపాలిటీల పరిధిలో లేఅవుట్లు ఐదు ఎకరాల లోపే ఉంటాయి కాబట్టి, కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకొని పర్మిషన్స్ ఇస్తే బాగుంటుందని, శాంక్షనింగ్ అధారిటీగా కలెక్టర్ ఉంటే, ఎక్కడైనా ఏవైనా అక్రమాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవడానికి కలెక్టర్‌కి అవకాశం ఉంటుంది. పట్టణం పట్టణం లాగే ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశ్యం. పట్టణమంటే పేరుకే పట్టణం. 70 ఏళ్ల పరిపాలనలో ఎన్నో గ్రామాలు మున్సిపాలిటీలలో విలీనం అయ్యాయి. విలీనం అయిన తర్వాత, మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపకండి, మళ్లీ మా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయండని ప్రజలు మొరపెట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. రాను రాను రాష్ట్ర జనాభాలో పట్టణ జనాభా 50 శాతానికి చేరుతోంది. పట్టణంలో నివశించాలంటే సౌకర్యాలు, సదుపాయాలు ఒక క్రమపద్ధతిలో ఉండాలి. పట్టణం పట్టణంగా ఉండాలి. ఈరోజు ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చింది. గతంలో జీ.ఓ.లు, సర్క్యులర్స్ వచ్చాయి, కానీ ఏవీ అమలు కాలేదు. తప్పు చేసినా కోర్టులకెళ్లి స్టేలు తీసుకురావడం జరిగింది. ఇది టిఆర్ఎస్ పార్టీ వాళ్లను ఒక రకంగా, వేరే వాళ్లను మరొక రకంగా చూడడానికి వీలు లేదు. అందరూ సమానమే అని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఈరోజు మేమే 90 శాతం వరకు ఎమ్మెల్యేలుగా ఉన్నాం. ఇంకా 20 సంవత్సరాలు అధికారంలో ఖచ్చితంగా ఉంటాం. ఇన్ని అధికారాలున్నా కూడా పని చేయని సర్పంచులు, ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్స్‌లపై కలెక్టర్ తీసుకునే చర్యలపై

సంబంధిత మంత్రికి స్టే ఇవ్వడానికి వీలు లేదు. ఎమ్మెల్యేలు రికమెండ్ చేయకూడదు. పరిపాలనలో పారదర్శకత ఉండాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని వారు హర్షించాలి. వాళ్లు ఐదు మంది మాత్రమే ఉన్నారు. సభలో మొత్తం మేమే ఉన్నాం. అధికారం మా చేతుల్లో ఉంది, మా ఇష్టానుసారం చేసుకోవచ్చనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి లేదు. తప్పులు జరిగితే, సొంత పార్టీ వ్యక్తయినా సరే శిక్ష పడవలసిందే. 75 గజాల లోపు స్థలమున్న వ్యక్తి ఏ కులమైనా, ఏ మతమైనా సరే జి ప్లస్ వన్ వరకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు అవసరం లేదు. సంబంధిత పురపాలికలో నమోదు చేసుకోవడానికి ఒక్క రూపాయి చెల్లించి ప్లాన్ సబ్మిట్ చేస్తే చాలు. ఇటువంటి ఇళ్లకు ప్రాపర్టీ ట్యాక్స్ సంవత్సరానికి వంద రూపాయలే. బడుగు బలహీన వర్గాలకు ప్రయోజకరంగా ఉండాలనే సదుద్దేశ్యంతో ఈ చట్టం తీసుకొచ్చినందుకు ప్రతిపక్షసభ్యులు హర్షించాలి. కానీ ఇదేదో ప్రజల మీద భారం వేశారనో, వాళ్ల హక్కులను హరించి వేస్తున్నారన్నది వాస్తవం కాదు. ఈరోజు గ్రామాలలో కానీ, పట్టణాలలో కానీ దాదాపు నాలుగు కమిటీలు వేసి, అక్కడ రోడ్లు కావాలా, చెట్లు కావాలా, ఆట స్థలాలు కావాలా అనే విషయాన్ని ఆ కమిటీలు నిర్ణయిస్తే, ప్రజాప్రతినిధులు ఆ కమిటీలలో చర్చించి ఆ పనులు వారి నిర్ణయం ప్రకారం సక్రమంగా చేయాలని, పారదర్శకంగా ఉండాలని పెట్టాం. దయచేసి సభను తప్పుదారి పట్టించకుండా, ఈ సభ ద్వారా చేసిన మంచి పనులను చెబుతూ సూచనలు ఇస్తే బాగుంటుంది. ఇవన్నీ కూడా ప్రభుత్వం కావాలని చేస్తోంది, ప్రజాప్రతినిధుల మొత్తం అధికారాలను తీసేస్తోందని చెప్పడం తప్పు. రాష్ట్రంలో అధికార పార్టీ సభ్యులమే ఎక్కువగా ఉన్నాం, మా ఇష్టం ప్రకారం చేసుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి, కానీ ఈ చట్టం తేవడం వల్ల అలాంటి అవకాశాలు లేవు. ఎవరు అధికారంలో ఉన్నా స్థానిక పరిపాలన పారదర్శకంగా జరగాలి, పార్టీలకు అతీతంగా ప్రభుత్వాలు నడవాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- గౌరవ మంత్రిగారికి వారి సభ్యుల మీద నమ్మకం లేకుంటే నేనేమీ చేయలేను. నాకు మాత్రం ప్రజాప్రతినిధుల మీద సంపూర్ణమైన నమ్మకం ఉంది. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు సాధ్యమైనంత వరకు సమాజానికి మేలు చేయడానికే ప్రయత్నం చేస్తారు తప్ప కీడు చేస్తారని నేను భావించడం లేదు. శాసన సభ్యులైనా, మంత్రులైనా మనం తీసుకునే నిర్ణయాలు తప్పుగా ఉంటాయి, కేవలం కలెక్టర్స్ తీసుకునే నిర్ణయాలే కరెక్టుగా ఉంటాయనే భావం కల్పిస్తే, రేపొద్దున ప్రజాస్వామ్యం పైన, ప్రజాప్రతినిధుల పైన ప్రజలకు నమ్మకం పోయే ప్రమాదం ఉంది. ఇది కరెక్టు కాదని అంటున్నాను. దీంతో వారు ఏకీభవించకపోతే నేను చేయగలిందేమీ లేదు. గౌడ్‌గారూ, మీరు కూడా డెప్యూటీ మున్సిపల్ కమిషనర్‌గా పని చేశారు, పరిపాలనలో అపారమైన అనుభవం ఉంది. నేను చెప్పేదేమంటే, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన బాడీస్‌కి పవర్స్ తగ్గిస్తే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని చెబుతున్నాను.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, చట్టాలకు సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు శాసన సభలోనే జరగాలి, చర్చ జరగాలి, ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు బయట అమలు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు శాసన సభలో జరుగుతాయి. మున్సిపల్ స్థాయిలో కౌన్సిలర్స్ నిర్ణయాలు చేస్తారు. ఎవరి స్థాయిలో నిర్ణయాలు వారు తీసుకుంటారు. మనం ఏవిధంగానైతే ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్ణయాలు శాసన సభలో జరగాలని కోరుకుంటున్నామో, అలాగే స్థానిక సంస్థల పరిధిలో నిర్ణయాలు అక్కడే జరగాలని, అమలుపరిస్తే బాగుంటుందని, అదే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అని నా భావన. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

అధికారంలో ఉండే పార్టీలకు, ప్రభుత్వానికి ఇతర పార్టీల మీద మీద నవతి తల్లి ప్రేమ ఉంటుంది. గతంలో కోఆపరేటివ్ సెక్టారులో సెంట్రల్ బ్యాంక్స్ ఛైర్మన్లుగా ఎన్నికైన వాళ్లు ఆయా పార్టీల నుంచి గెలిచినా, ఎవరైతే టిఆర్ఎస్‌లో చేరారో వాళ్లకు

ఎక్స్‌టెన్షన్స్ వచ్చాయి, టిఆర్ఎస్‌లో చేరని వాళ్లకు ఎక్స్‌టెన్షన్స్ రాలేదు. రేపొద్దున కలెక్టర్స్‌కు అధికారాలు ధారాదత్తం చేస్తే, వేరే పార్టీల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను .. స్థానికసంస్థల ఛైర్మన్లు కావచ్చు, కార్పొరేషన్ ఛైర్మన్లు కావచ్చు, వాళ్లను కలెక్టర్స్ కంట్రోల్ చేయరనే నమ్మకం ఏమిటి? ఇది ప్రమాదం కదా? అదే వారి దృష్టికి తీసుకొస్తున్నాను. దీన్ని తప్పనిసరిగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

వారు మొత్తం హిస్టరీ అంతా చెప్పారు. ఎవల్యూషన్ అంతా చెప్పారు, అవగాహన బాగా ఉంది. మనం ఎప్పుడూ పర్మనెంట్ కాదు. రేపు ప్రభుత్వంలోకి ఎవరైనా రావచ్చు. వాళ్ల ఆలోచనలు మన ఆలోచనల్లా ఉండకపోవచ్చు. మనం చేసిన చట్టం రేపు తప్పుడు చేతుల్లోకి పోతే ప్రమాదమని చెబుతున్నాను. తప్పకుండా దాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తారని నేను భావిస్తున్నాను. అధికారాలు కలెక్టర్స్‌కు కాకుండా సంబంధిత బాడీస్‌కే అప్పజెప్పాలని కోరుతున్నాను. లేఅవుట్స్ పర్మిషన్స్ మున్సిపాలిటీలు ఇవ్వవు, డైరెక్టరేట్ ఆఫ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ వాళ్లే ఇస్తారు, నేను కాదనడం లేదు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత మళ్లీ మున్సిపాలిటీకి సబ్మిట్ చేస్తే, నిబంధనల ప్రకారం గ్రీన్ బెల్ట్ ఉందా లేదా తదితరవన్నీ సరిగా ఉన్నాయో లేదో వెరిఫై చేసి రిలీజ్ చేస్తారని నేను అనుకుంటున్నాను. లేఅవుట్ అప్రూవల్ అధికారాలు కలెక్టర్స్‌కు ఇస్తే మళ్లీ అది సంబంధిత లోకల్ బాడీకే వెళ్లాలి కదా. ఎలాగూ కొత్త మున్సిపాలిటీ చట్టం తీసుకొస్తున్నారు, లే అవుట్‌లో 40 ఫీట్ల రోడ్లు ఉండాలని, గ్రీన్ బెల్ట్ ఉండాలని రకరకాల నిబంధనలు అందులో పెడదాం.

12.20 మ. 15 ఫీట్లు, 20 ఫీట్లు రోడ్లు ఉన్న వాటికి పర్మిషన్ ఇవ్వాలని మేం కూడా చెప్పడం లేదు. కలెక్టర్ గారికి పెట్టే నిబంధనలన్ని మునిసిపల్ బాడీలకే ఇద్దాం. ఫలానా కండీషన్లు ఉంటేనే పర్మిషన్ ఇవ్వమని చెప్పండి. దానిని పాస్ చేసి కలెక్టర్‌కి పంపించండి.....

MR.SPEAKER:- Bhatti Garu, please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ప్రభుత్వం ఏం చేసినా గానీ అంతిమంగా మనం చూడాల్సింది గ్రామ స్వరాజ్యానికి సంబంధించిన స్పిరిట్ నష్టపోకుండా ఉండాలి. రెండవది స్థానిక సంస్థల పాలనలో భాగస్వాములు కావడానికి కావలసిన విధంగా బలహీన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం వారి రిజర్వేషన్ వారికి ఉండే విధంగా చూడాలి. మూడవది ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా చాలాచోట్ల స్మశానవాటికలు లేకపోవడం వలన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ప్రభుత్వ స్థలం ఎక్కడా దొరకడం లేదు. ఒకవేళ ప్రైవేటుగా కొనుగోలు చేద్దామంటే వారి దగ్గర నిధులు లేవు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ స్మశాన వాటికల ఏర్పాటుకు సంబంధించి గ్రామ పంచాయతీ నిధుల నుంచే నిధులు కేటాయించి స్థలం కొనుగోలు చేసుకునే అధికారాలు ఇస్తున్నట్లుగా చెప్పారు. కానీ గ్రామ పంచాయతీలలో, మునిసిపాలిటీలలో నిధులు ఉండవు. తప్పనిసరిగా ప్రభుత్వమే అడిషనల్‌గా స్మశాన వాటికల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తే తప్ప నదరు సమస్య నుంచి లోకల్ బాడీలు బయటపడే అవకాశం లేనందున ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీసం స్మశాన వాటికల ఏర్పాటుకు కావలసిన భూమి కొనుగోలు చేయడానికైనా నిధులు కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే స్థానిక సంస్థల ఆదాయానికి సంబంధించి సెల్ఫ్ డిక్లరేషన్ గతంలో కూడా ఉంది, ఇప్పుడు కూడా దానిని అమలు చేస్తే మాకెలాంటి అభ్యంతరం లేనందున దానిని మేం స్వాగతిస్తున్నాము. మునిసిపల్ సాలిడ్ వేస్ట్‌కు సంబంధించి గతంలో లేని సిస్టంను ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నాకు తెలిసి 2006-07 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో మునిసిపల్ సాలిడ్ వేస్ట్ నుంచి పవర్ జనరేట్ చేయడం కోసం ఆనాటి ప్రభుత్వాలు కూడా ప్రయత్నం చేశాయి. బహుశా శ్రీనివాస్ గౌడ్ గారికి కూడా తెలిసి ఉండొచ్చు. హైదరాబాదు జి.హెచ్.ఎం.సికి సంబంధించి కూడా టెండర్లు పిలిచారు. దానికి సంబంధించి కొన్ని కంపెనీలకు పవర్ జనరేషన్ కోసం అగ్రిమెంట్లు కూడా చేశారు,

కొంత కాలం విద్యుత్తు ఉత్పత్తి కూడా జరిగింది. ఆ తరువాత వచ్చినటువంటి పరిణామ క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం, అందులో ఇబ్బంది పడటం వలన ఆగిపోయిందో, ఏమైందో నాకు తెలియదు. కానీ దానిని తప్పనిసరిగా ముందుకు తీసుకొని వెళ్లాల్సిందిగా కోరుతూ, ఈ రెండు అంశాలను గురించి రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచన చేసి వాళ్ల అధికారాలు వాళ్లకే ఉంచాలి, అట్లాగే రిజర్వేషన్‌లకు సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు స్పష్టమైన సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

జనాబ్ టి. రాజాసింగ్ (JANAB T.RAJA SINGH): స్పీకర్ సాబ్! آج سات نئے بلدیات کو کارپوریشنس میں تبدیل کیا جارہا ہے۔ اس بل کے سلسلہ میں ہمیں کچھ شکوک وشبہات ہیں اور ہم چند مشورے دینا چاہتے ہیں۔ یہ کارپوریشنس آبادی کے حساب سے بنایا گیا یا علاقہ کے حساب سے بنایا گیا یا سماج کو مدنظر رکھتے ہوئے بنایا گیا یا معاشی نظام کے حساب سے بنایا گیا یا انتظامیہ کے حساب سے بنایا گیا یا میونسپل کے حساب سے بنایا گیا یا GHMC کے اطراف کے علاقوں کو دیکھتے ہوئے بنایا گیا، یہ آخر کس حساب سے تشکیل دیا گیا، یہ میں پوچھنا چاہتا ہوں۔ اس کے حساب سے کوہیلی، نا گارام، بیدا پلی، بیدا نجر پیٹ، منی کونڈہ، مارسنگی اور بہت سارے علاقے ہیں، یہ بھی اس میں آتے ہیں۔ جتنے بھی municipalities کو کارپوریشن بنایا گیا ہے، وہ کل تک گرام پنچایت کے حامل تھے۔ جو سات نئے کارپوریشنس بنائے جارہے ہیں، وہاں کی عوام کو ابھی میونسپل کارپوریشن کی عادت نہیں ہے۔ پہلے تو ان میں ایک شعور بیداری پروگرام منعقد کرنے کی ضرورت تھی تاکہ میونسپل کارپوریشن کس حساب سے کام کرتا ہے، اس سے کیا کیا فوائد حاصل ہوتے ہیں اور اس کا کیا طریقہ کار ہوتا ہے، یہ سب وہاں کی عوام کو معلوم ہوتا۔ اس طرح اگر ان سات بلدیہ کارپوریشنوں میں ہم شعور بیداری پروگرام منعقد کرتے تو بہت اچھا ہوتا۔ میں سمجھتا ہوں کہ اچانک میونسپل کارپوریشن بنانے سے سب کی کو مشکلات کا سامنا کرنا پڑتا ہے۔ ہمیں اس سلسلہ میں شک وشبہ تھا کہ کسی کو گھر بنانے کے لئے یا Birth and Death Certificate کے حصول کے لئے میونسپل کارپوریشن کے چکر کاٹنے پڑیں گے، لیکن سی ایم صاحب نے اس کی وضاحت کردی ہے کہ کوئی بھی گھر بنانا چاہے تو اس کو میونسپل کارپوریشن کے چکر نہیں کاٹنے پڑیں گے اور ان کو ہر طرح کی سہولت دی جائے گی۔ پراپرٹی ٹیکس کے بارے میں سی ایم صاحب نے ایک سو روپئے کی بات کی ہے، لیکن یہ بھی کہا کہ اگر کوئی غیر قانونی کام کرتا ہے تو اس کے خلاف کارروائی کی جائے گی۔ اسی طرح سی ایم صاحب نے کچھ آفیسرس کے بارے میں بھی کہا کہ اگر کوئی غیر قانونی تعمیر کرتا ہے تو آفیسرس کا کام ہوتا ہے کہ ان غیر قانونی تعمیرات کو روکے لیکن کچھ آفیسرس ایسے بھی ہوتے ہیں جو لوگوں سے پیسے لے کر غیر قانونی تعمیرات کی تائید کرتے ہیں۔ سی ایم صاحب نے کہا کہ اس طرح کے لوگوں کا ابھی تو صرف مہلک دے کر علاج کیا جارہا ہے، لیکن ان کی سرجری کرنے کی ضرورت ہے۔ یہ بالکل صحیح ہے، میں ان کی بات سے اتفاق کرتا ہوں کیونکہ ایسے آفیسرس کے خلاف واقعی آپریشن کرنے کی ضرورت ہے۔ ایسا کرنے سے بدعنوانیوں پر قابو پایا جاسکتا ہے۔ پراپرٹی ٹیکس کم سے کم بلکہ نہ لینے کے بارے میں بات کی گئی ہے۔ اس حساب سے بنڈلہ گوڑہ میں 22 وارڈس ہیں، چوٹ اپل میں 28 وارڈس ہیں، پیر زادی گوڑہ میں 26 وارڈس ہیں، جواہر نگر میں 28 وارڈس ہیں، بڈنگ پیٹ میں 32 وارڈس ہیں اور نظام پیٹ میں 33 وارڈس ہیں، ان سب کو کارپوریشن میں ملانے والی حکومت سے میں یہ پوچھنا چاہتا ہوں کہ محبوب نگر، بنگلکنڈہ، کاماریڈی، ہورایا پیٹ، مہبوبیہ گوڑہ، جگتیال، سدی پیٹ، ان سبھی میونسپالٹیز کو 24 سے زیادہ وارڈس میں تقسیم کیا گیا ہے، پھر ان کو میونسپالٹیز میں کیوں نہیں شامل کیا جارہا ہے؟ اسی کے حساب سے ہم سمجھتے ہیں کہ میونسپالٹی بنانے میں بھی صحیح طریقہ سے منصوبہ بندی نہیں کی گئی ہے۔ منی کونڈہ اور مارسنگی GHMC کے قریب واقع ہیں۔ بنڈلہ گوڑہ، میر پیٹ، چوٹ اپل، پیر زادی گوڑہ، جواہر نگر، نظام پیٹ، ان سب کو کارپوریشن میں شامل کیا گیا ہے، یہ بات ہماری سمجھ میں نہیں آرہی ہے۔ اسی حساب سے میڈچل اور گنڈلا پوچم پلی میونسپالٹی کے بالکل درمیان میں واقع ہیں۔ گوراگل کے درمیان میں ایک گاؤں ہے۔ اس گاؤں کو کیوں چھوڑ دیا گیا، یہ بات بھی ہماری سمجھ میں نہیں آتی۔ میں سمجھتا ہوں کہ اس گاؤں کو بھی شامل کرنے کی ضرورت ہے۔ اسی طرح سے حکومت تلنگانہ کے خلاف الیکشن کمیشنر نے کورٹ میں ایک رٹ پیٹشن داخل کیا یا یہ گزارش کرتے ہوئے کہ گرام پنچایت کی میعاد مکمل ہونے کے بعد ہی میونسپل الیکشن کروائے جائیں۔ حکومت کی جانب سے بھی ان کو اس کا جواب دیا گیا۔ یہ 25.06.2019 کو الیکشن کمیشن نے آرڈرس جاری کئے تھے۔ اسپیکر صاحب، الیکشن کمیشنر نے جو رٹ داخل کی ہے اور کورٹ نے حکومت کو جو ادکامات دئے ہیں، میں اس کے کاغذات آپ کے پاس بھیجتا ہوں۔ ایسے کئی مواقع ہیں جہاں پر لوگوں نے کورٹ میں جا کر اسٹے حاصل کئے۔ میں مناسب سمجھتا ہوں کہ ان سب سے بات چیت کے بعد ہی الیکشن منعقد کروانا چاہئے۔ تقریباً علاقوں میں ایس سی، ایس ٹی، بی سی اور خواتین وہڑوں کی پہچان نہیں کی گئی۔ کس طریقہ سے تقسیم عمل میں لائی گئی، اس سلسلہ میں غور کرنے کی ضرورت ہے اور جن لوگوں نے کورٹ سے اسٹے حاصل کیا، اس پر بھی غور کرنے کی ضرورت ہے۔ بعض علاقوں میں الیکشن منعقد کروانا اور بعض علاقوں میں کورٹ کے ادکامات کے مطابق الیکشن نہ کروانا، یہ ٹھیک نہ ہوگا۔ اگر ہم ایک وفد بنوا کر کورٹ کو جانے والے لوگوں کی بات سننے کے بعد الیکشن کروائیں گے تو یہ بہت اچھا ہوگا۔ اتنا کہتے ہوئے آپ نے مجھے جو وقت دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

12.30 మ. | శ్రీ వువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం) :- అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారిచే ప్రవేశపెట్టబడిన కొత్త మున్సిపల్ చట్టంలో ప్రధానంగా స్పృశించబడిన అంశాలను మనం చూస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే క్రమంలో హైదరాబాద్ నగరంపై చాలా చర్చ జరిగింది. హైదరాబాద్ నగరం ఎవరికుండాలి, హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రం రాజధానిగా ఉండాలా, హైదరాబాద్‌ను ఎట్టిపరిస్థితుల్లో కూడా తెలంగాణాకు ఇవ్వకూడదనే కుట్రలు జరిగినప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఉద్యమ నేతగా ఆరోజు ఒక్కటే అన్నారు. తలకాయ లేని మొండెం నాకెందుకు, హైదరాబాద్ లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఊహించుకోలేమని ఆరోజు చెప్పడం జరిగింది.

ఈరోజు దానికి పర్యవసనంగానే ఒక హైదరాబాద్‌లాంటి మహానగరం, మనకు రాజధానిగా ఉన్నటువంటిది కాబట్టి, ప్రధానంగా మన రాష్ట్రం మొత్తం ఆదాయ వనరుల్లో 40 నుండి 45 శాతం వరకు హైదరాబాద్ కేంద్రంగా ఆధారపడే పరిస్థితి. అంటే అర్బనైజేషన్ మన తెలంగాణ రాష్ట్రంలో అప్పటికే హైదరాబాద్ రూపంలో ఒక వరం. అలాంటి అర్బనైజేషన్‌ని మనం తీసుకుంటే ప్రపంచ వ్యాప్తంగా కూడా అర్బనైజేషన్ మీద సివిలైజేషన్ ఆధారపడుతూ ఉంది. జిల్లాల్లో కూడా

చూసుకుంటే, నిదానంగా పల్లెల నుండి పిల్లల చదువులకనో, లేదా చిన్న, చిన్న వ్యాపారాల కోసమో వలసలుగా రావడం వల్ల పట్టణాలు పెరుగుతున్నాయి. ఈ అర్బనైజేషన్ గ్రోత్ ఒక హెల్తీ డైరెక్షన్లో, ఒక ప్రాపర్ డైరెక్షన్లో ముందుకు వెళ్లాల్సిన ఒక ప్రస్ఫుటమైన సమయం వచ్చింది.

అందుకనే దానిని గమనించే ముఖ్యమంత్రివర్యులు ధైర్యంగా సభా సాక్షిగా చెప్పారు. ఏమంటే, మున్సిపల్ ఎన్నికలు జరగటానికి ముందే శాసనసభలో మున్సిపల్ బిల్లును ప్రవేశపెట్టి చట్టరూపం దాల్చిన తరువాతనే మున్సిపల్ ఎన్నికలకి వెళ్లాలని చెప్పి ఒక ధైర్యమైన, సాహసోపేతమైన ప్రకటన చేయడం ద్వారా రేపు మున్సిపల్ ఎన్నికలలో నిలబడే ప్రతి ప్రజా ప్రతినిధికి తన బాధ్యతలేంటనేవి తెలుస్తుంది. ఈ బిల్లు బైబిల్ రూపంలో ఉందన్నారు కొంతమంది సభ్యులు. Actually, tomorrow it is going to be a Rule of Conduct for the Urbanization, Urban Polices and Urban Administration. నిజంగా నేను కూడా ఒక అర్బన్ శాసనసభ్యుడిగా, అంటే నాకున్న శాసనసభ నియోజకవర్గ పరిమాణం ఎక్కువ శాతం అర్బన్లో ఉంది కాబట్టి, ఖమ్మం టౌన్ సిటీలో ఉంది కాబట్టి, నిజంగా నేను కూడా ఒక శాసనసభ్యుడిగా చెబుతున్నాను. మున్సిపాలిటీలో ఉన్నటువంటి శాసనసభ్యుల కంటే, రూరల్ ప్రాంతంలో ఉన్నటువంటి శాసనసభ్యులకు సమస్యలు అంతగా ఉండకపోవచ్చు. మాకు ఏరియా తక్కువగా ఉంటుంది. కానీ, పరిష్కారం చేయలేని సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి ఏదైనా సమస్య వస్తే దీనిని పరిష్కరించలేమా, మనం ఏమీ చేయలేమా అని అనిపిస్తుంటుంది. నిజంగా ఇవాళ మున్సిపాలిటీ అంటే మున్సిపాలిటీకి పెడార్థం ఏమొచ్చిందంటే మున్సిపాలిటీ అంటే గబ్బు, మున్సిపాలిటీ అంటే దరిద్రం, మున్సిపాలిటీ అంటే un-cleanliness. అరె ఏందిరాబై నీ ఇల్లు అట్లా పెట్టుకున్నావు మున్సిపాలిటీ లాగా. అంటే దాని అర్థం ఏమిటంటే మున్సిపాలిటీ అంటే అపరిశుభ్రత. ఈ వరిస్థితి దాపురించడానికి కారణం. ప్రాపర్ అర్బనైజేషన్ జరగక, గ్రోత్ ప్రాపర్గా లేక, ప్రతి సిటీకి, టౌన్కి ఆనుకొని ఉన్న మెర్జ్డ్ విలేజెస్ గానీ, లేకపోతే సమీప ప్రాంతాలు గానీ ఒక ప్రణాళికాబద్ధంగా గ్రోత్ లేకపోవడం వల్ల, వాటిమీద సరైన నియంత్రణ లేకపోవడం వల్ల, దాంతోపాటు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నిర్భయంగా చెబుతున్నారు. ఏరకంగానైతే ప్రతి విషయానికి డబ్బు రూపంలో అవినీతి, లేఅవుట్ అప్రూవల్కి గానీ, లేకపోతే ఇళ్ల నిర్మాణాల అనుమతులకు గానీ మధ్యతరగతి వర్గాలు కూడా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏవైతే ఉన్నాయో వీటన్నింటిని మనం గమనించినప్పుడు తప్పకుండా ఒక విప్లవాత్మకమైన మార్పు రావాల్సిన అవసరం ఉంది.

Yes, change is inevitable, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మార్పు సహజం. అది డైనమిక్గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ చట్టం ద్వారా మనం తీసుకువచ్చిన transparencyని బేసిక్గా మనం చూస్తే, ఈ transparencyని ప్రాతిపదికగా చేసుకొని ప్రతి పౌరుడు బాధ్యతగా, బాధ్యుడిగా తను ఇచ్చే self declaration ప్రకారంగా రేపు అనుమతులు గానీ, లేదా ట్యాక్స్ అసెస్మెంట్స్ గానీ జరుగుతాయని అంటే ప్రతి తెలంగాణ పౌరుడి మీద మా ముఖ్యమంత్రి గారికి గానీ, ప్రభుత్వానికి గానీ ఉన్న నమ్మకం దానినిబట్టి తెలుస్తుంది. ఎవరైనా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే, వారి మీద penalization కార్యక్రమం ఏదైతే ఉందో, అది నిజంగా పెనాల్టీ విధించాలని కాదు గానీ, ప్రజలకీ ఒక బాధ్యత ఉండాల్సిన అవసరం ఉంది. కాబట్టే ఆ కార్యక్రమం తీసుకురావడం జరిగింది.

500 స్క్వేర్ మీటర్లు, అంటే దాదాపు 600 గజాలు. జనరల్గా టౌన్స్లో గానీ, సిటీలలో గానీ, middle class గానీ, above middle class వారి ఇళ్లు ఎవరివైనా సరే ఐదారు వందల గజాలకన్నా ఎక్కువగా ఉంటాయని నేనైతే భావించడం లేదు. అంటే ఐదు వందల స్క్వేర్ మీటర్ల లోపల ఎవరు ఇల్లు కట్టుకోవలనుకున్నా వాళ్లు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. You have to apply for permission through Online and you will get your permission through Online only. ఎమ్మెల్యేగా ఏ

మున్సిపాలిటీకి వెళ్లినా అక్కడ లోకల్‌గా ఉన్నటువంటి ప్రజలు అయ్యా నాకు ఇల్లు కావాలి అనుకుంటున్నాను, దయచేసి మున్సిపాలిటీ నుండి ఈ అనుమతి తీసుకువచ్చి పెట్టమని చెప్పి ప్రాధేయపడాల్సిన పరిస్థితి ప్రజలకు ఉంటుంది.

మనం ఎన్ని సంస్కరణలు తీసుకువచ్చినా కూడా 2019 సంవత్సరంలో కూడా ప్రజలు చిన్న చిన్న పనుల కోసం ప్రజా ప్రతినిధుల మీద ఆధారపడాల్సి ఉంది. దీనిని మనం అధిగమించాలి. గత ప్రభుత్వంలో కూడా ఆన్‌లైన్ విధానం తీసుకువచ్చాం అని భట్టి విక్రమార్క గారు చెప్పారు, 'Deemed to have been given' procedures తీసుకువచ్చాం, 30 రోజుల్లో అనుమతి ఇవ్వకపోతే గనుక ఇచ్చినట్లుగానే భావించాలని చెప్పామని అన్నారు. కానీ, మున్సిపాలిటీల్లో ఎంతమందికి Deemed to have been given Permissions వచ్చాయి. ఏ ఒక్కరికైనా మున్సిపాలిటీల్లో Deemed to have been given Permissions వచ్చాయని చూపించమని అడిగితే on record ఎక్కడా ఉండవు అధ్యక్షా. ఎందుకంటే, Deemed to have been given Permissions వచ్చే లోపలనే ఆన్‌లైన్‌లో ఒ కొర్రీ పడేస్తారు. ఏదోఒక కారణం చూపి కొర్రీ వేస్తారు. కాబట్టి, ప్రస్తుతం ప్రవేశపెడుతున్న ఈ ఆన్‌లైన్ అనుమతుల విధానం ద్వారా ప్రజలకి గొప్ప రిలీఫ్. 500 స్క్వేర్ మీటర్స్‌కి ఇచ్చే అనుమతి middle class, above middle class వర్గాలకి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన గొప్ప వరంగా నేను భావిస్తున్నాను.

అధ్యక్షా అలానే, గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయంలో ఎప్పుడూ పేదల కోణం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ప్రతి నిర్ణయం కూడా పేదల కోణంలోనే జరుగుతుంది. పేదలను దృష్టిలో పెట్టుకొని, Ground, +1 floors వరకి, 75 చదరపు గజాల్లో జరిగే ప్రతి నిర్మాణానికి అనుమతి అవసరం లేదు, కేవలం రూ.100/- అనే హౌజ్ ట్యాక్స్ చెల్లించాలనే నిర్ణయం ఒక విప్లవాత్మకమైనదని తెలియజేస్తున్నాను.

మన సిటీస్‌ను గానీ, టౌన్స్‌ని గానీ ప్రధానంగా పీడిస్తున్న సమస్యలు traffic, pollution, solid waste management, drainage issue and drinking water. These are the major issues which are a challenge for any urban local body depending upon the size of it. అది మున్సిపాలిటీలు కావచ్చు లేదా కార్పొరేషన్స్ కావచ్చు. వీటిని అధిగమించాలంటే రాబోయే తరాలకి మంచి పట్టణాలని ఇవ్వాలంటే ఖచ్చితంగా కొన్ని రెగ్యులేటరీస్ అవసరం.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, కొత్తగూడెం గురించి చెప్పారు. కొత్తగూడెంలోనే కాదు అధ్యక్షా. ఖమ్మంలో కూడా టెంపరేచర్ 48, 49 డిగ్రీలకు పైగా నమోదవుతుంది.

12.40 మ. చూద్దామంటే ఎక్కడా చెట్టు కనబడదు. రోడ్డు తరువాత డ్రెయిన్ ఆ తరువాత పేవ్‌మెంట్. ఎక్కడా కూడా ఒక చెట్టు వేసుకునే పరిస్థితి లేదు. విలీన గ్రామ పంచాయతీల్లోనైనా ఆ కార్యక్రమం చేద్దామంటే అక్కడ హరిత హారం కార్యక్రమం తీసుకుంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారో తెలియదు. ప్రతి కార్పొరేషన్‌లో, ప్రతి అర్బన్ లోకల్ బాడీస్‌లో నర్సరీలు నిర్వహించాము. కాని ఎక్కడా కూడా పెరిగిన చెట్టు కనిపించదు. ఈ సంవత్సరం వేసిన చెట్టు వచ్చే సంవత్సరానికి అక్కడ కనబడకుండా పోతుంది. దీనికి కారణం ఏమిటంటే బాధ్యత లేకపోవడం. నిజం చెప్పాలంటే అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని బాధ్యతాయుతంగా ఉన్నట్లయితే, ముఖ్యమంత్రిగారు ఆశించిన లక్ష్యం ఈ పాటికి నెరవేరి ఉండేది. కాని ఎవరూ బాధ్యులుగా లేకపోవడం వల్లనే ఈ హరిత హారంలో పెట్టిన చెట్లు, ముఖ్యంగా అర్బన్ ప్రాంతంలో పనికిరాకుండా పోయాయి. ఇంటింటికి చెట్టు కార్యక్రమం ఇచ్చాము. రెండు వందలు, మూడు వందల గజాలు ఉన్నవాళ్లకి పండ్ల చెట్లు పంపిణీ చేశాము. మా ఖమ్మం మున్సిపాలిటీలో కూడా కొన్ని లక్షల పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. కొంత మేరకు, వాళ్ల ఇళ్లు ఉన్న మేరకు, within the boundaries, వాటిని బతికించుకొగలిగారు కాని, ఎవెన్యూ ప్లాంటేషన్స్ వంటి వాటిని

బతికించుకోలేకపోయాము. కాని ఈ రోజు అటువంటివాటికి కూడా సంరక్షణ కలిగేవిధంగా, 85% of the plantationsని సంరక్షిస్తూ, గ్రీనరీని బతికిస్తేనే మీ వదవి ఉంటుంది, లేకపోతే కష్టాల్లో పడతారని చెప్పే విధంగా, అంటే వారి బాధ్యతని గుర్తుచేస్తూ ఒక హెచ్చరికలాగా, ఈ రకమైన చట్టం తీసుకురావడం జరిగింది తప్పితే, దీని ద్వారా పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌నిగాని, లేదా అధికారులను వీక్ చేద్దామని కాదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న వది జిల్లాలను తరువాత పరిపాలనా సౌలభ్యం కోసం 33 జిల్లాలుగా చేసుకున్నాము. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు, తరువాత స్పీకర్‌గా ఎన్నిక కాబడిన తరువాత మిమ్మల్ని అభినందిస్తూ చెప్పాను– రైతుబంధు కార్యక్రమం గాని లేదా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన విషయంలో గానివ్వండి, రైతులకు చెక్కులు గాని, పాస్‌బుక్‌లు గాని, ఇంత స్వల్ప వ్యవధిలో చేరగలుగుతాయా అని మేమందరం ఆందోళన చెందాము. కాని అందరికీ ఆశ్చర్యం గొలిపే విధంగా కేవలం వారం, పది రోజుల్లో ప్రతి రైతుకి రైతుబంధు చెక్కు, పాస్ పుస్తకం ఇవ్వడం సాధ్యపడింది అంటే అందుకు కారణం చిన్న జిల్లాలు కావడం, కలెక్టర్లు ఎక్కువ మంది ఉండడం వలన పరిపాలన బాగా జరిగింది. ఈ రోజున చిన్న జిల్లాలు కావడం వల్ల, ప్రతి జిల్లాలో మూడు,నాలుగు అర్బన్ లోకల్ బాడీస్ మాత్రమే ఉన్నాయి. వాటిని గవర్న్ చేయడం కలెక్టర్‌గారికి పెద్ద విషయం కాదు. ఒక రకంగా చెప్పాలంటే అర్బన్ లోకల్ బాడీస్‌లో బడ్జెట్‌గాని, ప్రజా ధనం గాని, ప్రణాళికాబద్ధంగా ఖర్చు కావడం లేదు. ఇది రెండవసారి ఎమ్మెల్యేగా ఉన్న నేను బాధపడుతూ చెబుతున్న విషయం.

అర్బన్ లోకల్ బాడీస్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు గాని, దానికి తగినట్లు పనులు జరగవు. వారానికి ఒకసారి స్టాండింగ్ కమిటీ సమావేశమవుతుంది. వది లక్షలకో, ఇరవై లక్షలకో, యాభై లక్షలకో వర్క్ ఆర్డర్లు పెట్టడం, దాని కొరకు టెండర్లు పిలవడం జరుగుతుంది. కాని పనులు మాత్రం సగంలోనే ఆగిపోతాయి. సగం రోడ్డు పూర్తవుతుంది, సగం కాదు. ఒక ప్రణాళికాబద్ధంగా లేకుండా జరుగుతుంది. గతంలో ఏ ముఖ్యమంత్రైనా వరంగల్ కార్పొరేషన్‌కి మూడు వందల కోట్లు ఇచ్చారా? ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ మున్సిపాలిటీలకు బడ్జెట్‌నుంచి వంద కోట్ల రూపాయలు పెట్టారు? నాకు తెలుసు అధ్యక్షా, మా నాన్నగారు ఖమ్మం నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఖమ్మం మున్సిపాలిటీ బడ్జెట్ మొత్తం మూడు,నాలుగు కోట్లు కూడా ఉండేది కాదు. రోడ్ల పనులు యాభై, అరవై లక్షలకు కూడా జరిగేవి కావు. ఇది ఇరవై, ముప్పై ఏళ్ల క్రితం మాట. కాని ఈ రోజు ప్రతి సంవత్సరం, కరీంనగర్, రామగుండం, వరంగల్, నిజామాబాద్ మరియు ఖమ్మం మున్సిపాలిటీలకు ముఖ్యమంత్రిగారు బడ్జెట్ ద్వారా వంద కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం ద్వారా మేము చాలా అభివృద్ధిని సాధించగలిగాము. ఇది చాలా గర్వంగా చెబుతున్నాను. ఈ రోజు జరుగుతున్న అర్బనైజేషన్ ద్వారా ప్రజలు పన్నులు కట్టడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. 98% of the people are paying taxes without any hindrances. మనం ఒక్కరూపాయి ట్యాక్స్ పెంచలేదు. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. వారి సంతోషాన్ని శాశ్వతం చెయ్యాలంటే ప్రజల నుండి వచ్చిన డబ్బులను సరైన ప్రాతిపదికగా ఖర్చు చేయాలి. అందుకు సరైన ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉంది. అందుకొరకు ప్రతి ఒక్కరిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉంది.

మా ఖమ్మం మున్సిపాలిటీలో ఒక ఉద్యోగి ఇరవై సంవత్సరాల నుండి ఒకే చోట పనిచేస్తున్నాడు. అక్కడే సీనియర్ అసిస్టెంటు, బిల్ కలెక్టర్ లేదా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ఉంటాడు. అదే కార్పొరేషన్‌లో ఉంటాడు. కోట్లాది రూపాయలు వసూలు చేస్తాడు. అయినా అతడిని ఎవ్వరూ ఏమీ చేయరు. ఏ చర్యా తీసుకోరు. మ్యూటేషన్ మీద బయటకు పంపగలుగుతాము. కాని ఈ రోజు యూనిఫైడ్ రూల్స్ వచ్చాయి. నేను మొట్టమొదటిసారి శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో ఈ యూనిఫైడ్ రూల్స్ కొరకు చట్టం తీసుకువచ్చాము. కాని దాని అమలు విషయంలో కొంత జాప్యం జరిగింది. కాని ఈ రోజు తీసుకువచ్చిన చట్టం

వలన ఏ ఉద్యోగినైనా ఒక అర్బన్ బాడీ నుండి మరొక అర్బన్ బాడీకి బదిలీ చేయడానికి ఆస్కారం ఏర్పడింది. దాని వలన ఒక జడత్వం తొలిగిపోతుంది. దానివల్ల తప్పకుండా పరిపాలనలో కూడా మంచి సౌలభ్యం ఏర్పడుతుందని నేను ఆశిస్తున్నాను.

అదే విధంగా ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ పరిపాలన కూడా కష్టమే. ఈ రోజు మనం సెంట్రలైజేషన్ గురించి ఆలోచిస్తున్నాము. ఈ రోజున ప్రతి వార్డులో కూడా 60 మంది చొప్పున 4 వార్డు కమిటీలు ఉండటం అంటే దాదాపు 240 మంది ఆ వార్డులో ఉన్న ప్రముఖులను మనం పరిపాలనలో భాగస్వాములను చేస్తున్నాము. వారు చెప్పే సలహాలు, సూచనల ప్రకారంగా ఆయా కార్పొరేషన్లుగాని, మున్సిపాలిటీలుగాని పనిచేయాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థను ఒక గాడిలో పెట్టాలంటే కేవలం కెసిఆర్‌గారు ముఖ్యమంత్రి కాబట్టే వారు ఎంతో ధైర్యంగా ఈ కార్యక్రమం చేయగలుగుతున్నారు. అటు పంచాయతీ రాజ్ చట్టం గాని, ఇటు పురపాలక చట్టంగాని ఏ ముఖ్యమంత్రిగాని చేయలేని పరిస్థితి ఉంటుంది. ఆయన వల్లనే ఇది సాధ్యమవుతున్నది. రాబోయే జనరేషన్స్‌కి ఒక ఆకుపచ్చని నగరాలు లేదా టౌన్స్ రావాలన్నా, లేదా చక్కటి మంచినీటి సరఫరా జరగాలన్నా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లేదా సివరేజ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ జరగాలన్నా, ప్రణాళికాబద్ధంగా సరైన రోడ్లు ఉండాలన్నా కూడా ఈ చట్టం అమలులోకి రావడం అనేది గొప్ప విషయం. ఇలాంటి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, మా ఖమ్మం ప్రజల తరఫున అలాగే ఖమ్మం కార్పొరేషన్ తరఫున, అన్ని అర్బన్ లోకల్ బాడీస్ తరఫున వారిని అభినందిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కెసిఆర్.

MR. SPEAKER:- Now, discussion is over. Reply by Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, మున్సిపల్ చట్టం 2019 మీద గౌరవనీయులైనటువంటి శాసన సభ్యులు శ్రీ జాఫర్ హుస్సేన్‌గారు, శ్రీ గంగుల కమలాకర్‌గారు, శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు, శ్రీ రాజాసింగ్‌గారు, శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్‌గారు చర్చలో పాల్గొని వారి సలహాలు, సూచనలు చేశారు. వారికి నా ధన్యవాదాలు.

తమరు నన్ను మాట్లాడ్డానికి గంటసేపు అనుమతించారు. చాలా స్పష్టంగా గంట పైచిలుకు ఎందుకు ఈ చట్టాన్ని తేవడం జరిగింది, ఏ కారణం చేత తేవడం జరిగింది, మనం నిర్దేశించుకున్న లక్ష్యాలు ఏమిటి, చేరదలచుకున్న గమ్యం ఏమిటి అనే అంశాల గురించి చాలా స్పష్టంగా చెప్పడానికి ప్రయత్నం చేశాను. శ్రీ జాఫర్ హుస్సేన్‌గారు మాట్లాడుతూ ప్రాపర్టీ ట్యాక్స్ పెనాల్టీల గురించి చెప్పారు. తప్పకుండా దాన్ని సమీక్షిస్తాము.

ہم ویسا کچھ نہیں ہونے دیں گے، کسی پر کوئی ظلم نہیں ہونے دیں گے۔ میں ضرور اس بات پر غور کرتا ہوں اور سکریٹری صاحب سے بھی کہتا ہوں۔ اگر GHMC میں ایسی کچھ غلطی ہوئی ہے تو اس کی تصحیح بھی کردیں گے۔ آپ نے موسیٰ ندی کی صفائی کی بات کی ہے۔ ضرور اس کا کام جاری ہے۔ جیسے ہی الیکشن کوڈ ختم ہوگا، اس کام کو شروع کر دیا جائے گا۔ اس کے علاوہ بھی آپ نے کچھ باتیں بتائی ہیں جیسے SRDP، نالوں کی توسیع وغیرہ، ان سب باتوں پر عمل کیا جائے گا۔ ابھی ہمارے میونسپل ایڈمن کے پرنسپل سکریٹری صاحب اور ریڈی صاحب بھی یہاں آئے تھے۔ ان شاءاللہ جلد سے جلد شہر کے تمام ایم ایل اے وغیرہ، سب ایم ایل اے اور GHMC کی ایک میٹنگ رکھیں گے۔ میں خود میٹنگ بلالیتا ہوں۔ ہم سب بیٹھ کر طے کریں گے کہ شہر کے لئے کیا کرنا ہے اور کیا نہیں کرنا ہے۔ اسی طرح constituency-wise funds بھی جاری کردیں گے۔ اس کی وجہ سے شہر کی ترقی بھی ہوسکتی ہے اور ایم ایل اے بھی اپنے اپنے علاقوں میں ترقیاتی کام کرسکتے ہیں۔ میں آپ کو اس بات کا یقین دلاتا ہوں۔

శ్రీ రాజాసింగ్‌గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్లు ఏ ప్రాతిపదికన చేశారని అడిగారు. జనాభా, కొన్ని ఇతర విషయాలు, వాటి యొక్క నియంత్రణ బాగుండాలి, అధికారులు బాగా పనిచేయాలని తప్పితే, మాకు వేరే ఉద్దేశ్యం లేదు. రెండవది సర్టిఫికెట్లు, అనుమతుల కొరకు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగవద్దని చెప్పారు. ఈ చట్టం యొక్క ఉద్దేశమే అది. కాబట్టి ఆ ప్రకారమే ముందుకు పోతామని తెలియజేస్తున్నాను. వార్డుల సంఖ్య కూడా ఒక చోట ఒక రకంగా, ఇంకొక చోట ఇంకొక రకంగా కాకుండా ఒక పద్ధతి పెట్టుకుని, ఆ ప్రకారమే చేస్తాము. దానికి ఒక క్రైటీరియా ఉంటుంది. దాన్ని అందరికీ సమానంగా వర్తింపచేయడం

జరుగుతుంది. అందులో ఎటువంటి అనుమానం అవసరం లేదని కూడా మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు మాట్లాడారు. వారిని ఏమనాలో నాకైతే అర్థం కావడం లేదు. మళ్లా పాత కథనే మొదలుపెట్టారు. మేము బాగా గొప్పగా చేశాము, అది అట్లానే ఉండాలి, ఏమీ వ్యార్పు చేయవద్దన్నారు. మరి ఎందుకలా అన్నారో తెలియదు. నేను స్పష్టంగా నా ప్రసంగంలో చెప్పాను. సమయానుకూలంగా, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు, చేర్పులు చెయ్యకపోతే అది తప్పవుతుంది, బ్లండర్ మిస్టేక్ అవుతుంది. భవిష్యత్తు తరాలకు మనం ద్రోహం చేసినవాళ్లమవుతాం. చుట్టూ ఏం జరుగుతుందో సమీక్ష చేసి, దానికి తగు రీతిలో మార్పు చేయాల్సి ఉంటుంది. కాని కాంగ్రెస్ పార్టీవాళ్ల వైఖరి ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఏం కారణమో తెలియడం లేదు. నీటి ప్రాజెక్టులు కడతామంటే కట్టవద్దు, పవర్ ప్లాంట్ కడతామంటే కట్టవద్దు, మిషన్ భగీరథ టేకప్ చేస్తామంటే చెయ్యవద్దు, మిషన్ కాకతీయ అంటే అది కూడా చెయ్యవద్దు, కళాభారతి కడతామంటే కట్టొద్దు, అసెంబ్లీ కడతామంటే కట్టొద్దు, సెక్రటేరియట్ కడతామంటే కట్టొద్దు. అంతా యథాతథంగా ఉండాలంటారు.

12.50 మ. ప్రజా పరిపాలనలో మన దేశం అవలంబించే విధానానికి ఆల్ ఇండియా సర్వీస్ ఆఫీసర్లు ఉంటారు. ఇతరత్రా అధికారులు కూడా ఉంటారు. కానీ, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. అధికారులు శిక్షణ పొంది ఉంటారు. వారి శిక్షణ పూర్తి అయిన తరువాత రకరకాల పోస్టుల్లో వారిని నియమిస్తాము. ఈ అధికారులకు డైరెక్ట్ పోస్టింగ్ ఇవ్వరు. వారు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, ఎమ్మార్వో, సబ్ కలెక్టర్‌గా, సెక్రటేరియట్‌లోని వివిధ శాఖలలో ఉన్నతాధికారులుగా పని చేస్తారు. మామూలు అధికారుల కంటే వారికి ఎఫీషియంట్ డెలివరీ ఉంటుందని, అవినీతి రహితంగా ఉంటారనేది మనందరికీ తెలిసిన విషయం. జిల్లా కలెక్టర్ పోస్ట్ చాలా క్రూషియల్ పోస్ట్. ఈ విధానాన్ని ఈరోజు మేము తీసుకురాలేదు. మీరు స్థిరీకరించినటువంటిదే. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బ్రిటీషర్ల నుండి తీసుకుని స్థిరీకరించిన దానినే మేము కూడా అమలు చేస్తున్నాము.

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, వరదలు వచ్చినప్పుడు మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని ఫోన్‌లో మాట్లాడరు? ముందుగా జిల్లా కలెక్టరు మాత్రమే మాట్లాడతారు. జిల్లా కలెక్టరు పరిపాలన అతీతం అన్నట్టు, పనికిరాని వ్యవస్థ అన్నట్టు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. అది తప్పండి. ప్రజాప్రతినిధులకు ఎన్ని అధికారాలు ఉండాలో అన్నీ ఉన్నాయి. వాళ్లపట్టణానికి ఏమి కావాలో వారే నిర్ణయిస్తారు. క్రమ పద్ధతిలో, ప్రాధాన్యతను నిర్ణయించడానికి జిల్లా కలెక్టరు గైడ్ చేస్తారు. అనుకున్న ప్రకారంగా పోకుండా తప్పు జరిగితే జిల్లా కలెక్టరు చర్యలు తీసుకుంటాడు. ఆ పవర్ అనేది జిల్లా కలెక్టరుకు ముందుగానే ఉంది. కొత్తగా పెట్టేది ఏమీ లేదు. ప్రభుత్వ పరిపాలన కలెక్టరు ద్వారానే నిర్వహించబడుతుంది.

అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద కూడా 200 కేసులు వేశారు. వాటిని ఎదుర్కోడానికి ఎన్నో ఇబ్బందులు ఉంటాయి. వారు వేసే చిత్ర విచిత్రమైన కేసులకు కొంత బాధ కలుగుతుంది. ఒక పని చేపట్టే ముందు పర్యావరణానికి సంబంధించిన అనుమతి లేదు. యాంజైటీలో పని మొదలు పెట్టాము. దాని మీద కేసు వేశారు. తర్వాత పర్యావరణ అనుమతులు తెచ్చాము. చాలా కష్టం మీద అనుమతి వచ్చింది. తరువాత ఈ అనుమతి ఇవ్వడం తప్పని కేసు పెట్టారు. మీ ఉద్దేశమేమండి? ప్రజలకు నీళ్లు రావద్దా, ప్రాజెక్టులు రావద్దా? మీ ఉద్దేశం ప్రకారం మున్సిపాలిటీలు అద్భుతంగా ఉన్నాయా? ఈ విధంగా ఉంటే ప్రజలకు అవినీతి తప్పుతుందా?

అధ్యక్షా, నేను కూడా 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నాను. 40 సంవత్సరాలు ఏదో ఒక పదవిలో పని చేశాను. నేను అనేక పదవుల్లో ఎమ్మెల్యేగా, రాష్ట్రమంత్రిగా, కేంద్ర మంత్రిగా, డెప్యూటీ స్పీకర్‌గా పని చేశాను. ఓ ఉద్యమాన్ని కూడా నడిపాను. నా అనుభవం ప్రకారం, ప్రపంచంలో రెండే రెండు మార్గాల్లో పని జరుగుతుంది.

అయితే భయం లేదా భక్తి. ఎంత దుర్మార్గుడైనా గుడి లోపలికి చెప్పులు వేసుకుని వెళ్లడు. గుడికి వెళ్దామనగానే ప్రతి ఒక్కరికీ కచ్చితంగా క్రమశిక్షణ ఏర్పడుతుంది. చెప్పులు గుడి బయట విడిచి వెళ్తాము. లేదా రెగ్యులరైజేషన్ చట్టానికి భయపడైనా ఉంటాం. ఈ రెండు తప్ప అయ్యా, అబ్బా అంటే పనులు జరగడంలేదు.

ఈ రాష్ట్రంలో చాలా దుర్మార్గంగా మున్సిపాలిటీల పని తీరు ఉన్నది. ప్రజల ఆశలు నెరవేరే పరిస్థితి లేదు. ప్రజలు నరకయాతనకు గురౌతున్నారు. నా ప్రసంగం అయిపోయిన తర్వాత నేను నా ఛాంబర్‌లో ఉన్నప్పుడు చాలా మంది గౌరవ శాసన సభ్యులు వచ్చారు. బయట నుండి కూడా ఫోన్లు వచ్చాయి. వీరందరూ ఈ పాలసీ చాలా బాగుంది అని చెప్పారు. మీరనుకున్నట్లుగా 'పాడిందే పాటరా, పాచి పళ్ల దాసరి' అన్నట్టుగా ఏ పని చేయొద్దు అంటే ఈ లంచాలు ఇలాగే కొనసాగాలా? అక్రమాలు ఇలాగే జరగాలా? ఇదేం అన్యాయమండి? ప్రోగ్రెసివ్‌గా బ్రహ్మాండంగా ముందుకు పోదామంటే, వ్యతిరేకంగా మాట్లాడడమే మా విధి అనే భావన మంచిది కాదండి. నా అనుభవం మీద నేను చెబుతున్నాను.

ఏ విషయాన్ని వ్యతిరేకించాలి, ఏ విషయాన్ని సపోర్ట్ చేయాలనే ఒక నిర్వచన జరగాలి. ఇదే సభలో, ఒక సందర్భంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిగారు బ్రతికి ఉన్నప్పుడు తెలంగాణను వ్యతిరేకించారు. ఆ విషయంలో మేము కూడా వారిని వ్యతిరేకించాము. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత ఒక సందర్భంలో ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన చర్చ జరిగినప్పుడు, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకాన్ని ప్రారంభించారు. అది మంచి పథకం. ఆ పథకాన్ని మేము కంటిన్యూ చేస్తామని నేను ఇదే సీట్‌లో ఉండి చెప్పాను.

బ్లంట్‌గా వ్యతిరేకించడం, నిందించడమే మా పని అనే వైఖరి రాజకీయాల్లో సరైన పద్ధతి కాదు. అందుకనే మీ ఎదుగుదల కనిపించడంలేదు. మీరు ఇప్పటికైనా రివ్యూ చేసుకుని ఏది అపోజ్ చేయాలి, ఏది సపోర్ట్ చేయాలి అనే ముచ్చట ఉండాలి. తొంబై తొమ్మిది శాతం మంది ఉన్నతాధికారులు, ఇతరులు ఇది మంచి పాలసీ అని చెప్తున్నారు. కానీ, మీరెందుకు అపోజ్ చేశారో అర్థం కాదు. నియంత్రణలో పని జరగాలి, నిర్దేశించబడిన బాధ్యతలు అందరు నిర్వర్తించాలి. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వర్తించడంలేదు. పేద ప్రజలకు మేము మంచి వెసులుబాటు ఇచ్చాము. అందులో అనుమానమే లేదు.

మహారాష్ట్రలో రిజర్వేషన్ల విధానం అమలు చేశారు. మహారాష్ట్ర హైకోర్టు ఆ అప్పీల్‌ని ఒప్పుకున్నది. మనకు నియంత్రణ ఉంది. స్టేట్ ఎలక్షన్ కమీషనే ఎలక్షన్లు పెట్టనివ్వడంలేదని కోర్టుకు వెళ్లారు. కోర్టు ఆదేశం ప్రకారం గడువు లోపల ఎన్నికలు నిర్వహించాలి. దాని కోసం పంచాయతీ రాజ్ ఎన్నికల్లో కూడా మాకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. అయినా పంచాయతీ రాజ్ ఎన్నికల్లో వారిని ఎవరూ గెలిపించలేదు. ప్రజలు న్యాయం గమనిస్తారు. వారికి వాస్తవాలు తెలుసు కాబట్టి, మేము 95శాతం గెలిచాం. జెడ్.పి.లు అయితే 100 శాతం గెలిచాము.

అధ్యక్షా, వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయి. మనమేదో తిమ్మిని బమ్మి చేసి ప్రచారం చేస్తే కాదు. రిజర్వేషన్ల విషయంలో మేము నిజాయితీగా 34 శాతంగా ఉన్న దానితోనే ఎన్నికలు నోటిఫై చేశాము. ఇదే పార్టీ వారు వేరే వాళ్లను కోర్టుకు పంపించారు. ఈ విధంగా ఎన్నో సందర్భాలు ఉన్నాయి. మేము సింగరేణిలో కారుణ్య నియామకాలు చేస్తామంటే, కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తామంటే కోర్టుకు పంపిస్తారు. ఈ విధంగా ఎందుకండీ, నాకు అర్థం కాదు. ప్రభుత్వం పని చేయొద్దా? ప్రతీ అంశాన్ని అడ్డుకోవడం, వ్యతిరేకించడం సరైన పద్ధతి కాదు. మీ వైఖరిని మార్చుకోవాలని కోరుతున్నాను.

బి.సి. రిజర్వేషన్ల అమలు విషయం మన రాష్ట్రంలో వచ్చినప్పుడు మేము 34శాతంతో వెళ్లాము. మన రాష్ట్రంలో బి.సి. జనాభా ఎక్కువ. దానికోసం ఇదే చట్ట సభలో తీర్మానం చేసి, బి.సి. వర్గ ప్రజలకు కచ్చితంగా చట్ట సభల్లో రిజర్వేషన్ అవకాశం కల్పించాలని తీర్మానం చేసి పంపించాము. ఈ

అంశం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. ఆ అధికారం మన చేతిలో లేదు. సందర్భం కలిసి వచ్చినప్పుడు ఆ విషయంలో ఫైట్ చేస్తాము. ఈ కేసును హైకోర్టు స్ట్రక్‌డౌన్ చేసింది. తరువాత మేము సుప్రీం కోర్టుకు వెళ్లాము. సుప్రీం కోర్టు కూడా స్ట్రక్‌డౌన్ చేసింది. Now, we have no way before us. మీరేదో మా మీద నింద పెట్టాలి అని పెడుతున్నారు. కానీ, మా ప్రభుత్వం ఏమి చేయాలో అది చేసింది.

ఈ దేశంలో సుప్రీం కోర్టుకు మించిన కోర్టు మరొకటి లేదు. స్ట్రక్‌డౌన్ చేసిన తర్వాత పంచాయతీ రాజ్ ఎన్నికలు నిర్వహించుకున్నాము. పంచాయతీ రాజ్ ఎన్నికలు ఏ విధంగా నిర్వహించామో అదే విధంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించమని ఆదేశాలు ఉన్నాయి. అదే విధానంలో ముందుకు పోతున్నాము. మేమేదో పెంచగలుగుతామనే అపోహలు వద్దండీ. మన సమయాన్ని వృధా చేసుకోలేము. కాబట్టి, దయ చేసి అపోహలు అవసరం లేదు. స్థానిక సంస్థల యొక్క అధికారాలను హరించే ఉద్దేశం మాకు అంతకంటే లేదు. డబ్బులు ఇస్తున్నాం, అధికారాలు పెంచాం. వారి అధికారాలు పెంచాము తప్ప హరించలేదు. కలెక్టర్ల చేత నియంత్రణ పెట్టాము. క్రమశిక్షణ వచ్చినప్పుడే గ్రామ పంచాయతీలు కచ్చితంగా పని చేస్తాయి.

ఇంకా ఒక అడుగు ముందుకు పోయి జరుగుతున్నది వివరించి చెప్పాను. దానికి అనుమానాలు అవసరం లేదు. సభ్యులందరూ కన్విన్స్ అయి ఉన్నారు. ఇటువంటి చట్టాన్ని ఏకగ్రీవంగా పాస్ చేస్తే ప్రజలకు బలమైన మెసేజ్ పోతుంది. కాబట్టి, భేషజాలకు పోకుండా ఈ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేద్దామని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1.00 మ. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క:**- అధ్యక్షా, సభ్యులుగా మేము వ్యక్తపరిచిన ఆలోచనలకు, సూచనలకు ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వాలింది పోయి సమయం దొరికిందని సభానాయకుడుగారు వ్యంగంగా మాట్లాడటం అలవాటుగా మారింది.

SRI K. CHANDRASEKHAR RAO:- Do you want to command us? ముఖ్యమంత్రిగారు ఏం మాట్లాడాలనేది మీరే చెబుతారండీ? మీరు చెబుతూ ఉంటే నేను వినుకుంటూ ఇక్కడ కూర్చోవాలా? No, I am sorry. No, that is not allowed.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మైక్ లేకుండా):- మేము కూడా మీరు చెప్పిందే వినటానికి ఇక్కడకు రాలేదు.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- మేం కూడా రమ్మని అనలేదు, మేం కూడా మీరు చెప్పింది వినడానికి లేముకదండీ? మీరు ఏది పడితే అది మాట్లాడితే ఎలా? I am sorry. ఈ వైఖరి కరెక్ట్ కాదండీ.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మైక్ లేకుండా):- మీరు చెప్పే వైఖరి కూడా కరెక్ట్ కాదు సార్.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- భట్టివిక్రమార్కగారూ నేను ఏమి చెబుతున్నానంటే ఎవరి చెప్పింది కరెక్టో, ఎవరు చెప్పింది కరెక్ట్ కాదో ప్రజలు ఎన్నికల ద్వారా తేల్చారు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

వినండి. అంత ఆత్రుత ఎందుకండీ? అంత తొందరపాటు, అంత గగుర్పాటు ఎందుకండీ? ప్రజల దీవెనలతో ఈ రాష్ట్రాన్ని ఇంకో నాలుగున్నర సంవత్సరాల పాటు పాలించే అధికారం మా ప్రభుత్వానికి ఉన్నది. మేము పాలసీ తెచ్చాము. If you want to oppose, you can oppose it directly. You say that I am opposing it. అంతేకానీ మీ ఇష్టం వచ్చినట్లుగా మమ్మల్ని ఇది హరించారు, అది హరించారు అంటే ఎలాగండీ? ఎందుకు ఈ కొత్త చట్టాన్ని తెచ్చామని గంటన్నరసేపు నేను కంఠశోషతో చెప్పాను. అన్నీ చెప్పిన తర్వాత కూడా ఏదో ఒకటి తీయాలని చెప్పి, ఏదో ఒకటి పెట్టాలని చెప్పి అపవాదు చేస్తే మేము ఊరుకుంటామా? నేను చెప్పింది తప్పా? ప్రాజెక్టుల మీద మీరు కేసులు వేసి అడ్డుకోలేదా? సింగరేణి ఉద్యోగుల నియామకాల విషయంలో అడ్డుకోలేదా? కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్ విషయంలో అడ్డుకోలేదా? గాంధీభవన్

ముందు వచ్చి కాంట్రాక్టు లెక్చలర్లు ఆందోళన చేశారు. మీ ఆఫీసు ముందే కదా ధర్నా చేసింది. అన్ని మీరు చేసి ... sorry Sir దేనికైనా ఒక లిమిట్ ఉంటుంది. ముఖ్యమంత్రికి సమయం దొరకకపోవడం ఏమిటండీ? నేను సమయం దొరికిందని మాట్లాడానా? మీకు సమయం ఇస్తే దుర్వినియోగం చేశారు. You are misusing the mike and you are misusing the House. I am sorry. That is not the way.

జనాబ్ జఫ్ఫర్ హుసేన్ (JANAB JAFFAR HUSSAIN): జనాబ్ స్పీకర్ సాహబ్! మజ్లిస్ పార్టీ కీ జానిబ్ సే జో మసాయిల్ ఉఠాయే గయే హైం, సీ.ఎం. సాహబ్ నే ఉన్ కో సంజీదగీ సే లేకర్ ఉన్ పర్ గౌర్ కరనే కా యఖీన్ దిలాయా హై. ఇస్ కే లియే మైం ఉన్ కా షుక్రియా అదా కరనా చాహతా హూం. సీ.ఎం. సాహబ్ నే యహ్ భీ కహా థా కి షహర్ కే ఎం.ఎల్.ఏ.స్ కీ ఏక్ మీటింగ్ బులాఈ జాయేగీ, ఉస్ మేం బాత్ కరేంగే, ఉస్ మేం బాత్ కరేంగే ఔర్ హర్ హల్కా కమిటీ కో ఫండ్ దేంగే. ఇస్ కే లియే భీ మైం ఆప్ కా బహుత్ బహుత్ షుక్రియా అదా కరతా హూం.

శ్రీ టి.రాజాసింగ్ (గోషామహల్):- అధ్యక్షా, మహబూబ్‌నగర్, నల్గొండ, కామారెడ్డి, సూర్యాపేట, సిరిసిల్ల, జగిత్యాల, సిద్ధిపేట మున్సిపాలిటీలను మున్సిపల్ కార్పోరేషన్లుగా చేయాలని కోరుకుంటున్నాను.

ఆప్ కో పతా హై కి మునిసిపల్ కార్పొరేషన్స్ బనాయే జా రహే హైం. సీ.ఎం. సాహబ్ చాహతే హైం కి హర్ గావోం మేం మునిసిపల్ కార్పొరేషన్ హో ఔర్ వహాం అచ్ఛీ తరహ్ సే తరక్కీ హో, లేకిన్ ఆజ్ షహర్ కే మునిసిపల్ కార్పొరేషన్ కీ క్యా హాలత్ హై, ఇస్ సిలసిలా మేం మైం సీ.ఎం. సాహబ్ కో బతానా చాహతా హూం గా. ఆజ్ షహర్ మేం సడ్‌కోం కీ క్యా హాలత్ హై? అభీ బారిష్ కా మౌసం షురూ హో చుకా హై. Desilting కితనీ హుయీ? కితనీ నహీం, సడ్‌కోం పర్ జో పానీ జమ్ హో రహా హై ... దేఖియే, మైం సీ.ఎం. సాహబ్ కీ తవ్జ్జో కీ మేం బాత్ కర్ రహా హూం. హం షహర్ కే అలావా మునిసిపల్ కార్పొరేషనోం కో బనానే కా మన్సూబా బనా రహే హైం. అగర్ షహర్ మేం అచ్ఛీ తరహ్ సే కామ్ హోగా తో ఉస్ కా నమూనా బనాతే హుయే గావోం మేం భీ హమ్ తరక్కీ కర్ సకతే హైం. ఆజ్ షహర్ కీ క్యా హాలత్ హై, హమేం అచ్ఛీ తరహ్ మాలూమ్ హై. తో క్యా గావోం మేం భీ మునిసిపల్ కార్పొరేషన్ ఇసీ తరహ్ పర్ కామ్ కరేగీ? మైం యహ్ బతానా చాహ రహా హూం. మైం ఆప్ కే జరియే హమారే మంత్రి సాహబ్ సే భీ పూఛనా చాహూం గా కి హమారే మునిసిపల్ కార్పొరేషన్ ఔర్ నాలోం, సడ్‌కోం కీ క్యా హాలత్ హై? సడ్‌కేం జగహ్ జగహ్ సే ధ్వస్త్ హో గయీ హైం, లేకిన్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్ కో ఠీక్ కరనే కే మూడ్ మేం నహీం హై. అగర్ కోయీ ఎం.ఎల్.ఏ. భీ అపనే హల్కే కే కిసీ మసలే కే సిలసిలే మేం బిల్డర్ కమిషనర్ కో లేటర్ లిఖ్‌తా హై తో ఉస్ పర్ భీ కోయీ అమల్ ఆమద్ నహీం హోతీ. ఏక్ సీ.సీ. రోడ్ బనానే కే లియే ఛహ్ మహీనే సే ఏక్ సాల్ కా వఖ్త్ లగ్ జాతా హై. తో ఐసే మేం తరక్కీ కైసే హోగీ?

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, మిత్రులు రాజాసింగ్ గారు చెప్పినట్లు నిజంగా అటువంటి సమస్య ఏదైనా మీరు నాకు ఏ టైమ్‌లోనైనా రిప్రజెంటేషన్ ఇవ్వవచ్చు. మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత నాది. శాసనసభ్యులు రిప్రజెంటేషన్ ఇస్తే తప్పకుండా గౌరవించి, దాన్ని వంద శాతం అటెండ్ చెయ్యాలి. సెక్రటరీ గారు ఇక్కడే ఉన్నారు. మీరు రిప్రజెంటేషన్ ఇవ్వండి, ప్రాసెస్ చేస్తాము. జి.హెచ్.ఎం.సి. కమీషనర్ గారికి ఆదేశాలు ఇచ్చి ఆ పనులు అయ్యేలా తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

జనాబ్ టి. రాజాసింగ్ (JANAB T.RAJA SINGH): సీ.ఎం. సాహబ్ బహుత్ అచ్ఛీ బాత్ కహ్ రహే హైం కి అగర్ కుఛ్ భీ మసలా హో తో ఆప్ ములాఖాత్ కర్ సకతే హైం ఔర్ సెక్రటరీ సాహబ్ కో భేజ్ సకతే హైం. స్పీకర్ సాహబ్! సీ.ఎం. సాహబ్ సే ములాఖాత్ కరనే కే లియే ఆఖిర్ కిస్ కే పాస్ జానా పడేగా? కిస్ కో ఫోన్ కరనా పడేగా? అగర్ కోయీ contact number హో తో హమేం భీ దియా జాయే.

జనాబ్ కే. చంద్రశేఖర్ రావ్ (SRI K.CHANDRASHEKAR RAO): రాజాసింగ్ జీ! సీ.ఎం. సాహబ్ సే మిలనే కా ఏక్ తరీకా హోతా హై. హమారే ఆఫీస్ సే రాబ్తా పైదా కీజియే. ఆప్ బాఖాబ్తా appointment లేకర్ ఆ కర్ మిల్ సకతే హైం, యే కోయీ బడీ బాత్ నహీం హై.

శ్రీ టి.రాజాసింగ్:- సార్, ఎన్నోసార్లు నేను .....

(కొంత మంది అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సార్, పూర్తి చేస్తున్నాను. నా ఉద్దేశాన్ని మిత్రులందరూ అర్థం చేసుకోవాలి. ఎందుకంటే మనం ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా చేయాలనుకుంటున్నాము. కానీ, ఏ నియోజకవర్గంలోనైనా ఇలాంటి సమస్య ఉంటే బంగారు తెలంగాణ ఏ విధంగా తయారవుతుంది. ఎమ్ఐఎమ్ పార్టీ, కాంగ్రెస్‌పార్టీ తరపునుంచి కానీ అన్ని నియోజకవర్గాల్లో ఇటువంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చొరవ తీసుకుంటే బాగుంటుందని కోరుకుంటున్నాను. అదే విధంగా నల్గొండ, మహబూబ్‌నగర్, కామారెడ్డి మున్సిపాలిటీలను మునిసిపల్ కార్పోరేషన్లుగా చేసినట్లైతే బాగుంటుందని తెలుపుతున్నాను.

1.00 మ. **MR.SPEAKER**:- The question is: "That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.5 of 2019) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 4:

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 to 4 and they are before the House. The question is:

"That Clauses 2 to 4 do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

OFFICIAL AMENDMENT:

CLAUSE 5:

MR.SPEAKER:- There is one Official Amendment to Clause 5. I request the Hon'ble Chief Minister to move the Official amendment.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the words "and shall have right to vote in the Municipality he/she has choosen" be substituted for "but shall have no right to vote at any such meeting" in sub-clause (3) (e) of Clause 5."

MR.SPEAKER:- Amendment moved. The question is:

"That the words "and shall have right to vote in the Municipality he/she has choosen" be substituted for "but shall have no right to vote at any such meeting" in sub-clause (3) (e) of Clause 5."

(PAUSE)

The motion was adopted and the Amendment was carried.

MR.SPEAKER:- The question is:

"That Clause 5, as amended, do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 5, as amended, was added to the Bill.

CLAUSES 6 - 173:

MR. SPEAKER:- There are no amendments to Clauses 6-173 and they are before the House. The question is:

"That Clauses 6-173 do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 6-173 were added to the Bill.

OFFICIAL AMENDMENT

CLAUSE 174(1):

MR.SPEAKER:- There are two Official Amendments to Clause 174. I request the Hon'ble Chief Minister to move the Official amendment to sub- clause (1) of Clause 174.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move

"That the words "For plot size upto 75 square yards (63 square meters)," be substituted for "For plot size upto 75 square meters," in sub-clause (1) of Clause 174."

MR.SPEAKER:- Amendment moved. The question is :

"That the words "For plot size upto 75 square yards (63 square meters)," be substituted for "For plot size upto 75 square meters," in sub clause (1) of Clause 174."

(PAUSE)

The motion was adopted and the Amendment was carried.

CLAUSE 174(2):

MR.SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the Official amendment to sub-clause 2 of Clause 174.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the words "Plot size up to 500 square meters" be substituted for "Plot size from 75 square meters and up to 500 square meters" in sub-clause (2) of Clause 174."

MR. SPEAKER:- Amendment moved. The question is:

"That the words "Plot size upto 500 square meters" be substituted for "Plot size from 75 square meters and upto 500 square meters" in sub-clause (2) of Clause 174."

(PAUSE)

The motion was adopted and the Amendment was carried.

MR. SPEAKER:- The question is:

"That Clause 174, as amended, do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 174, as amended, was added to the Bill.

CLAUSES 175 - 299:

MR. SPEAKER:- There are no amendments to Clauses 175-299 and they are before the House. The question is:

"That Clauses 175–299 do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and the Clauses 175-299 were added to the Bill.

OFFICIAL AMENDMENT

SCHEDULE - I:

MR.SPEAKER:- There is one official amendment to Schedule–I. I request the Hon'ble Chief Minister to move the Official amendment.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move :

"That the word "Jadcherla" be substituted for "Badepally" in Schedule - I at Sl.No.111 in Column (3)."

MR. SPEAKER:- Amendment moved. The question is:

"That the word "Jadcherla" be substituted for "Badepally" in Schedule - I at Sl.No.111 in Column (3)."

(PAUSE)

The motion was adopted and the Amendment was carried.

MR. SPEAKER:- The question is:

"That Schedule–I, as amended, do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Schedule – I, as amended, was added to the Bill.

SCHEDULES - II TO IV, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amendments to Schedules-II to IV, Clause 1, Enacting Formula & Long Title and they are before the House. The question is:

"That Schedules-II to IV, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill".

PAUSE)

The Motion was adopted and Schedules-II to IV, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request Hon'ble Chief Minister to move the motion for passing of the Bill.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.5 of 2019) be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities Bill, 2019 (L.A. Bill No.5 of 2019) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

STATISTICS

MR. SPEAKER:- Now, the Statistics for the 3rd Session held from 18.07.2019 to 19.07.2019

- Number of days for which the Assembly sat — 2 days
- Number of hours for which worked the Assembly — .. 4 hours 44 minutes
- Number of speeches made by the Members — ..16
- Number of Bills introduced — .. 5
- Number of Bills passed — .. 5

Now, with the consent of the House, I adjourn the House ***sine die***.

(The House then adjourned at 1.15pm ***sine die***)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."